Website : www.saisadguruvani.org

'శ్రీరామనవమి' ప్రత్యేక సంచిక

శ్రీ భరద్వాజ

# సద్గురువాణి

ఏప్రిల్, మే, జూన్ - 2017

సంపుటి - 17

సంచిక - 2



శ్రీ దత్తసాయి మాస్టర్ సంప్రదాయ ప్రచార విజ్ఞాన త్రైమాస పత్రిక

# ఆధ్యాత్మిక-సామాజిక సేవలో శ్రీ శిరిడీ సాయి సేవా ట్రస్టు - ఉక్కునగరం

## (2017 జనవరి, ఫిబ్రవరి, మార్చి లో నిర్వహించిన కార్యక్రమాలు)



1. నర్సీపట్నం పాకలపాటి గురువుగారి ఆశ్రమంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ, 2,3,4. సద్గురు పాదుకా క్షేత్రంలో సద్గురువాణి జన్మదిన సంచిక, నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ మొ॥, 5,6. వైకుంఠ ఏకాదశి సందర్భంగా రామశిలకు పూజాదికాలు, 7 నుండి 14 వరకు ట్రస్టు 24వ వార్షికోత్సవం చిత్రాలు, 15,16. సేవా కార్యక్రమాలు, 17,18. సాయిమాస్టర్ భక్త సమ్మేళనం సందర్భంగా కోన స్వామితో, 19. లోక కళ్యాణార్థం సూర్య నమస్కారాల కార్యక్రమం, 20,21,22. ట్రస్టు ఆవరణలో మహో శివరాత్రి వేడుకలు, 23,24,25,26. పాకలపాటి గురువు గారి ఆరాధనోత్సవం సందర్భంగా నర్సీపట్నం ఆశ్రమంలో కార్యక్రమములు, 27. శ్రీకాకుళంలో సేవా కార్యక్రమములు, 28, 29. గేదెలబంద గిరిజన గ్రామంలో ఏప్రిల్‌లో నిర్వహించబోయే సాయిభక్త సమ్మేళనం ఏర్పాట్ల సమీక్ష, సమావేశం. (స్థలాభావం వలన మరికొన్ని కార్యక్రమాల చిత్రాలు పొందుపరచలేకపోతున్నాం)

పూర్తి వివరములకు 19వ పేజీ చూడగలరు

శ్రీ భరద్వాజ

# సద్గురువాణి



సంపుటి - 17 ఏప్రిల్, మే, జూన్ - 2017 సంచిక - 2

**శ్రీ దత్తసాయి మాస్టర్ సంప్రదాయ ప్రచార విజ్ఞాన త్రైమాస పత్రిక**

ప్రధాన సంపాదకులు :
**శ్రీ వి.వి. పూర్ణచంద్రరావు**

"శ్రీరామనవమి" ప్రత్యేక సంచిక

నిర్వహణ :
**శ్రీ సాయి మాస్టర్ భక్త బృందము**




"నీవు సత్యాన్ని అంటిపెట్టుకో,
నీవెంట నేను ఉంటాను"
- శ్రీ శిరిడీ సాయిబాబా

## చందా వివరములు

| | | | |
|---|---|---|---|
| విడి ప్రతి | - | రూ॥ | 10/- |
| సంవత్సర చందా (పోస్టేజితో) | - | రూ॥ | 40/- |
| 3 సం॥ల చందా | - | రూ॥ | 100/- |
| 6 సం॥ల చందా | - | రూ॥ | 200/- |
| పోషకులు (ఉదారులు) | - | రూ॥ | 1000/- |


మనియార్డర్లు పంపవలసిన చిరునామా :

**శ్రీ భరద్వాజ పబ్లికేషన్స్**

**C/o శ్రీ శిరిడీ సాయి సేవా ట్రస్టు,**

206/ఎ, సెక్టారు నెం. 8, ఉక్కునగరం,
విశాఖపట్నం - 530 032.
ఫోన్ : 0891 - 2510817
సెల్ : 9849645224, 9490812114

E-mail : sadguruvani@gmail.com
Website : **www.saisadguruvani.org**
Facebook : **Sri Shiridi Sai Seva Trust**
Co-Ordinator at USA : **Sri K. KARUNAREDDY**


## విషయ సూచిక


ఆధ్యాత్మిక, సామాజిక సేవలో చిత్రమాలిక ... లోపలి కవర్‌పేజీ

1. విషయసూచిక ........ 1
2. మా మాట ........ 2
3. కొంగు బంగారం ........ 4
4. ఆ ఒక్క సంఘటన గుర్తుంచుకుంటేచాలు ........ 5
5. సాయి నాటిన కల్పవృక్షం ........ 7
6. శ్రీగురు చరితామృతము ........ 9
7. జిజ్ఞాస ........ 11
8. శ్రీ శివనేశన్ స్వామి ........ 12
9. ఒక్క క్షణం ........ 13
10. తెలుసుకుందాము ........ 14
11. గురు సన్నిధిలో వసంత వెన్నెల ........ 15
12. ఆశ్వాదించండి ........ 16
13. పూర్ణ అంతరంగాలు ........ 17
14. ఆధ్యాత్మిక - సామాజిక సేవలో ........ 19
15. మేము సహితం ........ 21
16. సాయిమాస్టర్ భక్త సమ్మేళనం - సమీక్ష ........ 22
17. పండుగలు - పర్వదినాలు ........ 24
18. జన్మదిన శుభాకాంక్షలు ........ 25
19. అవధూత శ్రీ చివటం అమ్మ ........ 28
20. మాస్టార్ చూపిన మహాత్ములు ........ 29
21. శ్రీ పూర్ణానంద స్వామి ........ 31
22. స్వామి సమర్థ ........ 33
23. శ్రీ సుధీంద్రబాబు ........ 34
24. శ్రీ ఉపాసనీబాబా మహరాజ్ ........ 35
25. మొగలిచర్ల శ్రీ దత్తాత్రేయ స్వామి ........ 36
26. శ్రీ పాకలపాటి గురువుగారు ........ 37
27. శ్రీ శిరిడీ సాయిబాబా దండకం ........ 38
28. ఏరిన ముత్యాలు ........ 39
29. సాయిభక్త సమ్మేళన ఆహ్వానం ........ 40
30. సాయిమాస్టర్ భక్త సమ్మేళనం చిత్రమాలిక .... లోపలి కవర్‌పేజీ







# మా మాట

## పాఠకులకు, ప్రకటన కర్తలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు.

"నీవు సత్యాన్ని అంటిపెట్టుకో, నీ వెంట నేను ఉంటాను" అన్నారు సాయిబాబా. సత్యాన్ని అంటి పెట్టుకోవటము అంటే అబద్ధము మాట్లాడకుండా ఉండటము కాదు, నిజం చెప్పటము మాత్రమే కాకుండా, సృష్టి అంతటా వ్యాపించి, ఏది సత్యమై, నిత్యమై వెలుగొందుచున్నదో, ఆ చైతన్యాన్ని ఎరుక కలిగి ఉండటము. సత్ చిత్ ఆనంద స్వరూపుడు, సచ్చిదానంద స్వరూపుడు, జగద్గురువు అయిన బాబా, "సాయి అంటే ఐదున్నర అడుగుల మనిషి, శిరిడీలోనే ఉన్నాడు అని అనుకునేవాడు నన్నసలు చూడనట్లే, నీవు చూసేదంతా కలసి నేను, నా ఈ భౌతికదేహం నుంచి నా గురువు ఎప్పుడో నన్ను విడుదల చేశారు" అని చెప్పటములోని భావం అదే. మనము కళ్ళు తెరచి చూస్తే మన ఎదుట నిలచిన సకల చరాచర దృశ్యమానము అంతా సాయి స్వరూపమే. అది గుర్తెరిగి జీవించటమే సత్యాన్ని అంటిపెట్టుకోవటము అంటే. "సద్గురువును తెలుసుకోవాలి, లేకుంటే మానవ జన్మకు ఎందుకొచ్చినట్లు!" అన్నారు సాయిబాబా. తన నిజతత్వాన్ని ఎరుకపరచే విధముగా సాయి తన సన్నిధిలో అనేక ఉత్సవాలను జరిపించేవారు. నాటికి, నేటికీ అత్యంత ప్రాముఖ్యత సంతరించుకున్న ఉత్సవాలలో శ్రీరామనవమి ఒకటి. సకల గుణాభిరాముడు, అయోధ్యవాసి, దశరథ మహారాజు కుమారుడైన శ్రీరామచంద్రుడు తాను విష్ణు స్వరూపుడయినప్పటికి సామాన్య మానవుడిలా జీవించి, తన గుణ గణాలతో, ఆచరణ ద్వారా మహనీయుడై సర్వ మానవ జాతికి ఆదర్శప్రాయుడై, యుగాలు మారినా కోటానుకోట్ల మందికి ఆరాధ్య దైవమై నిలచినాడు. భగవత్‌స్వరూపుడైన శ్రీరామచంద్రుడు, రావణ, కుంభకర్ణాది అసురుల సంహారముతో తన అవతార లక్ష్యం నెరవేరగా దేహం వీడి, తన నిజ స్థానమునకు ఏగి, కలియుగంలో దుష్టసంహారము కాకుండా, మనుషులలోని దుష్ట సంస్కారాన్ని రూపుమాపాలనే భావనతో జ్ఞాన స్వరూపుడైన దత్తాత్రేయుడుగా సకల జనావళిని ఉద్ధరించాలనే లక్ష్యంతో గురు స్వరూపిగా అవతరించి, సర్వ మానవాళికి సన్నిహితుడై, కష్టాల కడలినుంచి కడతేరుస్తూ, నిరంతరం వెంట ఉండి జ్ఞానమార్గంలో పయనింపచేయటానికి, దేశ, జాతి, మత విద్వేషాలు మరచి ప్రపంచమంతా వసుధైక కుటుంబముగా కలసి జీవించమని తన ఆచరణ ద్వారా బోధిస్తూ, నేటి పరిస్థితులను అనుసరించి శ్రీ శిరిడీసాయిబాబాగా అవతరించి కోటానుకోట్ల మందికి ఆరాధ్యగురువై, 'సాయిరామ్'గా జన హృదయాలలో కొలువైనాడు నాటి శ్రీరామచంద్రుడు. నాటి రెండక్షరాల "రామ" శబ్దము అసురుల పాలిటి మృత్యుబాణమైతే, నేటి "సాయి" నామము అసుర భావాల పాలిటి అగ్ని శిఖ.

రామనామము సర్వ పాప హరణమై, నాడు శతకోటి విస్తీర్ణ లవణ సముద్రాన్ని అవలీలగా దాటేస్తే, నేటి 'సాయి' నామం అజ్ఞాన తిమిరాన్ని తొలగించి, సంసార సాగరాన్ని అవలీలగా దాటించే నౌక. ఇహపరాలలో భుక్తి, ముక్తులను రెండింటినీ ప్రసాదించే అద్భుత నామం "సాయిరామ్". నామాన్ని నోటితో మాత్రమే ఉచ్చరించటమే కాకుండా, ఆ నామం ఆపాదింపబడిన రూపాన్ని, ఆ రూపానికి గల గుణ గణాలను గుర్తెరిగి, ఆచరణలోకి తెచ్చుకొన్నప్పుడే సంపూర్ణమైన అనుగ్రహము పొందగలుగుతాము. ఆ దిశగా పయనం సాగించటానికి నవవిధ భక్తి మార్గాన్ని అనుసరించి సద్గురువు సంప్రీతుడయ్యే విధముగా జీవించటమే "శ్రీరామనవమి" నాడు జరిపే రామ "జననము", "కళ్యాణము"లోని ప్రధాన ఉద్దేశ్యము కావాలి.

సర్వుల శ్రేయస్సు ఆకాంక్షిస్తూ హితము చేకూర్చే విధముగా జీవించటమే మానవ జీవిత పరమావధి కావాలని బోధించటానికే సాయి తన సన్నిధిలో శ్రీరామనవమి ఉత్సవము జరిపించటముతోపాటు, ఉరుసు ఉత్సవము కూడ జరిపించారు. బాహ్యాడంబరాలతో తమ ప్రాభవాన్ని చాటుకుంటూ, ప్రాబల్యాన్ని పెంచుకోవటానికి జరుపుకునే ఉత్సవం కాకూడదు శ్రీరామనవమి. ఎన్ని కష్టాలు, బాధలు ఎదురైనా, నమ్మిన సిద్ధాంతం వైపు రాజమార్గంలో పయనించే "సాయిరామభక్తి బాణం" కావాలి. ఎన్ని అవరోధాలైన తట్టుకుని, మోడుగా ఉన్న వృక్షం వసంతుని రాకతో చిగురించి, పుష్పించి, ఫలవంతమైనట్లు, దృఢమైన భక్తి శ్రద్ధలతో, సాయిరామ్‌ను అచంచలమైన విశ్వాసముతో అంటిపెట్టుకోవటం ద్వారా మన జీవితాలలో శాశ్వత శ్రేయస్సు, సంతోషం కలుగుతాయని, యుగాదితో ప్రారంభమై,

వసంత ఋతువులో నవమినాడు జరుపుకునే రామ జననం, కళ్యాణములోని భావం గుర్తెరిగి జీవించిననాడు, నిరంతరం సాయిరాముడు మనలో, మనతో ఉంటాడు. అట్లా జీవించని నాడు మనము నిజమైన సాయి భక్తులము ఎలా అవుతాము.

"సాయి అన్న నామాన్ని ఉచ్ఛరిస్తే, సప్త సముద్రాల అవతల ఉన్నా నేను నిన్ను రక్షిస్తాను" అన్న సాయి సూక్తిలో "సప్త సముద్రాల అవతల భగవంతుని సింహాసనము ఉంది, అది మానవ హృదయములో ఉంది" అన్న భావం దాగి ఉంది, అంటే "నేను నీలో ఉన్నాను, నీవు నాలో ఉన్నావు అదే భావన చేస్తూ ఉండు, నీకూ నాకూ మధ్య భేదమనే అడ్డుగోడ ఉంది. దానిని కూలద్రొయ్యి" అన్నారు బాబా. అంటే సాయి నిరంతరము మనలో, మనతో ఉన్నారు అని తెలిసి జీవించిననాడు నేను, నాది అనే అహంకారం నశిస్తుంది. అప్పుడు సర్వత్ర సాయినే గోచరిస్తారు. ఆ విధముగా జీవించమని, అందుకు భక్తాగ్రేణ్యుడు అయిన ఆంజనేయస్వామిని ఆదర్శముగా తీసుకోమని తెలియజేయటమే, చావడి ఉత్సవములో హనుమాన్ దేవాలయం వైపు తిరిగి సాయి చేసిన వివిధ భంగిమలలోని భావం "దేహ భావంతో చూస్తే మీరు యజమానులు, మేము సేవకులము. జీవ భావంతో చూస్తే మీరు మానవులు, మేము వానరులము. ఆత్మ భావంతో చూస్తే నీకు, నాకు బేధమే లేదు!" అనటమే కాకుండా తన హృదయ నివాసియైన రాముడిని దర్శింపజేస్తాడు రామభక్త హనుమాన్.

"అల్లా మాలిక్!" "అల్లా అచ్చా కరేగా!" "ఈనాటి నా ఈ ప్రతిభకంతటికీ కారణం నా గురువు" అంటూ సకల దేవతా స్వరూపి అయిన సాయినాధుడు అతి సామాన్యముగా జీవించారు. పంచ భూతాలను తన ఆధీనంలో ఉంచుకున్నా, తాను పంచ భిక్షతో జీవించారు. ఏ దేశములో ఉంటే ఆ రకముగా జీవించాలని తన ఆచరణ ద్వారా తెలియజేసిన మేరు పర్వత సమానమైన ఆంజనేయస్వామి భక్తితత్వాన్ని ఎరుక పరిచారు సాయి. అది తెలుసుకొని జీవించటమే హనుమజ్జయంతి జరుపుకోవటంలోని ప్రధాన ఉద్దేశ్యము కావాలి.

"కోరికలే దుఃఖానికి మూల కారణం" అన్నాడు గౌతమ బుద్ధుడు. "కావాలనే కోరికను విడచి సర్వగతుడైన భగవంతుడిపై మనస్సు నిలుపు గమ్యం చేరుతావు, మీ భారములు నాపై పడవేయుడు, నీవు నిశ్చింతగా కూర్చో, అవసరమైనదంతా నేను చేస్తాను" అన్న సాయిబాబా బోధలోని భావం గ్రహించి మసలిన నాడు జ్ఞానాంకురం ఉద్భవించి, బుద్ధత్వం పొందుతాము. అదే మహావైశాఖి.

వివిధ రూపాలలో సాయి అందించిన బోధలను "శ్రీ భరద్వాజ సద్గురువాణి" ద్వారా మీతో పంచుకోవటానికి మావంతు ప్రయత్నంగా, సాయి స్వరూపులైన వారి బోధలను, జీవిత విశేషాలను అందించటం జరుగుతున్నది. అంతేకాక, శ్రీ శిరిడీసాయి సేవాట్రస్టుతో కూడి శ్రీ భరద్వాజ పబ్లికేషన్స్ అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలతోపాటు, సామాజిక సేవా కార్యక్రమాలు కూడ నిర్వహిస్తున్నది. దానిలో భాగంగా విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో అనేక వందల మారుమూల గ్రామాలలో అనేక ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, అందరూ ఒక్కతాటిగా సాయి పథంవైపు సాగటానికి మావంతు కృషి చేస్తున్నాము. దానిలో భాగముగానే , రవాణా సౌకర్యము, దూరవాణి సౌకర్యము కూడ లేని అనేక మారుమూల గిరిజన గ్రామాలలో శ్రీ సాయి సత్సంగాలను ఏర్పరచటమే కాకుండా, వారు స్వశక్తితో నిర్మించుకున్న అనేక మందిరాలలో ట్రస్టు తరపున సాయి పాలరాతి విగ్రహాలు ప్రతిష్టించి, పూజాదికాలు, పారాయణలు ప్రోత్సహించి సాయి బోధించిన మానవతా ధర్మాలకు వేదికలుగా, ఆధ్యాత్మిక కేంద్రాలుగా రూపుదిద్దటము జరుగుతున్నది. మరొక్క అడుగు ముందుకు వేసి, గత 9 సంవత్సరాలుగా వివిధ ప్రాంతాలలో 'సాయిభక్త సమ్మేళనము' నిర్వహిస్తున్న ట్రస్టు ఈ సారి "దశమ అఖిలాంధ్ర సాయిభక్త సమ్మేళనము" మారుమూల గిరిజన గ్రామమైన గేదెలబందలో 2017 ఏప్రిల్ 28, 29, 30 తేదీలలో నిర్వహించటానికి సమాయుక్త మవుతున్నది. తద్వారా కొండకోనలలో నివసిస్తున్న వేలాదిమంది గిరిపుత్రులకు, ప్రపంచమంతా వసుధైక కుటుంబముగా కలసి మెలసి జీవిస్తూ మానవత్వంతో, మనిషి మహనీయుడుగా మారమని తన ఆచరణ ద్వారా తెలిపిన సాయి బోధనలను, వారికి చేరువ చేయుటయే కాకుండా, మానవత్వపు విలువలు పెంచే, పంచే విధముగా అనేక సేవాకార్యక్రమాలు కూడా వారికి చేరువ చేయాలి అనేది సమ్మేళన ప్రధాన ఉద్దేశ్యము. బృహత్తరమైన ఈ కార్యక్రమానికి శ్రీ దత్త సాయి భరద్వాజుల కృపానుగ్రహ ఆశీస్సులతోపాటు, మీ సహాయ సహకారాలు తోడవ్వాలని మా ఆకాంక్ష. ట్రస్టు కార్యక్రమాలకు తమవంతు సహాయ సహకారాలను అందిస్తున్న సహృదయులకు, శ్రేయోభిలాషులకు, పాఠకులకు కృతజ్ఞతాభివందనాలు.

"శ్రీ భరద్వాజ సద్గురువాణి" ద్వారా అక్షర సేవచేస్తూ, సర్వత్ర వినిపించే "సాయివాణి"ని ఒక్కటిగా చేసి "సద్గురువాణి"గా మీకందించే మా ప్రయత్నం అహర్నిశలు కొనసాగుతుందని, "సద్గురువాణి" మీ హృదయవాణిగా నిలపటానికి నిరంతరం మావంతు కృషి చేస్తామని, అందుకు ఎల్లవేళలా మీ సహాయ, సహకారాలు కొనసాగాలని కోరుకుంటూ...



**బుద్ధ జయంతి, హనుమత్ జయంతి శుభాకాంక్షలతో.....**

**మీ పబ్లిషర్**

**శ్రీమతి ఐ.యస్. లక్ష్మీ పూర్ణచంద్రరావు**



# కొంగు బంగారం

(ప్రముఖ రచయిత, సినీ నటుడు శ్రీ గొల్లపూడి మారుతీరావు గారు జీవనకాలము ద్వారా అందించిన వ్యాసాన్ని పదుగురితో పంచుకోవాలనే భావనతో, రచయితకు కృతజ్ఞతాభివందనాలతో మీకందిస్తున్నాము. – సంపాదకుడు)

మనం రాతిని రాముడు అంటాం. కోతిని భక్తుడు అంటాం. చెట్టుని దేముడు అంటాం. మండు వేసవిలో దప్పిక తీర్చే చల్లని చేతిలో పెట్టిన మనిషిలో అమ్మని చూస్తాం. రాయి, రాముడు ఎంత మాత్రం కాదు. అక్కడ మన విశ్వాసానికి ప్రతిష్ట.

నాకు ఓ సంఘటన ప్రముఖంగా జ్ఞాపకం వస్తుంది. 1991లో మా ఇద్దరి అబ్బాయిల పెళ్ళిళ్ళు 8 రోజుల తేడాలో జరిగాయి. పెద్ద ఎత్తున జరిగిన ఘట్టాలు. మాజీ ముఖ్యమంత్రులూ, ప్రధాని కొడుకులూ, సినీ ప్రముఖులూ, పద్మ భూషణ్‌లూ, రామోజీరావు గారూ, శోభన్‌బాబు, నాగేష్, బెజవాడ గోపాలరెడ్డి, జగ్గయ్య, జానకి, కేఎస్ ప్రకాష్‌రావు, అల్లు రామలింగయ్య ఇత్యాది ఎందరో పెద్దలు హాజరయిన ఖరీదయిన పండుగలు. విచిత్రంగా ఆ దశలో నా చేతిలో రొక్కం లేదు. ఏర్పాట్లు జరిగిపోతున్నాయి. అప్పు చేయడం ఎప్పుడూ అలవాటు లేనివాడిని. ఏం చెయ్యాలి? అనే బెంగ మనసులో నిలదొక్కుకుని ఉంది.

మద్రాసులో మా ఇంటి ముందు లాన్‌లో కూర్చుని ఉన్నాను. ఫోన్ వచ్చింది. ఆ రోజులలో మొబైళ్ళు లేవు. ఎవరో పేరు తెలీని వ్యక్తి, “మీ ఇంటి వాస్తును చూస్తాను మారుతీరావుగారూ – మీకభ్యంతరం లేకపోతే” అన్నారు. పోయేదేముంది సరేనన్నాను. వచ్చాడు, ఆయన్ని నేనెప్పుడూ చూడలేదు. ముఖం ఇప్పటికీ గుర్తు లేదు. ఇల్లంతా కలయ దిరిగాడు. నేను లాన్‌లో కూర్చునే ఉన్నాను. నా దగ్గరికి వచ్చాడు, “ఇల్లు బాగుంది. చిన్న ఇబ్బందుల్లో ఉన్నారు. ఫరవాలేదు, బయటపడతారు.” అంటూ సాయిబాబా బొమ్మని నా చేతిలో పెట్టి వెళ్ళాడు. నేను సాయిబాబా భక్తుడిని కాను. పైగా ఆయన అభిప్రాయము నేను కోరలేదు. వెళ్ళిపోయాడు. ఆ విషయాన్ని దాదాపు అప్పుడే మరిచిపోయాను.

నాకు బోగ్‌రోడ్డులో ఒక ఫ్లాటు ఉంది. రెండు మూడు రోజుల తర్వాత ప్రముఖ దర్శకులు రాంగోపాల్‌వర్మ కంపెనీ మేనేజరు మా అబ్బాయిని కలిసారు. ఆ ఫ్లాట్‌ని అద్దెకు తీసుకున్నారు. అడ్వాన్సుగా 40 వేలు ఇచ్చారు (ఇది పాతికేళ్ల కిందటి మాట). దరిమిలాను రెండు పెళ్ళిళ్ళు జరిగి, ఇంట్లో సత్యన్నారాయణ వ్రతం చేసే రోజు దాకా ఆ డబ్బు సరిపోయింది. వ్రతం నాడు ఎందరో కొత్త బంధువులూ, హితులూ ఉన్నారు. ఇల్లంతా హడావుడిగా ఉంది. అంతా ఆనందంగా ఉన్నారు. నేను ఏదో సందర్భంలో గేటు దాకా వచ్చాను. ఒకాయన (ముందు వచ్చినాయన కాదు) చెయ్యి జాచాడు. ఈ సమయంలో ఈ మనిషి ఏమిటి? అనుకుంటూ జేబులో చెయ్యి పెట్టాను. ఒక రూపాయి ఉంది. తీసి ఆయనకిచ్చి లోపలికి నడిచాను అసంకల్పితంగా. మరో గంట గడిచాక మళ్ళీ గేటు దాకా వస్తే ఇంకా అతను అక్కడే ఉన్నాడు. మళ్ళీ చెయ్యి జాచాడు. ఈసారి కాస్త విసుగు, కోపం వచ్చాయి. ఒకసారి ఇస్తే మళ్ళీ అడుగుతాడేమిటి? అయినా ఇది శుభ తరుణం. జేబులో చెయ్యి పెట్టాను. మరో రూపాయి చేతికి తగిలింది. తీసి ఇచ్చాను. పెళ్ళికి ముందు నా చేతికి వచ్చిన 40 వేలు రొక్కంలో ఆఖరి చిల్లర అది (రెండు రూపాయిలు). తర్వాత ఎవరో చెప్పారు – బాబాగారికి రెండు రూపాయల దానం ప్రీతికరమైనదట. చేతికందిన రొక్కం అక్కడితో సంపన్నమయింది. రొక్కం అయిపోయింది. “నేను మీ కంటే ముందు మీ ఇంట్లో ఉంటాను” అన్నారట బాబా. అంతకు ముందు మా ఇంట్లో బాబా ఫోటో లేదు. తర్వాత లేకుండా లేదు. చాలా ఏళ్ళ క్రిందట విశాఖపట్నంలో ఓ సాయంకాలం నార్త్ షిర్డీ గుడికి వెళ్ళాను. విపరీతంగా ఆకలి వేస్తుంది. దర్శనం అయాక ప్రసాదం చేతిలో పెట్టారు. చాలా రుచిగా ఉంది. ఇంకా తినాలనిపించే ఆకలి. మెట్ల పక్కన అరుగు మీద కూర్చున్నాను. అర్చకుడు పెద్ద ఆకులో ప్రసాదం తెచ్చి నా ముందు నిలబడ్డాడు. చేయి జాచి నా చేతిలో ప్రసాదం పెట్టాడు. తర్వాత కొన్ని వందలసార్లు ఆ గుడికి వెళ్ళాను. ఎప్పుడూ అంత ఆకలి అనిపించలేదు. ఎప్పుడూ అలా ప్రసాదాన్ని కోరుకోలేదు. ఎవరూ అలా ప్రసాదాన్ని ఇవ్వలేదు. S, Sympathetic Vibration దేవుడా?

మనం రాతిని రాముడు అంటాం. కోతిని భక్తుడు అంటాం. చెట్టుని దేముడు అంటాం. మండు వేసవిలో దప్పిక తీర్చే చల్లని చేతిలో పెట్టిన మనిషిలో అమ్మని చూస్తాం. రాయి రాముడు ఎంతమాత్రం కాదు. అక్కడ మన విశ్వాసానికి ప్రతిష్ట. కొన్ని శతాబ్దాల ‘విశ్వాసం’లో ఎన్నో చేరాయి – రాళ్ళూ, రప్పలూ, ఆలోచనలూ, నమ్మకాలూ. హేతువాదులకి ఇది వెర్రి. కానీ బయట కనిపించే దృశ్యం కాక, అతని మనసులోని ‘ఆలోచన’ది ఆ శక్తి. ఒక మనస్తత్వ పరిశీలకుడు అన్నాడు కదా, వెంకటేశ్వర స్వామి – గుడిలో ఉన్న శిలలో లేకపోయినా కొన్ని కోట్ల మంది, కొన్ని వందల తరాలుగా తమ కోరికల కోసం, అనునిత్యం కేంద్రీకృతం చేసే ఆ ‘బిందువు’ మీద వారి దృష్టి, వారి అపారమైన anticipation, magnetic power కారణంగా ఆ శిల దేవుడవుతుందని. విశ్వాసానికి మరో రకమైన వివరణ ఇది.

దేవుడు వ్యక్తి యొక్క కొంగు బంగారం. విశ్వాసానికి మతం లేదు. రాయికి పేరుంది కాని, మనసులోని ఆలోచనకి పేరు లేదు. నేను సాయిబాబా భక్తుడిని.

వ్యాసకర్త : **శ్రీ గొల్లపూడి మారుతీరావు**, విశాఖపట్నం
సేకరణ : **“విరించి”**

# ఆ ఒక్క సంఘటన గుర్తుంచుకుంటే చాలు

"సిద్ధ యోగీంద్రులు"

అపార కరుణామయుడు, ప్రేమ స్వరూపుడు అయిన భగవంతుడు, తన లాగానే మనకు భౌతికదేహం ఇచ్చి, కోరికలు తీరుస్తూ, కష్టాల బారినుంచి బయటపడవేస్తూ, సర్వమూ ప్రసాదిస్తూ నిరంతరము వెంటనుండి కాపాడుతూ, చేయిపట్టి సన్మార్గ వర్తనులను చేస్తూ, తన స్థితినే ప్రసాదించే దిశగా మనలను నడిపిస్తున్నాడు జగద్గురు రూపంలో అవతరించిన భగవంతుడు. పిల్లల భవిష్యత్తుకై ప్రాకులాడే ప్రేమమయుడైన తండ్రికంటే, తన బిడ్డలయిన సర్వులపై అపారమైన ప్రేమామృతపు జల్లు వర్షింపచేస్తాడు జగత్పిత అయిన భగవంతుడు. పుట్టిన మరుక్షణం నుండి మరణించే వరకు నిరంతరము క్షణమైనా ఏమరుపాటు లేకుండా ఉచ్ఛ్వాస నిశ్వాసలను నియంత్రిస్తూ, శరీర పోషణకై తీసుకున్న ఆహారాన్ని రక్తంగా మార్చి శరీరంలోకి అణువణవూ నిరంతరం ప్రసరింపచేస్తూ, జీవింపచేస్తూ, పోషించే అపార కరుణామయుడు, ప్రేమ స్వరూపుడయిన ఆ భగవంతునికి ఏమిచ్చి రుణము తీర్చుకోగలము? ఆయన మనపై వర్షించే ప్రేమలో ఏ కొద్దిపాటి అయిన సాటి జీవులపై మనము చూపిస్తే పొంగిపోయి, పరవశించి అక్కున చేర్చుకుంటాడు సృష్టికారకుడైన భగవంతుడు. అంతటి ప్రేమను సాటి జీవులపై మనము చూపించకపోయినా, సాటి వారు మనపై చూపించే ప్రేమను మనము గుర్తించినా,



పొంగిపోయి అక్కున చేర్చుకునే అపార దయాళువు భగవంతుడు. అది గుర్తెరిగి జీవించమనే, అమృతతుల్యము అయ్యి, మన జీవిత నౌకకు చుక్కాని అయిన తన గురుసేవా వృత్తాంతము శ్రీమతి రాధాబాయ్‌ను నిమిత్తమాత్రం చేసుకొని సాయి మనకందించారు.

"మా సంప్రదాయమే వేరు, నేను చెవిలో ఉపదేశించను" అన్న సాయి, గురువును ఎలా గుర్తించి, సేవించి తరించాలో తన గురు సేవా వృత్తాంతము ద్వారా మనకు తెలియజేశారు. "మోక్షాన్వేషణకై అడవిలోకి సాటి మిత్రులతో కలిసి బయలుదేరిన నేను (సాయి) మరియు నా మిత్రులకు అడవి ముంగిట ఒక బంజారా ఎదురై ఆహారము, నీళ్ళు ఇస్తానన్నా, అతని మాటలు త్రోసిపుచ్చి, అహంకారముతో అన్వేషణకోసం అడివిలోకి ప్రవేశించి, చివరకు గత జన్మ పుణ్యం వలన సాయంత్ర సమయానికి తిరిగి మేము బయలుదేరిన ప్రదేశానికి రాగా, అక్కడే ఉన్న ఆ బంజారా (కట్టెలు కొట్టుకునే వ్యక్తి) మమ్ములను చూసి "నేను చెబితే వినలేదు అన్వేషణకై బయలుదేరేటప్పుడు మార్గము తెలిసినవారి తోడు అవసరము, అంతేకాక అన్వేషణలో శరీర సహకారమునకు ఆహారము అవసరము, అది మీరు వెంట తీసుకొని పోలేదు, నేను ఇస్తానన్నా అంగీకరించలేదు. దోవతప్పి అలసి, సొలసి తిరిగి మీ పూర్వపుణ్యం వలన బయలుదేరిన చోటికి వచ్చారు. అన్నింటిలోనూ మార్గదర్శి ఎప్పుడూ అవసరం. భగవంతుడి కృపలేకుండా దారిలో ఎవరూ ఇంకొకరిని కలువలేరు. అన్నం తిని పొమన్న ఆహ్వానాన్ని శుభశకునంగా అంగీకరించాలి కాని తిరస్కరించకూడదు. ఆకలి కడుపుతో ఏ అన్వేషణ సాగించలేరు. ఓరిమి, శాంతి కలిగి ఉండాలి. నాదగ్గరున్న ఈ ఆహారాన్ని ఇప్పటికైనా స్వీకరించి కొంచెం సేదతీరండి" అన్నాడు ఆ బంజారా. అతని వేషభాషలను, అతని సద్ది సంకటిని చూసి అసహ్యముతో తిరస్కరించి, నా మిత్రులు మరల అన్వేషణకై వెళ్ళిపోయారు. ఆ బంజారా అందిస్తానన్న ఆహారాన్ని మేము తిరస్కరించినా, తిరిగి వచ్చిన మా దుస్థితిచూసి అంతకుమించిన అవాజ్యమైన ప్రేమతో ఆహారము, నీరు ఇవ్వచూసే అతని నిష్కలంకమైన ప్రేమ నన్ను ఆశ్చర్య చకితుడను చేసింది. అతను నిరక్షరాశ్యుడైనా, హీనజాతివాడుగా కనిపించినా, మాపై అతను చూపిస్తున్న అపారమైన ప్రేమ నన్ను కదిలించింది. "ఇతను నాతల్లికాదు, తండ్రికాదు, సోదరుడు కాదు ఇతనికి మాకు ఎటువంటి సంబంధ బాంధవ్యాలు లేవు. అయినా అపారమైన ప్రేమ మాపై చూపిస్తున్నాడు. అవాజ్యమైన ప్రేమ భగవంతుడి ప్రతిరూపము. ఆ ప్రేమను కనుక తిరస్కరిస్తే, భగవంతుడినే తిరస్కరించినట్లే అవుతుంది. అతని ప్రేమామృతపు దృక్కులు నన్ను చలింపచేశాయి. నా హృదయము భగవంతుని పట్ల ప్రేమతో నిండిపోయింది, పైగా నాకు ఆకలిదప్పులు తీవ్రంగా బాధిస్తున్నాయి. అసమాన ప్రేమతో అతడిచ్చిన అన్నపానీయాలు స్వీకరించడమే నిజమైన జ్ఞానసముపార్జనకు సోపానము" అని భావించి నేను, ఆ బంజారా (కట్టెలు కొట్టుకుని జీవించే కూలివాడు) అందించిన వాటిని సవినయముగా స్వీకరించటానికి సంసిద్ధుడను అయ్యాను. మరుక్షణం ఆ బంజార, అపారకరుణామూర్తి, ప్రేమ స్వరూపుడైన గురువుగా ఎదుట నిలచి "ఏమిటి మీ చర్చ? విషయవాదనలతో కాలం గడపటం కాదు. వాటిని ఆలోచించి, ఆచరణకు పూనుకున్నప్పుడే అన్వేషణ ఫలించేది. అటువంటి సమయములో" ఎదురైన రూపాలలోని భగవత్ తత్వాన్ని ఎరుకగలిగి ప్రవర్తించిననాడు, ఆయనే గురువుగా వెంటనుండి నడిపిస్తాడు, అది మరచి అహంకారముతో తిరస్కరించటము వలన ఈ జనారణ్యములో అన్వేషణ పేరుతో తిరుగుబోతులు అవ్వక తప్పదు. నిజమైన అన్వేషకుడు ప్రతి వారిలో భగవంతుడిని చూడగలగాలి తగురీతిన ప్రేమగా వ్యవహరించాలి. అవతలి వారి ప్రేమను అంగీకరించాలి. సాంగత్య వాసనతో వారితో కలసి అడవిలోకి వెళ్ళినా, తిరిగి చేరాల్సిన చోటికే నీవు చేరగలిగేవు, అన్నపానీయాల రూపంలో నేను ఇచ్చిన జ్ఞానామృతాన్ని స్వీకరించటానికి సంసిద్ధుడవయ్యావు. నీ తృష్ణ నిన్ను సరియైన దోవలో నడిపిస్తుంది, నీవు దేని కోసమైతే అన్వేషణ ప్రారంభించావో

ఆ మార్గంలో నడిపించి నిన్ను గమ్యం చేరుస్తాను. అయితే సంపూర్ణముగా నన్ను విశ్వసించి అనుసరించిన నాడే లక్ష్యం నెరవేర్చుకోగలవు, క్షణికమైన ఆవేశ, ఉద్వేగాలతో సాగించే పయనం జీవితాన్ని అస్తవ్యస్తం చేస్తుంది. అనుసరించటమా, తిరోగమించటమా నీ నిర్ణయం" అన్నాడు ఎదురుగా గురు రూపమై నిలచిన ఆ బంజారా.

"మానవ జీవితము కూడ, అపారమైన నమ్మకము, ప్రేమ, విశ్వాసములపైనే ఆధారపడి నడుస్తున్నది. అది కాదన్ననాడు, మానవ సంబంధబాంధవ్యాలు తారుమారు అయ్యి, జీవితాలు అస్తవ్యస్త మవుతాయి. పుట్టినప్పటినుంచి తల్లి, తండ్రి, చెల్లి, మిత్రుడు మొదలైన ఇంకా ఎన్నో బంధాలు నమ్మకము, విశ్వాసాలమీదనే కొనసాగుతున్నవి. అది మరచి జీవించిననాడు పశుప్రాయుల మవుతాము. అటువంటప్పుడు "భగవంతుడి ప్రతిరూపమైన అవాజ్యమైన ప్రేమని నాపై చూపించి, శారీరక ఆకలి దప్పులు తీర్చటము ద్వారా నాలోని ప్రేమతత్త్వాన్ని వెలికి తీస్తూ, నా జ్ఞానతృష్ణ తీరుస్తూ గమ్యం చేరుస్తానన్న ఆయనను నిస్సందేహముగా అనుసరించటమే సరియైనది అని భావించి, తలవంచి ఆయనకు నమస్కరించి, వారి వెంట పయనమయ్యాను" అని రాధాబాయి దేశ్‌ముఖ్‌తో తన గురుసేవా వృత్తాంతము గురించి తెలియజేయసాగేరు శ్రీ శిరిడీసాయినాధుడు.

పూజ్య శ్రీ ఆచార్య ఎక్కిరాల భరద్వాజగారు అంటారు. "అలనాడు అవధూత ప్రకృతిలోని ఇరవై నాల్గింటిని గురువులుగా స్వీకరించి జ్ఞానసముపార్జన చేస్తే, నేడు సాయినాధుడు మనకు సహస్ర ముఖాలుగా, సహస్ర విధాలుగా బోధిస్తున్నారు చూడటం, వినటం చేతకావాలి" అంటారు. పరిశీలించి చూస్తే, మన ఎదుట నిలచిన ప్రతిదీ మనకు ఏదో రూపంలో బోధను అందిస్తూనే ఉంటాయి. సృష్టిలో ప్రతిదీ గురురూపమే. కొన్ని ఎలా జీవించాలో తెలియజేస్తే, మరికొన్ని ఎలా జీవించకూడదో తెలియజేస్తాయి. అది గ్రహించాలి అంటే, ఎదుటి వాటిపై తిరస్కారభావము కాక, స్వీకార భావము కలిగినప్పుడు అంతరార్ధము బోధపడుతుంది. గతజన్మ సంస్కారాలను అనుసరించి భగవంతుడు మనకు ప్రసాదించిన జీవితాన్ని స్వీకరించటముతోనే సాధన ప్రారంభమవుతుంది. పరిశీలించి చూస్తే, ప్రతి మనిషిలోనూ ఏదోఒక ప్రజ్ఞ దాగి ఉంటుంది. దానిని తెలియజేసి ఆదిశగా పయనింపచేసే వారే గురువు. అందుకు గురువు బాహ్యముగా ఎదురవ్వవచ్చు లేక కొందరిలోని ప్రజ్ఞ ఆత్మతత్త్వము ద్వారా నడిపించవచ్చు. ఎదగటానికి ప్రయత్నించే మనిషికైనా, మానుకైనా, ప్రకృతి అనేక రూపాలలో, అనేక విధాలుగా సహకరించి, జీవింపచేస్తూ, జన్మ సాఫల్యం చేకూరుస్తుంది. అన్ని అవయవాలు, అన్ని వసతులు సరిగ్గా ఉన్నా, జీవితంలో రాణించలేని వారు ఉన్నట్లే, అవయవ లోపమున్నా అవసరాలకు కనీస ఆర్ధిక స్థోమత లేనివారు కూడ అఖండ ప్రఖ్యాతి గడించిన వారెందరో కలరు. ఆ ప్రజ్ఞను గుర్తించి, ధైర్యముగా ముందుకు సాగటమే మనిషి ప్రధమ కర్తవ్యం. అందుకు సరియైన అలంబన అవసరము, దాని పేరే గురువు. ఆవిషయము మనకు తెలియజేయటానికే, అయోనిజుడైన సాయి తన గురుసేవా వృత్తాంతములోని బంజారా సంఘటన ద్వారా మనకు అందించే బోధ.

బంజారా రూపములోని గురువును గుర్తించిన సాయి, ఆయన వెంట పయనం సాగించి, ఆ తరువాత జరిగిన సంఘటన చెప్పటం కొనసాగించారు. "కొంతదూరము వెళ్ళిన తరువాత ఆయన ఒక పెద్ద బావి దగ్గర ఆగేరు. చుట్టుపక్కల వెతికి ఒక తాడును తీసుకువచ్చారు. వెంటనే నా కాళ్ళను ఆ తాడుతో కట్టి, ఒక చెట్టు కొమ్మనుండి బావిలోనికి తల్లక్రిందులుగా వ్రేలాడదీసి, దూరంగా ఎటో వెళ్ళిపోయారు. తల్లక్రిందులుగా వ్రేలాడే నాచేతికి మూడు అడుగుల దూరంలో నీరు ఉంది. దాహంవేసినా చేతితో ఆ నీటిని అందుకొని తాగే అవకాశము లేదు. ప్రయత్నించి పైకి వచ్చే అవకాశము లేదు. ఆ స్థితిలో ఆయన చర్యలోని ఆంతర్యానికై నాభావాలు తరంగాలైనాయి, అంతరంగాలలో గూడుకట్టుకున్న అవాజ్యమైన ప్రేమను గుర్తించి ఆయనను గురువుగా స్వీకరించాను. పైగా "మీరు దేనికోసం బయలుదేరేరో ఆగమ్యానికి నిస్సందేహంగా నేను చేరుస్తాను. నన్ను అనుసరించి విశ్వసించినవాడే కృతార్ధుడవుతాడు" అన్నారు ఆయన. ఆ విశ్వాసముతో ఆయన వెంటవచ్చిన నేను, ఆయన చర్యను అపార్ధం చేసుకోవటం వలన, నాపై నాకే విశ్వాసము లేనివాడనవుతాను. ఏ స్థితిలోనైనా నిశ్చింతగా, నిశ్చలముగా ఉండటమే కదా భగవంతునిపై విశ్వాసము కలిగి ఉండటము అంటే. ఈ చిన్నపాటి చర్యకే ఆందోళన చెందితే, అది నాలో అపనమ్మకపు బీజం వేసుకున్నవాడిని అవుతాను. నా మస్తిక భాండములోని భావాలను, అవి ఎంటువంటివైనా వాటిని తొలగించటమే ఈ చర్యలోని భావన అయిఉండవచ్చు. నిలబడటానికి ఆధారభూతమైన కాళ్ళు గాలిలో వేలాడుతున్నాయి. అధోముఖముగా సాగే చర్యలు ఊర్ధ్వగతిని చూస్తున్నాయి. ఊర్ధ్వ ముఖముగా ఉండాల్సినవి అధోముఖమయినాయి. అన్నీ సమకూరిన సందర్భములో అనుభవించే ఆనందం కన్నా, ఏమీ లేని స్థితిలో కూడ మనస్సును నియంత్రించి ఆనందం అనుభవించినవాడే నిజమైన సౌభాగ్యవంతుడు అని తెలపటానికే ఈ చర్యలోని భాగమయి ఉండవచ్చు. "అలనాడు ఋషులే మాకు అన్ని దిక్కులనుంచి ఉత్తమమైన భావాలు వచ్చుగాక" అని వేడుకునే వారట, అవి మన దగ్గరకు రావు, మనం చూసే చూపులోను, చేసే భావనలోనే మంచి చెడులు ఉంటాయి. నా మనోభావాలను ప్రక్కన పెట్టి, నిశ్చలమైన మనస్సుతో వాటిని స్వీకరించగలిగినప్పుడే, సర్వకాల సర్వావస్థల యందు గురువు శ్రేయస్సునే ప్రసాదిస్తాడని, సంపూర్ణమైన విశ్వాసముతో ఉండటమే గురువుకు మనం సమర్పించే దక్షిణ. అది సమర్పించే అవకాశం నాకు కలిగించిన వారికి వందనాలర్పిస్తూ ఉండిపోయాను. ఇలా దాదాపు 5 గంటలు గడచిన తరువాత ఆయన వచ్చి బావిలో నుండి బయటకు తీసి, కట్లువిప్పి 'ఎట్లా ఉంది' అని అడిగేరు. "పరమానందంగా ఉందని" మనస్ఫూర్తిగా తెలిపేను నేను. నా మాట వింటూనే ఆయన కన్నుల వెంట ఆనందభాష్పాలు జాలువారినయ్యి. నేను చేసిన ఈ చర్యకు మరొకరయితే భయపడి పారిపోయి ఉండేవారు. నిర్భయంగా, నిశ్చలంగా, నాపై సంపూర్ణమైన విశ్వాసముతో ఉన్న నిన్ను చూస్తే, నాకు పరమానందం కలుగుతున్నది అని నన్ను కౌగలించుకుని, నాదేహం నిమిరి నన్ను శిష్యునిగా స్వీకరించి, తనను అనుసరించమని చెప్పి, ముందుకు నడక సాగించారు. ఆయనను అనుసరించాను నేను" అంటూ అటుపైన జరిగిన సంఘటనను రాధాబాయ్ దేశ్‌ముఖ్‌కు చెప్పటము కొనసాగించారు శ్రీసాయిబాబా. శ్యామా కూడ ఒళ్ళెడలా చెవులు చేసుకొని బాబా చెబుతున్న విషయాన్ని వినటం కొనసాగించాడు. ఆ సంఘటన వివరాలు వచ్చే సంచికలో ప్రస్తావించుకుందాము.

# సాయి నాటిన కల్పవృక్షం

శ్రీ సాయిబాబా అనేక మందిని తమ ప్రతిరూపాలుగా రూపొందించిన వివరం "శ్రీ సాయిలీలామృతము"లో 20వ అధ్యాయములో చూడవచ్చు. బాబా మహాసమాధి చెందిన తరువాత తమ ప్రతిరూపంగా పూజ్యశ్రీ ఆచార్య ఎక్కిరాల భరద్వాజ గారిని చేయడమే గాక మనలాంటి అజ్ఞులకు సద్గురు సమాశ్రయమే అన్నింటికి మూలమని తెల్పడానికి కల్పవృక్షం వంటి మాస్టర్‌గారిని మనకందించారు.



పూజ్యశ్రీ ఆచార్య ఎక్కిరాల భరద్వాజగారు శ్రీ ఎక్కిరాల అనంతాచార్యులు, శ్రీమతి బుచ్చెమ్మ గార్లకు 1938 సం॥ అక్టోబరు 30వ తేదీన బాపట్లలో జన్మించారు. పువ్వు పుట్టగానే పరిమళించినట్లు మాస్టర్‌గారి యొక్క ప్రతిభ చిన్ననాటి నుండే ప్రకటమయ్యేది. ఉదా॥ వారి 7వ ఏట చెవిలో పోటువస్తే వారి నాన్నగారు డాక్టరుగారి దగ్గరకు వెళ్ళి చూపించుకోమన్నారు. డాక్టరుగారు ఆపరేషన్ చేయవలసి వస్తుంది, మీ పెద్దవారిని ఎవరినైనా పిలుచుకొని రమ్మన్నారు. అక్కరలేదు చేయమన్నారట. మత్తు ఇంజక్షన్ ఇచ్చినా మత్తు ఎక్కలేదు. మత్తు లేకుండానే ఆపరేషన్ చేయమని వారి కాళ్ళు, చేతులు పట్టుకోనక్కరలేదని చెప్పి ఆపరేషన్ చేయించుకొని ఒక్కరే ఇంటికి వచ్చారు. అంత చిన్నవయస్సులో భయమనేది లేకుండా అలా చేయించుకు రావడం జరిగింది. ఇలాంటి సంఘటనలు వారి చిన్నతనంలో ఎన్నో జరిగాయి. మాస్టర్‌గారి 16వ ఏట ఉపనయనం చేయించుకొనే సమయములో పెద్దన్నగారి కుమారుడు చనిపోయినప్పుడు ఎంతో బాధపడ్డారు. తన కంటే ఎక్కువ బాధపడుతున్న అన్నగారి, వదినగారి బాధను ఎట్లా తీర్చడమా అని ఆలోచిస్తూ, అసలు జన్మించడమంటే ఏమిటి? మరణమంటే ఏమిటి? అన్న ప్రశ్నలతో వారు బుద్ధునిలా సత్యాన్వేషణ చేసారు. కొన్ని సంవత్సరాల తర్వాత ఈ సత్యాన్వేషణ ద్వారా వారి ప్రశ్నకు సమాధానం లభించింది. గౌతమబుద్ధునిలా సత్యాన్వేషణ చేస్తున్న సమయములో వారి రెండవ అన్నగారు శ్రీ వేదవ్యాస్ గారు, మాస్టర్‌గారిని 1963వ సంవత్సరములో శిరిడీ తీసుకువెళ్ళారు.

ఫిబ్రవరి 9వ తేది ఉదయం హారతి అయిన తరువాత బాబా విగ్రహం వైపు చూస్తుండగా – మాస్టర్‌గారికి బాబా అద్భుతమైన రీతిన 5 గంటలసేపు నిర్గుణ సమాధిస్థితి ప్రసాదించారు. ఆనాడు జరిగిన సంఘటన గురించి మాస్టరుగారు "ఈ జగత్తంతా చైతన్యమయంగా తోచిందట. వారి శరీరతత్త్వంలో గూడ అనేక మార్పులు వచ్చాయని, ఎంత తింటే అంత అరిగేదని, ఏమీ తినకున్నా ఆకలి ఉండేదిగాదని, ఎప్పుడు పడుకున్నా గాఢంగా నిద్రపట్టేదని, కొన్ని రోజులు నిద్రలేకపోయినా కళ్ళు మంటలుగాని ఆవలింతలుగాని వచ్చేవికావు. ఇతరులను గురించి సామాన్యంగా తెలియడానికి వీలులేని అంశాలు వారి మనస్సులో మెరిసేవి" అన్నారు. అలనాడు శ్రీసాయి ప్రసాదించిన అనుభవం గురించి "శ్రీసాయినాథ పూజ"లో ఏప్రిల్ 9వ తేదీ 1975లో మాస్టారుగారు ధ్యానంలో ఉండగా వారికి నామావళి దొర్లనారంభించాయని తర్వాత చూచుకొనగా అలనాడు శిరిడీలో కలిగిన అనుభవానికి ఈ నామావళి వివరణ అని చూచుకుంటే అర్థమవుతుంది. "ఈ చరాచర జగత్తంతా ఏ మహా చైతన్యంలో భావనా మాత్రంగా ఉన్నదో ఆ చైతన్యమే బాబా అను నా అనుభవాన్ని గుర్తించుకుంటే ఈ నామావళి బాగా అర్థమవుతుంది" అని అంటారు శ్రీ మాస్టరుగారు.

ఈ అనుభవంలో వారికి ఐ.ఏ.యస్ లాంటి ఉద్యోగం కూడ ఆకట్టుకోలేక పోయింది. ఉపాధ్యాయ వృత్తిని ఎన్నుకొని విద్యానగర్‌లో చేరటం జరిగింది. శిరిడీలో శ్రీ సాయినాధుడు ప్రకటితమైన రోజుల్లో అది కుగ్రామము. ఈనాడు మహా దివ్యక్షేత్రమైంది. మాస్టర్‌గారు ఎలాంటి ఆధ్యాత్మిక వాసనాలేని విద్యానగర్‌లో 12 సంవత్సరాలు శిరిడీ సాయిబాబా సత్సంగాలు చేసి తన దరిచేరిన ఎందరికో శ్రీసాయి ద్వారా ఎన్నో అనుభవాలు ప్రసాదించి, వారందరికి అక్కడ శ్రీసాయిబాబా మందిరము కట్టుకోవాలనే సత్సంకల్పము కలిగించారు. ఈనాడు విద్యానగర్‌లోని శ్రీసాయిబాబా మందిరము ఎంతో శోభాయమానంగా రూపుదిద్దు కోవటమేగాక, ఎన్నో మందిరాలకు మార్గదర్శిగా నిలిచింది. (శ్రీసాయిలీలామృతములో మందిరం లీల అధ్యాయంలో చూడవచ్చు). మాస్టర్‌గారు విద్యానగర్ నుండి ఒంగోలుకు రావడం జరిగింది.

వారి సన్నిధి ప్రభావం చేత శ్రీసాయి సత్సంగాలు, ఎందరో మహనీయులు ఒంగోలు రావడం, భక్తులకు వారి దర్శన, స్పర్శన భాగ్యం కలిగింది కొన్ని సంవత్సరాలు శ్రీసాయి ప్రచారం చేశారు. అందరు శ్రీసాయి మందిరం కట్టుకోవాలని మాస్టర్‌గారికి చెప్పగా వారు శ్రీసాయి సందేశం మేరకు లాయరుపేటలో ఒక స్థలాన్ని నిర్ణయించారు. ఒకనాడు అది పెద్దకుంట. ఊరిలోని చెత్తచెదారమంతా అక్కడే వేసేవారు. ఈనాడు రెండవ శిరిడీగా రూపొంది, మహా దివ్యక్షేత్రముగా వెలుగొందుచున్నది. బాబా మాస్టర్‌గారికి స్వప్న దర్శనమిచ్చి ఆ మందిరానికి "శ్రీసాయి మందిర మహరాజ్" అని పేరు పెట్టమన్నారని చెప్పగా శ్రీ సాయిబాబా మందిరానికి ఆ పేరే పెట్టడం జరిగింది. ఈనాడు రెండవ శిరిడీగా ఒంగోలు మందిరం భాసిల్లటానికి మాస్టర్‌గారే ముఖ్యకారకులు. అందుకు నిదర్శనంగా శ్రీసాయినాధుడు తన ముద్దుబిడ్డడైన మాస్టర్‌గారికి మందిరంలోనే, సమాధి కట్టాలని భక్తులందరి మదిలో సంకల్పం కలిగించి, వారి ప్రక్కనే, తమ చెంతనే వుంచుకున్నారు. బాబా విగ్రహానికి నిత్యము ఎలా అభిషేకము, పూజలు

జరుగుతున్నాయో మాస్టర్‌గారి సమాధికి కూడా అలానే జరిపిస్తున్నారు. శ్రీసాయినాథుని పూర్ణమైన అనుగ్రహాన్ని మాస్టర్‌గారు పొందటానికి బాబా చెప్పిన సూక్తులను త్రికరణశుద్ధిగా పాటించడమే కారణము. శ్రీసాయిబాబా "ఎవరైతే ఎప్పుడు నా గురించే వింటూ, నా లీలలనే చింతన చేస్తూ, నన్నే స్మరిస్తూంటారో వారి కర్మ నశించి నేనే వారుగా మారిపోతారు" అన్నారు. మాస్టర్‌గారు "శ్రీసాయినాథ పూజ"లో ఉదయ ప్రార్ధనలో "నేచేయు కార్యములన్నియు నీ సేవలే అగుగాక, నా పలుకులన్నియూ నీ స్తోత్రంబులే అగుగాక, నా తలంపులన్నియు నిన్ను తలంచుటయేగాక, రూపంబులన్నియు నీ రూపములుగా గోచరించుగాక... నా దేహ కణకణమునందు నీ ప్రజ్ఞయే ప్రతిష్టితంబగుగాక, నా జీవితమంతయూ నీ పరమగుగాక" అని ప్రార్ధించడమేగాక ఆచరించి మనందరికీ ఆచార్యులయ్యారు.

శ్రీసాయిబాబా నైష్టిక బ్రహ్మచారులు కనుక వారు నిర్ధుష్టంగా ఆ ధర్మాలను పాటించారు. 5 ఇళ్ళ దగ్గర భిక్ష చేయడము, కాలికి చెప్పులు లేకుండా ఉండటము, రాత్రిపూట చావడిలోకి స్త్రీలనెవ్వరినీ రానివ్వకపోవడము, ఉపన్యాసాలు చెప్పకపోవడము, మందిరాలు కట్టించకపోవడము, శిష్యసేకరణ చేయకపోవడము ఇలాంటి ధర్మాలను పాటిస్తూ నిర్దుష్టమైన మార్గాన్ని ఆచరించారు. మనలాంటి దీనులకు వారియొక్క చర్యలుగాని, వారు మనకందించిన దివ్యబోధలకు వివరణగాని, బాబా సూక్తులకు అర్ధంగాని, వారియొక్క ప్రతిచర్య, ప్రతి కదలికలకు మనకర్ధము ఎవరు తెలుపగలరు. అందుకని శ్రీసాయినాథుడు- మాస్టర్‌గారిని కల్పవృక్షము వలె మనకందించడానికి, మాస్టర్‌గారిని గృహస్థునిగా చేశారు. అందుకనే మాస్టర్‌గారు అనేకమంది మహనీయులు చరిత్రలు వ్రాయడమే కాక, అనేక సాయిమందిరాలు నిర్మాణానికి కారకులయ్యారు. శ్రీసాయిని గురించి అనేక చోట్ల సత్సంగాలు చేయడానికి, శ్రీసాయితత్త్వ ప్రచారానికి మాస్టర్‌గారిని ఎన్నుకున్నారు. ఈనాడు మనందరికీ శ్రీ సాయి సాంప్రదాయాన్ని, గురుతత్త్వాన్ని, ఈ దత్త సంప్రదాయాన్ని మాస్టరుగారు వారి రచనలు ద్వారా, సత్సంగాల ద్వారా అందించి మనకు మార్గదర్శకులయ్యారు. ఇంతటి సాయి అనుగ్రహాన్ని పొందిన మాస్టర్‌గారికి అద్భుతమైనరీతిన శ్రీసాయిబాబా 58 సంవత్సరాలు సేవించిన ధుని నుండి అగ్నిని ప్రసాదించారు. మాస్టర్‌గారు మహాసమాధికి ముందు శిరిడీ వెళ్తూ, బాబా నా సేవకు మీరు సంప్రీతులైతే మీ ధుని నుండి అగ్ని లభించాలి లేకుంటే, నేను వ్రాసిన గ్రంధాలన్నీ ధునిలోనే వేస్తానని అనుకున్నారట. మాస్టర్‌గారి సేవకు సంప్రీతులైన సాయి వారికి అగ్నిని ప్రసాదించారు. శ్రీసాయినాధునికి వారి గురువు ఇటుకరాయిని గురుప్రసాదంగా ఇస్తే, బాబాగారు మాస్టర్‌గారి సేవకు 58 సంవత్సరాలు బాబా నిరంతరం సేవించిన ధునినుండి అగ్నిని ప్రసాదించడమే వారియొక్క అనుగ్రహాన్ని పూర్తిగా పొందారు అనటానికి నిదర్శనము.

"తల్లికి తగ్గ బిడ్డలుకండి, మీ భాండాగారాలను నింపుకొండి" అన్న సాయి సూక్తికి ప్రతీకగా మాస్టర్‌గారు బాబాయొక్క పూర్ణ అనుగ్రహాన్ని పొంది "శ్రీ సాయి మాస్టర్"గా, "సాయిబాబాకా బేటా"గా, "మహాత్ముల ముద్దుబిడ్డడు"గా మనందరి మదిలో నిలిచిపోయారు.

శ్రీసాయికి సమకాలికులైన మహాత్ములందరూ గూడ శ్రీసాయి తమ కంటే ఎంతో గొప్పవారని, కోహినూర్ వజ్రం వంటి వారని, సద్గురు సామ్రాట్ అని చెప్పడమేగాక, తమ శిష్యులను ఎంతోమందిని శ్రీసాయి చెంతకు పంపించిన వివరము 'శ్రీసాయిలీలామృతము'లో చూడవచ్చు. మాస్టర్‌గారి సమకాలికులైన మహాత్ములందరూ గూడ మాస్టర్‌గారిని ఎంతగానో కీర్తించడమే కాకుండా, తమ కంటే ఎంతో ఉన్నతమైనవారని, వారిని దర్శించిన భక్తులకు చెప్పేవారు. ఉదా॥ శ్రీ రంగన్నబాబు గారు, శ్రీ అవధూత చీరాలస్వామి, శ్రీ చివటంఅమ్మ, శ్రీ పాకలపాటి గురువుగారు ఇలా ఎందరో మహనీయులు మాస్టర్‌గారిలోని దివ్యత్వాన్ని గుర్తించారు.

మాస్టర్‌గారు మాత్రం యావజ్జీవితము సాయి సేవకుడిగానే, ఉత్తమ గురుభక్తుడిగానే జీవించారు. శ్రీసాయినాధుడు నాటిన పూజ్యశ్రీ మాస్టర్‌గారనే కల్పవృక్షము నుండి మనం నేర్చుకొని, ఆచరించవలసిన జీవిత విధానమును మాస్టర్‌గారి ద్వారా మనకు చూపించారు బాబా. ఒక భక్తురాలు మాస్టర్‌గారికి ఉత్తరం వ్రాస్తూ మిమ్మల్ని గురువుగా స్వీకరిస్తానని అడిగితే మాస్టర్‌గారు దానికి సమాధానంగా "బాబా మిఠాయిలాంటి వాడు – నేను మిఠాయి పొట్లంలోని కాగితంలాంటివాడిని, కాగితాన్ని విలువ ఏముంటుంది, మిఠాయి తిన్న తరువాత పారేస్తాము. అలాగే నా దేహానికి ఏదైనా దివ్యత్వమున్నదంటే అది కేవలం శ్రీసాయినాధుని అనుగ్రహమే. కనుక నీవున్నచోటే సాయి సత్సంగాలు, పారాయణ, శ్రీసాయిని గురించి వారి మహిమల గురించి ఇతరులకు చెప్పడమే నాకిష్టం. నేను గూడ శ్రీసాయిని గురించే కదా అందరికి చెప్పేది. నీవు అలా చేయడమే ఉత్తమం. కనుక నీవు ఒంగోలుకు వచ్చి సేవచేయడము కంటే, సాయిని గురించిన దివ్యత్వమును ప్రచారం చేయడమే నీకు శ్రేయస్కరం అంటూ మాస్టర్‌గారు ఆమెకు జవాబు వ్రాసారు. అంతేగాని తను గురువునని చాటుకోలేదు.

మాస్టర్‌గారి వలె మనము కూడా ఉత్తమ గురు సేవకులుగా జీవించాలంటే, వారు ఆచరించి చూపిన మహాత్ముల చరిత్ర పారాయణ, సత్సంగము, మహాత్ములయొక్క దర్శనము చేసుకొనడమే మనకు శ్రేయస్కరమని, బాబా మాస్టర్‌గారి ద్వారా మనకు తెలిపారు. బాబా చెప్పిన మార్గమునే మాస్టర్‌గారు ఆచరించడము, మనము కూడా అలాగే ఉండాలనే మాస్టర్‌గారు "శ్రీసాయి సన్నిధి"లో గురువులమవుదామన్న గుబులు మనకు కలుగకుండుగాక అని మనల్ని హెచ్చరించారు గూడ. తాము ఆచరించి, మనకు మార్గ దర్శకులుగా నిలచిన ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టారుగారు చూపిన మార్గంలో పయనం చేయటమే, వారికి మనమిచ్చే దక్షిణ కావాలి.

(ఏప్రిల్ 12వ తేదీ బుధవారము పూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారి ఆరాధనోత్సవము సందర్భముగా సమర్పణ)

రచన : **శ్రీ వి.హరిహరనాద్**, ఒంగోలు






# శ్రీ గురు చరిత్రామృతము

రచన : వి.వి. పూర్ణచంద్రరావు

"కాలం కర్పూరం లాగా హరించుకుపోతున్నది నిముషాలు, గంటలు, రోజులు, వారాలు, పక్షాలు, ఆయనాలు, సంవత్సరాలు, దశాబ్దాలు, శతాబ్దాలుగా కాలం కర్పూరంలా హరించుకుపోతున్నది తస్మాత్ జాగ్రత్త జాగ్రత్త" అని హెచ్చరించారు జగద్గురువు ఆదిశంకరాచార్యులు. "నీవు వేసే ప్రతి అడుగు మృత్యువువైపు సాగుతున్నది" అని బోధించారు శ్రీ గౌతమబుద్ధుడు. "సద్గురువును తెలుసుకోవాలి లేకుంటే మానవజన్మకు ఎందుకొచ్చినట్లు? నీ అంతిమయాత్రకు సిద్ధం అవ్వటానికా" (పిడకలు ఏరుకోవటానికా) అని అన్నారు శ్రీ శిరిడీసాయినాధుడు. "సద్గురువు ధ్యాసలేకుండా గడిపిన ప్రతి క్షణము మృత్యువును పెనవేసుకొనే త్రాళ్ళు" అని తెలియజేశారు ఆచార్య శ్రీ ఎక్కిరాలభరద్వాజగారు. ఎన్నో జన్మల తరువాత గాని ఉత్కృష్టమైన, ఉన్నతమైన మానవ జన్మ లభించదు. అన్ని జన్మలలోకి ఉత్తమమైనది మానవ జన్మ. దేవతలు కూడ ఎదురు చూసే జన్మ మానవజన్మ. పుణ్యం చేస్తే స్వర్గానికి, పాపం చేస్తే నరకానికి వెళ్ళి, అవి క్షయం కాగానే అప్పటి సంస్కారమును అనుసరించి అనేక రూపాలలో జన్మించటము జరుగుతుంది. ఒక్క మానవజన్మ ద్వారానే, మరల జన్మమెత్తకుండా ప్రయత్నించి, మోక్షార్హత పొందటానికి అవకాశం ఉంది. అందుకే, మానవజన్మ మోక్షానికి ముఖద్వారం లాంటిది. అటువంటి జన్మ లభించిన తరువాత దాని సార్ధకతకై ప్రత్నించకుండా, జీవితం అనుభవించటానికే అంటూ సుఖసంతోషాలకై తాపత్రయంతో ప్రాకులాడుతూ, క్షణ క్షణమూ కోరికల అలల తాకిడితో సంసార సముద్రములో మునిగి తేలుతూ, చివరకి వ్యర్ధ పదార్ధాలుగా విసరివేయబడే విధముగా జీవించేటట్లయితే, ఎన్నోవేల జన్మల తరువాత లభించిన మానవ జన్మను పొంది ఉపయోగమేముంది? బ్రతకటమే ప్రధానమయ్యేటట్లయితే పశుపక్షాదులు కూడ జీవిస్తున్నాయి, మనుషులకున్న బాధలు ఏవి వాటికి లేవు. పుడుతున్నాయి, గూడుని నిర్మించుకుంటున్నాయి, ఆహారం సంపాదించుకుంటున్నాయి, సంసారము సాగించి, పిల్లలను కని, పోషణచేస్తూ జీవిస్తున్నాయి. చదువు లేదని, ఉద్యోగం రాలేదని, పెళ్ళి అవ్వలేదని, పిల్లలు పుట్టలేదని, వారు సక్రమమైన మార్గంలో లేరని, ఉన్నా అనుకున్న విధంగా ఎదగలేదని, ఎదిగి దూరం ఎగిరిపోయారని, ఒంటరి అయ్యామని నిరంతరం చింతిస్తూ మరణించే బాధలు ఏవి వాటికి లేవు. అవి ఉన్నదంతా లౌకిక విషయాలపట్ల బంధం పెనవేసుకున్న మనస్సున్న మనిషికి మాత్రమే, మనస్సును నియంత్రించి, సద్గురువు చూపిన మార్గంలో పయనం చేయటమే మనిషి ప్రథమ, ప్రధాన కర్తవ్యం. ప్రశాంతమైన మనస్సును స్త్రీ (కోరికల) పరంచేస్తే చెదిరిపోతుంది, చెదిరిన మనస్సుని భగవంతుని (గురువు) పరంచేస్తే ప్రశాంతత లభిస్తుంది. "కావాలనే కోరిక విడిచి సర్వగతుడైన భగవంతుని మీద మనస్సు నిలుపు గమ్యం చేరుతావని" అన్న సాయినాధుని బోధలోని భావం అదే. తన లాగానే భౌతికదేహం ఇచ్చి పోషిస్తూ, వెంటనుండి గమ్యం చేర్చే సద్గురువు సాన్నిధ్యం పొంది, జన్మసార్ధకత చేసుకోవటం ద్వారా మనిషి, మహనీయుడై, మహాత్ముడై, ఆదర్శుడై ధృవతారగా నిలుస్తాడు. ఆదిశగా అడుగులు వేయించటానికే త్రిమూర్త్యాత్మకుడైన దత్తాత్రేయుడు భువిపై గురువుగా అవతరించటములోని పరమార్ధం. సకల జీవుల ఉద్ధరణయే శ్రీ దత్తాత్రేయుని అవతార లక్ష్యం, లక్షణమును. సాటిలేని మానవజన్మ సార్ధకత చేసుకోమనే జగద్గురువు బోధిస్తుంది. అటువంటప్పుడు జగత్తును ఉద్ధరించటానికి అవతరించిన దత్తావతారుడైన శ్రీ నృసింహ సరస్వతి (శ్రీగురుడు) జీవన విధానము ఇంకెంత ఆదర్శప్రాయముగా ఉండాలి? ఆ విషయమే తెలియచేస్తుంది అంబిక, నమహరిల సంవాదము. తన కుమారుడైన నరహరిలో అంబిక "నాయనా నీవు సామాన్య మానవుడిగా జీవిస్తూ, శాస్త్రవాక్యము ననుసరించి సమాజానికి ఆదర్శప్రాయమైన రీతిలో జీవించాలి కదా! గత జన్మలో శ్రీపాద శ్రీవల్లభులు నాకు వరమిచ్చిన కారణముగా ఈ జన్మలో మాకు బిడ్డగా నీవు జన్మించినా, శాస్త్ర వాక్యాలను అనుసరించి 12 సంవత్సరాలు బ్రహ్మచర్యం అవలంభించి, గృహస్థువై బిడ్డలు కలిగాక వారు ప్రయోజకులైన తరువాత వానప్రస్థాశ్రమము స్వీకరించి, అటుపిమ్మట భార్య అనుమతి తీసుకొని, భార్య జీవించి లేకుంటే బిడ్డల అనుమతి తీసుకొని సన్యసించాలి కదా! మరి అటువంటప్పుడు ధర్మగోప్తవు, ధర్మ రక్షకుడవు అయిన నీవే శాస్త్రాన్ని అనుసరించక ఉపనయనము అయిన మరుక్షణం బ్రహ్మచర్యాశ్రమము నుండే సన్యాసదీక్ష వహిస్తాననుట తగునా! ఈ విధముగా ప్రవర్తిస్తే ధర్మగ్లాని కలుగదా! సంపూర్ణమైన జీవితాన్ని అనుభవించకుండా క్షణికావేశములో సన్యాసము స్వీకరిస్తే శారీరక, మానసిక వాసనలు క్షయం అవ్వని కారణంగా మానవులు పతితులై ఉభయ భ్రష్టత్వం పొందుతారని కదా శాస్త్రాలు హెచ్చరిస్తున్నాయి, అటువంటప్పుడు లోకోద్ధరణకై అవతరించి, ఆదర్శప్రాయుడిగా నిలవవలసిన నీవే ఇట్లా ప్రవర్తించటము తగునా! పరమేశ్వరుని అనుగ్రహముతో చాలా కాలానికి జన్మించిన నీవు, ఉపనయన సమయములో మొట్టమొదటిసారిగా మాట్లాడిన నీవు, మా ముద్దుముచ్చట్లు తీర్చకుండానే సన్యాసదీక్షకు అనుమతి అడగటము భావ్యమా!" అని

ప్రేమతో అనునయముగా అశ్రునయనాలతో అడుగుతున్న తల్లిని చూసి నరహరి (శ్రీగురుడు), ప్రేమతో తల్లి నుదుటిని తన చిన్నారి చేతితో స్పృశించి, చిరునవ్వుతో, అలనాడు మహావిష్ణు స్వరూపమైన బాల కపిలుడు తల్లికి జ్ఞానోపదేశము చేసిన రీతిన, త్రిమూర్త్యాత్మకుడు, శ్రీ దత్తావతారుడైన శ్రీ నరహరి తల్లికి తత్వం ఎరుక పరచటం ప్రారంభించాడు. "అమ్మా! ఈ జీవితాలు గాలివాటు బ్రతుకులు, శరీరములో వాయువు ఉన్నంత వరకే వాటి ఆయస్సు, వైభవముగా కనిపించే ఈ భౌతిక శరీరము అశాశ్వతమైనది. ఈ సృష్టిలో జన్మించింది ప్రతీదీ మరణించవలసిందే, పుట్టిన మరుక్షణం నుంచి మృత్యుదేవత వెంటనుంటూనే ఉంటుంది, సమయము రాగానే తన కార్యక్రమాన్ని అది నెరవేరుస్తుంది. బాలురకైనా, యువకులకైనా, వృద్ధులకైనా పాంచభౌతికమైన ఈ శరీరము ఎప్పుడు ఈ పంచభూతాలతో కలిసిపోతుందో తెలియదు. అప్పు ఇచ్చినవాడు తన సొమ్ము రాబట్టుకుంటూ గడువు ఎప్పుడు తీరుతుందా అని ఎదురుచూసినట్లు, ధర్మ వర్తనుడై యముడు మానవుల జీవితకాలం ముగిసిన వెంటనే, తను కార్యోన్ముఖుడు అవుతాడు. కర్మననుసరించి గత జన్మ రుణాన్ని తీర్చటానికి జన్మించి, అది తీరిన మరుక్షణం జన్మముగియవలసిందే. ఆరీతిలో, నిరంతరం మృత్యుదేవత వెంటనుండే జీవితకాల రుణాన్ని లెక్కించి అది తీరగానే మన శరీరాన్ని ఎగరగొట్టుకుపోతుంది. ఈ శరీరము, భార్య, పిల్లలు, గృహము, వస్తువులు, ధనము చివరకు అనుభవించే ఈ జీవితము అశాశ్వతమని మరచి జీవించేవారు పశువులతో సమానము. కనుక మానవులుగా జన్మించిన వారు ధర్మాచరణ చేయటము ఒక్కటే కర్తవ్యం. అట్లు ప్రవర్తించనివారు జీవించినా మృతులతో సమానము. అట్లు కాకుండా జీవన్ముక్తులైనవారు, మృత్యుంజయులైనవారు నీవు చెప్పినట్లు సావకాశముగా జీవించటానికి ప్రయత్నించవచ్చు. కాని మానవులు కొద్ది నీరు మాత్రమే ఉన్న ఒకచిన్న సరస్సులోని చేపలలాంటివారు. సరస్సులోని ఆకొద్దిపాటి నీరు ఇంకిపోయేంత వరకే ఈ సంసారములో వారి ఈదులాట, జలం ఆవిరి అయిన మరుక్షణం మృతజీవిగా మారక తప్పదు.

ఈ కలియుగములో మానవుల అల్పాయుష్కులు, నూరేండ్ల జీవితమే దుర్లభప్రాయమవుతున్నది. అందులో సగం జీవితం నిద్రలోనూ, బాల్యావస్థలోను గడచిపోగా, మరికొంత పరాధీనతలో గడపటము జరుగుతున్నది. ఆ సమయములో లభించే సంపద క్షణకాలము ఉండి క్షయమైపోతుంది. కాలచక్రం గర్భంలోని పిండములను, శిశువులను, బాలురను, యువకులను, విజ్ఞావంతులను, సర్వజీవులను చివరకు దేవతలను కూడ తన గర్భంలో కలిపేసుకుంటుంది. ఈ కొద్దిపాటి సమయములో దేనిమీదయినా మమకారము పెట్టుకోవటం, ఆత్మవంచనతో దుఃఖాన్ని కొనితెచ్చుకోవటమే అవుతుంది. బయట చర్మము, లోపల మాంసము, ఎముకలు, వివిధ ధాతువులు, రక్తముతో కలసిన ఈ శరీరము నీటిమీద బుడగలాంటిది. ఏ క్షణము ఆవిరి అయిపోతుందో తెలియదు, జడరూపమైన ఈ శరీరము అశాశ్వతమైనది, ఆత్మ ఒక్కటే శాశ్వతమైనది, సుఖదుఃఖాలు అనుభవించేది మనస్సు, దానితో కూడిన ఈ శరీరము మాత్రమే. ఆత్మ దేనికి అంటనిది, సర్వ వ్యాపకమైనది. శరీరము, ఆత్మ ఒక్కటే అని భావించటము అజ్ఞానము. కేవలము సద్గురువు కటాక్షము వల్లనే మానవుడీ విషయము గ్రహించి, ఆ మాయను అతిక్రమించగలడు. సర్వోత్తమమైన మానవ జన్మ లభించిన తరువాత కూడా ఆత్మ శ్రేయస్సుకై పాటుపడని వాడే నిజమైన ఆత్మ వంచకుడు, ఆత్మ ఘాతకుడు, బ్రహ్మఘాతకుడు కూడ. అటువంటి వానికి లభించిన మానవజన్మ పూర్తిగా వ్యర్థమైపోతుంది. పూర్వపుణ్యం వలన మానవజన్మ లభించిన సామాన్యులమైన వారిపట్లే, విషయము ఇంత వాస్తవము అయితే, కారణజన్ముడనైన నా జీవన విధానము ఎలా ఉండాలి? అందుకు నా కర్తవ్యం ఏమిటి?

"మానవ జీవితం లభించింది, సుఖ సంతోషాలు అనుభవించటానికే అంటూ, విషయ వాసనలోలురైన వారికి, నీవు చెప్పినట్లు బ్రహ్మచర్యం, గృహస్థాశ్రమము, వానప్రస్థాశ్రమము, అటుపిమ్మట సన్యాసాశ్రమము తగియున్నది. అందులో మునకలేస్తున్న వారిని కాపాడి, ఒడ్డుకు చేర్చటానికి అవతరించిన నన్ను, మానవుల విషయవాసనలతో గూడిన జీవితం అనుభవించమని చెప్పటము భావ్యమా! ధీమంతుడనైన నాకు బ్రహ్మచర్యం నుండి సన్యాసము స్వీకరించటము ద్వారా, జీవితంలో ఎటువంటి విఘ్నాలు నాదరి రాజాలవు, కనుక సన్యాసదీక్ష స్వీకరించటానికి అనుజ్ఞనివ్వు. సన్యాసినైన నన్ను ధ్యానించటము ద్వారా నీవు కూడ ఈ సంసార సాగరాన్ని అలవోకగా దాటగలవు. నీవు నన్నే ధ్యానించు" అంటూ అలనాడు బాలకృష్ణుడు యశోదకు తన దివ్యరూపాన్ని చూపినట్లు, తన యోగదృష్టి తన తల్లిపై సారించి, తన దివ్యమంగళ స్వరూపాన్ని తల్లికి దర్శింపచేశాడు శ్రీ నరహరి. ఆదివ్య దర్శనంతో పారవశ్యం చెందిన అంబిక తన కుమారునితో " స్వామీ! నీవు అయోనిజుడవు, ఈ బ్రహ్మాండాలన్నీ నీలోనే నిండిఉన్నాయి. నీ గుణ రూపాలు సర్వం బ్రహ్మకు కూడ తెలియరానివి, అటువంటిది, నీకు జన్మనిచ్చిన కారణంగా సర్వం నాకు తెలుసు అని అనుకోవటం ఎంతటి అజ్ఞానమో తెలిసింది. మాయామోహిత మానవ స్త్రీ అయిన నాకు, నీ అవతార లక్ష్యం, నీ గుణరూపాలు నాకెలా తెలుస్తాయి, ఇప్పుడు నాకు కలిగిన ఈ కొద్దిపాటి జ్ఞానమైనా యోగదృష్టి, కృపాకటాక్ష వీక్షణాలతో నీవు అనుగ్రహించినదే, నీవు సత్య సంకల్పుడవు, సత్య ప్రవర్తనుడవు, నీ సంకల్పానికి, అవతార కార్యక్రమానికి నేను ఇక అడ్డు చెప్పను, నిరోధించను. "లోకకల్యాణార్థమై అవతరించిన నిన్ను సామాన్యమైన బాలుడవని తలచి, నాఇంటనే కట్టిపెట్టుకోవటం తగదని తెలిసింది. నీ యోగదృష్టితో నాకు గోచరింపచేసిన నీ దివ్యమంగళ స్వరూపం నామనస్సులో స్థిరముగా ఉండేటట్లు అనుగ్రహించు" అని తల్లి వేడిన కామ్యమునకు సంతసించి, అనుగ్రహించిన నరహరితో తల్లి "తండ్రీ నాదొక చిన్న కోరిక, నాకింకా పుత్రులు జన్మిస్తారని నీ వన్నావు, కనుక మరొక బిడ్డ మాకు జన్మించి అతనిలో నిన్ను చూసుకునేంత వరకయినా నీవు ఇక్కడే ఉండు, అప్పటివరకు నీవు సన్యసించటానికి నేను అనుమతించను. ఒకవేళ నామాట కాదని నీవు వెడలిపోతే, నాశరీరం నుండి నా ప్రాణం కూడ వెడలిపోతుంది. నిన్ను విడిచి నేను బ్రతకలేను.మరణమే నాకు శరణ్యం" అని ప్రార్థిస్తున్న తల్లిని చూసి చిరునవ్వుతో బదులివ్వడం ప్రారంభించాడు శ్రీ నరహరి.


శ్రీ దత్తావతారుడైన శ్రీ నరహరికి జన్మనిచ్చి, గత జన్మ రుణానుబంధాన్ని ఎరుకపరచే విధముగా శ్రీ నరహరి దివ్య దర్శనాన్ని ప్రసాదించిన తరువాత కూడ, సామాన్య స్త్రీ వలె అంబిక కోరిక కోరటములోని భావము, అందుకు శ్రీ నరహరి ప్రతిచర్యలలోని అంతరార్థము వచ్చే సంచికలో ప్రస్తావించుకుందాము.

# జిజ్ఞాస

**అనేక సందర్భాలలో భక్తులు అడిగిన ప్రశ్నలకు భగవాన్ రమణమహర్షి ఇచ్చిన వివరణను ఏప్రిల్ 14వ తేదిన వారి ఆరాధనోత్సవ సందర్భంగా జిజ్ఞాస ద్వారా మీకందిస్తున్నాము. - సంపాదకుడు**

**భక్తుడు : కర్మకూ, అకర్మకూ వ్యత్యాసమేమిటి?**

**భగవాన్ :** అహంకారం వున్నంతవరకూ చేసేది కర్మ. అది పోయిన తరువాత చేసేది అకర్మ.



**భక్తుడు : ఆధ్యాత్మికాభివృద్ధికి సర్వసంగపరిత్యాగము అవసరమా?**

**భగవాన్ :** అహంకారాన్ని త్యజించడమే అసలైన శిసలైన త్యాగం.

**భక్తుడు : ఆనందం యొక్క స్వభావమేమిటి?**

**భగవాన్ :** ఆనందం బాహ్యంగా, అనగా, సిరిసంపదలలో వున్నదనుకుంటే, ఆ సిరి సంపదల వృద్ధితోపాటు ఆనందం పెరగాలి. వాటి వ్యయంతో పాటు తరగాలి. అవి పూర్తిగా క్షీణించిపోతే ఆనందం కూడా పూర్తిగా క్షీణించిపోవాలి. కాని, మానవుని యొక్క అనుభవం ఏమిటి? గాఢ నిద్రలో వున్నప్పుడు తనకు సిరిసంపదల ధ్యాస, చివరికి దేహధ్యాస కూడా లేదు. అప్పుడతనికి ఆనందం లేదా? వుంది. అందుకనే, ప్రతివాడూ గాఢంగా నిద్రపోవాలని చూస్తాడు ఆ గాఢ నిద్రలోని హాయిని అనుభవించడానికి. అందుచేత పర్యవసాన మేమిటంటే – ఆనందం బాహ్యంగా లేదు. నీలోనే వుంది. అదే ఆత్మ. సచ్చిదానందసాగరం.

**భక్తుడు : పరమేశ్వరుడికి ప్రియమైనది?**

**భగవాన్ :** నీ విధిని నీవు సక్రమంగా నిర్వర్తించడం.

**భక్తుడు : జ్ఞాని కర్మకలాపంలో వున్నప్పుడు కూడా ఆత్మానుభూతిని పొందుతూంటాడా?**

**భగవాన్ :** తప్పకుండాను. ఆడవాళ్ళు నెత్తిమీద నీళ్ళకుండలను పెట్టుకుని కబుర్లు చెప్పుకుంటూ నడుస్తారు. అయినా వాళ్ళ దృష్టి ఎప్పుడూ కుండల మీదే వుంటుంది. అలాగే జ్ఞాని కూడా ఎటువంటి కర్మకలాపంలో వున్నా ఆత్మను విడిచిపెట్టి వుండడు. కాబట్టి ఆత్మానుభూతిని పొందుతూనే వుంటాడు.

**భక్తుడు : జ్ఞానానికి సరైన నిర్వచనమేమిటి?**

**భగవాన్ :** విద్యకూ, అవిద్యకూ ఆవలిది జ్ఞానం. అది అనుభవైకవేద్యం మాత్రమే.

**భక్తుడు : మాయ అంటే ఏమిటి? ఆ మాయను అతిక్రమించేదెలా?**

**భగవాన్ :** మనస్సే మాయ. మనస్సు ఉన్నంత వరకు ద్వంద్వం వుంటుంది. ద్వంద్వం వున్నంత వరకు దుఃఖం వుంటుంది. మాయను అతిక్రమించాలంటే మనస్సు చావాలి. అప్పుడు ఆత్మానందం వెల్లివిరుస్తుంది.

**భక్తుడు : మనస్సుకీ, మెదడుకీ తేడా ఏమిటి?**

**భగవాన్ :** మెదడుకి శక్తి నిచ్చేది మనస్సే. మనోనాశనంతో మెదడు యిక పని చెయ్యదని భయపడనక్కరలేదు. అప్పుడు ఆత్మే చెయ్యవలసిన పనులన్నిటినీ స్వయంగా చేసుకుపోతుంది. మళ్ళీ ఆత్మ ఏమి చేసినా చెయ్యనిదే. అదే గీతలో చెప్పిన కర్మలో అకర్మ.

**భక్తుడు : మంత్రజపం మంచిదేనా?**

**భగవాన్ :** మంత్రం జపించగా జపించగా యితర ఆలోచనలేవీ బుర్రలోకి రావు. మంత్రం మీదే మనస్సు నిలుస్తుంది. ఆ మంత్రం కూడా మరికొన్నాళ్ళకు స్వరూపానుభవానికి దారితీస్తుంది. అదే ఆత్మ.

**భక్తుడు : నేను చాలా గ్రంథాలు చదివాను అయినా నా మనస్సు ఆత్మాయత్తం కావడం లేదు. ఎందుచేత?**

**భగవాన్ :** ఆత్మనీలో వుందిగాని, గ్రంథాల్లో లేకపోవడం చేత, గ్రంథాలు నువ్వు ఏమి చెయ్యాలో చెప్పి పూరుకుంటాయి. అంతటితో వాటి బాధ్యత తీరిపోతుంది. ఆచరణ చేయాల్సింది నీవే.

**భక్తుడు : "స్వామీ, గురువు సన్నిధిలో జపతపాదులు చేసిన వారికి మంచి ఫలితం కలుగునంటారు సరే, దురభ్యాసాలతో ఉన్నవారి మాటేమిటి?"**

**భగవాన్ :** "సత్కార్యాచరణకు ఫలితం ఉన్నప్పుడు, దుష్కార్యాచరణకు ఫలితం ఎందుకు లేదు? కాశీలో గోదానం చేస్తే ఎంత పుణ్యమో, గోహత్య కంత పాపం చెప్పలేదా యేమి? పవిత్ర స్థలాల్లో గోరంత పుణ్యం చేస్తే, కొండంత అవుతుందన్నప్పుడు, పాపం మాత్రం ఎందుకు కాదు? నేను చేస్తున్నాననే భావం ఉన్నంత కాలం దేని కది అనుభవించవలసిందే"

**భక్తుడు : "స్వామీ, లోకమంతా ఈశ్వర చిద్విలాసమే. అంతా బ్రహ్మమయమేనని అంటారు గదా? దుర్గుణాలూ, దురభ్యాసాలూ పోగొట్టుకోవాలనటం ఎందుకు?"**

**భగవాన్ :** "ఎందుకా? చెపుతా విను. శరీరం ఉన్నది. దాని కెక్కడో ఒక వ్రణం పుడుతుందనుకో. అదీ శరీరంలో ఒక భాగమే గదా అని ఊరుకుంటే బాధ కలిగిస్తుంది. సాధారణ చికిత్సకు పోదనుకో. డాక్టరు వచ్చి, కత్తితో ఆ భాగం కోసి, చెడు రక్తం తీసివేసి, మంచిరక్తానికి రక్షణగా కట్టుకట్టటం లేదా? అట్లాగే ఇదీను. ఆ వ్రణం కోయకుండా వదిలితే లోపలంతా కుళ్ళుతుంది. కోసిన వెనుక కట్టు కట్టకుంటే చీము పడుతుంది. మానవుని నడవడికలోనూ అంతే. దుర్గుణాలూ, దురభ్యాసాలూ వ్రణం వంటివి. తోసివేయకుంటే అధఃపతితుడౌతాడు. ఏ వ్యాధికి ఆ చికిత్సే చేయాలి".

# సాయి అంకిత భక్తుడు శ్రీ శివనేశన్ స్వామి

శ్రీ శిరిడీసాయిబాబా దేహానంతరము యితర ప్రాంతము నుండి వచ్చి శిరిడీలోనే ఉండి తన జీవితమును సాయిసేవలో పూర్తిగా గడిపి జన్మను తాను సార్ధకత చేసుకొనుటయే కాక, ఎందరికో సాయిభక్తి కలిగించిన సాయి అంకిత భక్తులు వీరు.

తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరు జిల్లా రత్నషేగపల్లీలో శ్రీకాళప్పనాయకర్ ముత్తయ్య, శ్రీమతి అమేరులకు చివరి సంతానముగా 1927 సం॥ ఏప్రిల్ నెల 12వ తేదీ శ్రీరామనవమి రోజు పూజ్యశ్రీ శివనేశన్‌స్వామి జన్మించిరి. కారణజన్ములైన వీరు పుట్టుకతోనే నోటి యందు రెండుపళ్ళు, తలపై బ్రహ్మజ్ఞానమునకు చిహ్నమైన పిలకతో ఉండిరి. వీరి కుటుంబములోని వారందరూ శివభక్తులగుటచే స్వామీజీకి శివనేశన్ అని నామకరణ చేసినారు.



చిన్నతనములో వీరు పడుకునప్పుడు ఒక త్రాచుపాము పడగ విప్పి వారి శిరస్సుపై పడగ పట్టినది. శ్రీ శివానంద స్వామీజీ, వారి దైవభక్తిని గమనించి భారత భాగవతములను బోధించిరి. పేదరికం వలన చదువుసాగక చిన్నతనంలోనే అనేక కష్టాలుపడి చిన్న చిన్న పనులు చేసి తల్లిని పోషించుచుండిరి. తల్లి మరణముతో ఎవరికి చెప్పక 15వ సం॥ వయస్సులో బొంబాయి నగరము చేరిరి. అక్కడ ఒక తమిళ ముసల్మాన్ దగ్గర ఆశ్రయము పొంది, ఉద్యోగ ప్రయత్నంలో అనేక రోజులు ఉపవాసము ఉండెడివారు. ఎన్నో కష్టాలకు ఓర్చుకొని రాత్రిళ్ళు సముద్రపు ఒడ్డున ధ్యానము చేయుచుండెడివారు.

ఇలాటి సమయంలో వారికి వారి గురువు గారైన శ్రీముత్తయ్యతో పరిచయము ఏర్పడినది. వారు మనస్సును శుభ్రముగా ఏ మలినము లేకుండా స్వాదీనములో ఉంచుకొని దైవధ్యానం చేయడం ఒక్కటే ధ్యానానికి మార్గమని బోధించిరి. దినమంతా పనిచేసి, గురువుగారి సేవలో ఉండీ, తీరిక సమయంలో భారత, భాగవత, రామాయణ గ్రంథాలను పఠించి, సందేహాలను గురువుగారి నడిగి తీర్చుకొనేవారు. ఒకసారి కాలినడకన బొంబాయి నుండి గణేశపురికి వెళ్ళి నిత్యానందస్వామిని దర్శించుకున్నారు. స్వప్నములోని ఫకీరు వేషధారి అయిన ఒక సాధువు దర్శనం "శిరిడీకిరా" అన్న పిలుపు మేరకు , తన గురువుగారి అనుమతి పొంది, చేతిలో చిల్లిగవ్వ లేనందున రైలు పట్టాల వెంబడి నడచుకుంటూ మార్గములో ధబోళ్కరు, చందోర్కరు గృహములు చూచి నాసిక్ చేరారు. తన భక్తుని రాకకు తానే ఏర్పాట్లు ఎలా చేసారో సాయిబాబా జీవిత చరిత్రలో చూడవచ్చు. అలానే స్వామీజీ విషయంలో కూడ బాబా వారికి దారిలో ముగ్గురు సాధువులతో పరిచయం, మరియు రాత్రి పూట పోలీసులు వారిని జీపులో ఎక్కించుకొని స్టేషన్ దగ్గర దింపడం, మరియు ఎవరో తెలియని వారు వీరికి టీలు, బిస్కెట్లు ఇచ్చుట జరిగినది. 1953లో తన 26వ ఏట శ్రీశివనేశన్ స్వామి పవిత్రమైన సాయిపాద స్పర్శతో పునీతమైన శిరిడీ చేరిరి. అప్పటినుండి 1996 వరకు 43 సం॥లు స్వామి సాయిసేవలో తన జీవితము గడిపిరి.


ప్రతిరోజు స్నానం చేసి నాలుగు గంటల వరకు ధ్యానం చేసి, ద్వారకామాయి తెరిచే సమయానికి లెండిబాగ్‌లోని బావి నుండి నీరు తెచ్చి ద్వారకామాయి శుభ్రము చేసి, బాబా పటములకు గంధము, కుంకుమ బొట్లు పెట్టి అలంకరించేవారు. ద్వారకామాయిలో దీపాలు శుభ్రము చేసి వెలిగించేవారు. ఇలా నిస్వార్ధసేవ చేయుచున్న స్వామిజీని గుర్తించి, సాయి సంస్థాన్‌వారు చావడి బాధ్యతను ఆయనకు అప్పగించారు. వారు ప్రతి గురువారం చావడి తెరిచి శుభ్రము చేసి, ఎంతో అందముగా అలంకరించేవారు. చావడిలో సంకీర్తన చేయటంతో స్వామిజీని "చావడి బాబా' అని పిలిచేవారు. వారు చాలాసంవత్సరాలు మొలకు ఒక తుండు మాత్రమే కట్టుకునే వారు. సమాధి మందిరములో శ్రీ సాయిబాబాకు నివేదించిన భోజన ప్రసాదాన్ని సంస్థానము వారు స్వామిజీకి ఇచ్చేవారు. ద్వారకామాయిలో పల్లకి ప్రక్కన గల గదిలో ఉండటానికి వసతి కల్పించిరి. ప్రసాదం పంపే కవర్లపై చిరునామాలు వ్రాసే పని చేయుచున్నందుకు నెలకు రూ. 15/-లు ఇచ్చేవారు. ఇలా శిరిడీ పిలిపించుకొని తన సేవ చేయించుకుంటూ స్వామీజీకి కావలసిన అన్ని ఏర్పాట్లు బాబాయే చేసారు.

శిరిడీ దర్శించే అనేకమందికి అన్ని సదుపాయాలు వీరు కలిగించేవారు. ఊది దివ్యౌషధమని, శ్రీసాయిబాబాపై భారమువేసి ఊదిని సేవిస్తే ఎటువంటి అనారోగ్యమైన పూర్తిగా తగ్గి ఆరోగ్యం పొందుతారు అని చెప్పేవారు. బాబా తన వాక్కు స్వామికి వినిపించటమే కాదు శ్రీశివనేశన్ స్వామి రూపములో భక్తులను ఆదుకొనుచుండిరి. ఎందరో భక్తులకు వారి రోగములకు సరిపడు మందును బాబా స్వామి ద్వారా ప్రసాదించుచుండిరి. ఎన్ని లీలలు జరిగినా స్వామీజీ తాను "సాయిసేవక్" సాయిసేవకుడనని మాత్రమే చెప్పుకొనేవారు. 1980 నుండి శిరిడీ దర్శించు ఆంధ్రులు ఎక్కువగుటలో శ్రీ ఎక్కిరాల భరద్వాజ మొదలగు పెద్దలే గాక అనేక మంది ఆంధ్రులు శ్రీ శివనేశన్ స్వామిని దర్శించి వారి ఆశీస్సులు పొందేవారు. తమని దర్శించ వచ్చిన వారికి, స్వామిజీ వారి సమస్యలకు మార్గములు, ఆధ్యాత్మిక సాధనలు, సాయిబాబాను ఆశ్రయించు మార్గములు, బోధించు వారు. తనవద్దకు వచ్చిన వారికి బాబాప్రసాదమో, తీర్థమో, ఫలమో లేక సాయిచిత్ర పటమో ఏదో ఒకటి ఇచ్చి పంపేవారు.



1953లో శిరిడీ చేరి 43 సంవత్సరములు నిస్వార్ధముగా శ్రీ సాయిబాబా సేవలో జీవించిన శ్రీ శివనేశన్ స్వామివారు 1996 ఫిబ్రవరి 12వ తేది ఉదయము మాఘ బహుళ సప్తమీ సోమవారము తమ తుది శ్వాసను వదిలి శ్రీ సాయినాథునిలో ఐక్యమైరి. వీరి సమాధి పింపన్‌వాడి రోడ్డులో, ప్రసాదాలయమునుంచి 2.5 కిలోమీటర్ల దూరములో వున్నది.

(ఏప్రిల్ 12వ తేదీ శ్రీ శివనేశన్‌స్వామి జన్మదిన సందర్భముగా సమర్పణ)

సేకరణ : **'సత్యేంద్ర'**




# ఒక్క క్షణం !

బుద్ధభగవాన్ శిష్యుడొకనాడు తన గురుదేవుని, ప్రభూ, చక్రవర్తికి జన్మించిన మీరు, రాజప్రసాదాలలో భోగభాగ్యాల ననుభవిస్తూండవలసిన మీరు, అంతఃపుర కాంతలతో కేళీవిలాసాలలో తేలుతుండవలసిన మీరు, బంగారు పల్లకీలో పయనిస్తూండవలసిన మీరు, యిలా ఎండనక, కొండనక, వాననక, వరదనక, కాలినడకన రాళ్ళమీద, రప్పలమీద నడుస్తూ ఎందుకు కష్టపడతారు?" అని అడిగేడు. అందుకు బుద్ధభగవాన్ "సోదరమానవులకు నేను చూసిన వెలుగును చూపించాలనీ, నేను సంపాదించిన జ్ఞానాన్ని పంచాలని ఇష్టంగా ఆపని చేస్తున్నా"నని బదులిచ్చారు. అప్పుడు శిష్యుడు "ప్రభూ, మీరు సాక్షాత్ పరమేశ్వరులని నాకు తెలుసును. కేవలం మా మీద కరుణచేతనే దేహధారియై విచ్చేశారని కూడా తెలుసు. అయితే, మీరిలా కష్టపడుతూండడం నేను చూడలేకపోతున్నాను. మీరు సంకల్పించి మానవులకందరకూ జ్ఞానం ప్రసాదించవచ్చును కదా?" అని అన్నాడు.



బుద్ధభగవానుడు జవాబు చెప్పలేదు. మౌనం వహించి వూరుకున్నాడు. మరొకనాడు బుద్ధభగవాన్ తన శిష్యులను పిలచి "నేనీ చెట్టునీడన విశ్రమిస్తాను. నువ్వు వూళ్ళోకి వెళ్ళి వాళ్ళేమి కోరుకుంటున్నారో తెలుసుకునిరా." అని అన్నాడు.

శిష్యుడలాగే వెళ్ళి, తిరిగి వచ్చి "ప్రభూ, కొంతమంది ఐశ్వర్యాన్ని, కొంతమంది అధికారాన్నీ కొంతమంది సంతానాన్నీ, కొంతమంది కీర్తినీ, మరి కొంతమంది వీటన్నిటినీ కోరుకుంటున్నారు." అని అన్నాడు. "జ్ఞానాన్ని ఎందరు కోరుకుంటున్నారు?" అని ప్రశ్నించారు బుద్ధ భగవాన్.


"జ్ఞానాన్ని కోరుకున్నవారు నాకు కనపడలేదు ప్రభూ" అని జవాబిచ్చాడు శిష్యుడు. అప్పుడు బుద్ధ భగవాన్ ఇలా అన్నారు. నేను సంకల్పించి మానవాళికి జ్ఞానాన్ని ప్రసాదించాలని కదా నీ కోరిక! ఎవరికీ అక్కరలేని జ్ఞానాన్ని నేనిస్తే మాత్రం పుచ్చుకునేవారు ఎవరు?" అని అన్నారు.

శిష్యుడు మౌనం వహించాడు. "కోరికలే దుఃఖానికి మూలం" అన్నారు బుద్ధ భగవాన్. "సాయి అన్న నామాన్ని ఉచ్చరించినంతమాత్రాన సప్తసముద్రాల అవతల ఉన్న నేను నిన్ను రక్షిస్తాను" అని శిరిడీ సాయినాధుడు వాగ్దానము చేయడమే కాక పిచ్చుక కాలికి దారం కట్టిలాగినట్లు అనేక మిషలమీద తనవద్దకు ప్రజలను లాగుతున్నారు. తన దగ్గరకు వచ్చిన ప్రతిపైసా (జీవిని) భగవంతుడికి లెక్కచెబుతానన్నారు.

తన దగ్గరకు వచ్చిన పైసా అనే ప్రతి మనిషి చివరి కంటా గమ్యం చేరడంకోసం అత్యంత సులభమైన మార్గం చూపేరు. "ఎవరైతే నిరంతరం నా గురించే వింటూ నా గురించే ఆలోచిస్తుంటారో వారు ఇహపరాల కోసం ఆలోచించాల్సిన పనిలేదు" అని అభయమిచ్చారు సాయి. "ఈ బ్రాహ్మణుడు లక్షలాదిమందిని శుభ్రమైన మార్గంలో నడిపిస్తాడు" అని చెప్పటమే కాక నేటికీ నిత్యసత్యులై లక్షలాదిమందిని తనవద్దకు లాగి కోరికలు, కష్టాలు తీరుస్తున్నారు. సాయిని ఆరాధించటము ద్వారా కోరికలు కష్టాలు తీర్చుకుంటూ, ఆయన ప్రసాదించిన సంపద, సౌఖ్యాలు అనుభవిస్తూ సాయి భక్తులుగా చెప్పుకుంటూ, వారానికొకసారి గుడిచుట్టూ, గోపురాలచుట్టూ ప్రదక్షిణ చేసి ఒక కొబ్బరికాయ కొట్టి, దానితో పచ్చడి చేసుకొని ఉపవాసం పేరిట ఫలహారాలు భోంచేస్తూ, ఏడాదికి ఒకసారి శిరిడీలోని సాయికి మన దర్శన భాగ్యం కలుగచేస్తూ, శిరిడీకి వెళ్ళనిదే మనస్సు ఆగదని సాయి నిరంతరము నాతో ఉండి నడిపిస్తాడని, సాయి ప్రేమకు పాత్రులమని, చెప్పుకుంటూ ఇహం కోసం ప్రాకులాడే వారలము ఒక్కక్షణం ఆగి, సాయి చెప్పిన మాటలను ఆలకిద్దాము. 'పిచ్చుక కాలికి దారంకట్టి లాగినట్లు' అనేక మిషలమీద, కార్యాకారణ సంబంధంగా నా వద్దకు లాగి, నా సలహాగాని, సహాయము గాని కోరిన తక్షణమే ఇవ్వటానికి సంసిద్ధుడనై, వారికి 'లేమి' అనే బాధ లేకుండా చేస్తూ, కష్ట సుఖాలలోనిరంతరం వెంటనుండి కాపాడుతూ, వారిని చివరికంటా ఉంటూ, నాస్థితిని ప్రసాదించి భగవంతుడికి లెక్క చెప్పటానికి ప్రయత్నం చేస్తూ, "తండ్రికి తగ్గ బిడ్డలు కండి మీ భాండాగారాలని నింపుకోండి" అని నేను చెబుతుంటే, ఒక్కరు కూడ ఆలకించటంలేదు. నా దగ్గర ఆధ్యాత్మిక ధనం రాసులురాసులు పోసిఉన్నది ఒక్కడు కూడా దానివైపు తేరిపార చూడటం లేదు. అందరూ నన్ను "ఇవ్వు, ఇవ్వు" అని అడిగే వారే గాని నేను ఇవ్వదలచింది పొందదగినవాడు ఒక్కడు కూడా కనిపించలేదు. పూతలాగ, పిందెలాగ, కాయలాగా రాలిపోయేవారే గాని చివరికంటా ఉండేవారు ఎవ్వరూ లేరు. నాదగ్గరకు వచ్చేవి అన్నీ చెల్లని నాణేలే" అని అన్నారు సాయి. ఆధ్యాత్మిక ప్రపంచానికి చక్రవర్తి అయిన శ్రీ శిరిడీ సాయినాధుడు మన పూర్వపుణ్యం వలన మనకు లభించినప్పటికి, ఆయన ఇవ్వగలిగింది పొందలేనప్పుడు మన గమ్యం ఏదిశగా సాగుతున్నట్లు? ఎంతమంది మహాత్ములు మనమధ్య అవతరించి ఎన్ని విధాలుగా బోధించినా, అవి తామరాకుమీద నీటి బొట్టు చందంగా మారినట్లు, ఏ మార్పులేని నీటిలోని రాతి బొమ్మలుగా నిలచే మనము "మీరు వేసే ప్రతి అడుగు మృత్యువువైపు వేస్తున్నారు తస్మాత్ జాగ్రత్త జాగ్రత్త" అని బుద్ధుడు హెచ్చరించినది, "గురువును తెలుసుకోవాలి లేకుంటే మానవ జన్మకు ఎందుకు వచ్చినట్లు పిడకలు ఏరుకోవటానికా" అని సాయి బోధించినది, ఎవరి గురించో ఒక్క క్షణం ఆగి ఆలోచించి "హేమలంబి" నామ సంవత్సరం సద్వినియోగం చేసుకోవటానికి ప్రయత్నం చేద్దాము.

*"వైశాఖపూర్ణిమ" బుద్ధజయంతి శుభాకాంక్షలతో...*

**- పూర్ణచంద్రరావు**




భగవంతుడికి పూజా సమయములో పత్రం, పుష్పం, ఫలం, తోయం సమర్పించాలి, కనీసం వీటిలో ఏదైనా ఒకటి సమర్పించాలి అని గీతావాక్యం. శరీరమనే పత్రాన్ని, హృదయమనే పుష్పముతో, మనస్సనే పండుతో, హృదయమంతా నిండిన ప్రేమ అనే నీరుతో సమర్పించమని అందులోని భావన. మిగిలిన పూజాది క్రియలలోని భావం తెలుసుకుందాము.

**1. గంటలు :** దేవాలయాల్లో పూజ సమయంలో గంటలు వాయిస్తారు. దీనివల్ల రెండు విధాల ప్రయోజనం ఉంది. ఒకటి–బయటి ప్రపంచంలో శబ్దాలు లోపలికి ప్రవేశించకుండా చేయడం, రెండవది–మనస్సును దేవుని మీదికి ఏగాగ్రంగా మళ్లించడంలో తోడ్పడుతుంది.

**2. దీప హారతి :** దీపాన్ని దేవుని విగ్రహం ముందు తిప్పడం. దీనిలోని అంతరార్థం ఏమిటంటే దైవాన్ని జ్యోతి స్వరూపంగా భావించడం. దైవమే కాంతి. ఆ సమయంలో భక్తుల భావన ఈ విధంగా ఉంటుంది. "స్వామీ! నీవే ఈ విశ్వంలో స్వయం ప్రభవమైన జ్యోతివి. సూర్యుడు, చంద్రుడు అన్నీ వీటిలోని తేజస్సు. కాంతివి నీవే. నీ దివ్య కాంతిచే మాలోని చీకటిని తొలగించి, మా బుద్ధిని ప్రభావితం చేయి" అని.

**3. ధూపం :** భగవంతుని ముందు పరిమళాలు వెదజల్లే అగరువత్తులను వెలిగిస్తాము. వాటి సువాసనలు అన్ని దిక్కులా వ్యాపిస్తాయి. వీటి ధూపం క్రిమిసంహారిణిగా కూడా పనిచేస్తుంది. భగవంతుడు సర్వవ్యాపి, విశ్వమంతా నిండియున్నాడు అన్న భావన అందరిలో కలుగుతుంది. ఈ విషయం అక్కడ ఉన్న వారందరికీ మాటి మాటికి జ్ఞప్తి చేసినట్లవుతుంది.

**4. కర్పూర హారతి :** వ్యక్తిగతమైన అహంకారము కర్పూరమువలె కరిగిపోవాలని ఈ హారతిలోని అంతరార్థం. ఈ విధంగా జీవాత్మ పరమాత్మతో ఐక్యం కావాలని భక్తులు కోరుకుంటారు.

**5. గంధపు సేవ :** ఈ సేవలో చాలా అర్థం ఉంది. భగవంతుని విగ్రహానికి పూయడానికి గంధాన్ని మెత్తగా నూరుతారు. అంత శ్రమకు లోనయినప్పటికీ గంధం ఓర్పుతో సహించి, మంచి పరిమళాన్ని వెదజల్లి ఆహ్లాదం కలిగిస్తుంది. ఆ విధంగానే ఎన్ని కష్టాలకు లోనయినప్పటికీ భక్తుడు చలించక కష్టాలను చిరునవ్వుతో స్వీకరించాలి. ఎటువంటి పరిస్థితుల్లోనూ శత్రువుకైనా అపకారం తలపెట్టకూడదు. ఇదే ఈ గంధసేవలోని అంతరార్థం.

**6. పూజ :** దేవునికి పత్రం, పుష్పం, ఫలం, తోయం అనే వాటిని భక్తులు పూజలో సమర్పిస్తారు. కాని భగవంతునికి వీటితో పనిలేదు. నిజానికి ఏ విధమైన వస్తువులు భక్తులు సమర్పించాలని భగవంతుడు కోరడు. కాని ఆ అర్పణలో ఎంతో పరమార్థం ఉంది.

**7. పత్రం (శరీరము) :** ఇది త్రిగుణాలతో కూడుకున్నది. పూజలో దీనిని భగవంతునికి అర్పిస్తాడు.

**8. పుష్పం (హృదయము) :** ఇక్కడ పుష్పం అంటే చెట్లమీద పూచే పూవు అని అర్థం కాదు. సుగంధ పరిమళాలు వెదజల్లే హృదయ కుసుమం అని అర్థం. ఇటువంటి హృదయ కుసుమాన్ని దైవపరంగా అర్పించాలి.

**9 ఫలం (మనస్సు) :** మనస్సు ఫలాలను అంటే మనం చేసే కర్మల ఫలితాలను మనం ఆశించక భగవంతునికి అర్పితం చేయాలి. దాన్నే త్యాగం అంటారు.

**10. తోయం (నీరు) :** భగవంతుని అర్పించవలసిన నీరు అంటే మనలోని హృదయపూర్వకమైన ప్రేమ, ఆనందం మొదలైన దివ్య భావాల వల్ల వెలువడే ఆనంద భాష్పాలు దైవానికి అర్పితం కావాలి.

**11. కొబ్బరికాయలు :** హృదయం అనే కొబ్బరికాయ కోరికలు అనే పీచుతో కప్పబడి ఉంటుంది. దానిలో ఉండే నీరు సంస్కారము. కోరికలు అనే పీచును హృదయం అనే కొబ్బరికాయ నుంచి వేరుజేసి, తీయనైన కొబ్బరిని భగవంతునికి అర్పితం చేయాలి. అదే నిజమైన నివేదన. లోపల సంస్కారము అనేవి వున్నంతకాలం, హృదయం శరీరాన్ని కదలకుండా అంటిపెట్టుకొని ఉంటుంది. హృదయము అనే కొబ్బరికాయను పీచు అనే కోరిక వాసన వదలదు. మనంచేసే పనులను విత్తనాలతో పోలుస్తారు. మంచి విత్తనం వేస్తే మంచి మొక్క ఎట్లా మొలుస్తుందో, మంచి పనులు చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయి.

**12. నమస్కారము :** చేతులు జోడించగానే పదివేళ్లు కలసివుంటాయి. ఈ పదివేళ్లు పది ఇంద్రియములకు గుర్తు. ఇందులో కర్మేంద్రియ, జ్ఞానేంద్రియములను హృదయములోని పరమాత్మకు కైంకర్యము చేయుచున్నాను అని చేతులు జోడించుటయే నమస్కారములోని అంతరార్థము.

**13. ప్రదక్షిణము :** ముల్లోకములన్నియు భగవంతుని స్వరూపముతో నిండివున్నాయి. ఆ భగవంతుని సగుణాకారమైన విగ్రహమునకు గాని, లింగమునకు గాని, ప్రదక్షిణము చేసినట్లయితే, ముల్లోకములు చుట్టి సర్వదేవతలకు నమస్కారములు చేసిన ఫలితము ఉంటుంది. అందుకే ప్రదక్షిణము పూజాంగములలో ఒకటిగా చేర్చారు.

సేకరణ : **శ్రీమతి వి. త్రిపుర**, విశాఖపట్నం

# గురు సన్నిధిలో వసంత వెన్నెల

అది 1974 ఏప్రిల్ అనుకుంటా, కాలేజీలో మా సీనియర్లకు అదే రోజున పరీక్షలు పూర్తయి, అంతా భారం తీర్చుకున్నట్లు గాలి పీల్చుకున్నారు. మాకింకా కొన్ని పరీక్షలున్నాయి. మాస్టారిని అభిమానించే వాళ్ళమంతా ఆ రోజు వారితో కలిసి గునపాడు దగ్గరున్న శివాలయం వద్ద నాటి రాత్రంతా స్మరణలో గడిపి రావాలని నిశ్చయించారు. మాస్టారూ అందుకు అంగీకరించారు.



హిల్‌వ్యూ రెస్టారెంట్ అని ఉండేది విద్యా నగర్‌లో, అక్కడే మాకు రాత్రికి కావలసిన పులిహోరా, దద్ధోజనం పేకెట్లు సిద్ధం చేయించారు మాస్టారు తమ స్వంత ఖర్చుతో. బృందమంతా సుమారు పదిమందిమయ్యాం. నాకు గుర్తున్నంత వరకూ కృష్ణమూర్తి, విజయకుమార్, శేషు, మెట్టు శ్రీను, చెన్నయ్య, ఒకరిద్దరు కోట ఊరివాళ్ళు ఉన్నారు.

సాయంకాలం నాలుగు గంటలకు గూడలి, మెట్టుల మీదుగా గునపాడు వైపు నడక సాగింది. అప్పటికి మాస్టారు గడ్డం పెంచేవారు కాదు. గోధుమ రంగు చొక్కా, తెల్ల పంచెతో నీట్‌గా, మామూలుగా వారు నడిచినట్టే వస్తాదులా నడుస్తున్నారు. నా సోదరులేవో ప్రశ్నలేస్తున్నారు.

గూడలి దాటి స్వర్ణముఖి నది దగ్గరకొచ్చాం. అరుణభానుడు అస్తమిస్తూఉన్నాడు. చల్లని గాలులు వీస్తున్నాయి. ఇసుకలో మెల్లగా పాదాలు ముందుకు సాగుతున్నాయి. మా అందిరిలో ఒకరకమైన ఉద్వేగమూ, చెప్పలేని సంతోషమూ గుండెల నిండుగా ఉంది. అలసట లేదు. నడకశ్రమ లేదు.

మౌనాన్ని బ్రేక్ చేస్తూ మాస్టారు అన్నారు : "మనం ఇలా నడుస్తున్నామనుకో, చూపు కొంత ముందుగా నిలిపి, ఈ ఇసుక రేణువులు, వాటికి మూలమైన అణు పరమాణువులు, వాటికాధారమైన చైతన్యమూ, దానికి మూలమైన శక్తి రూపంలో సాయినాథుడున్నారు. అలాగే మన చుట్టూ అన్ని దిశలలోనూ అని తలచి గాఢంగా ఆ భావం నిలుపుకోవాలి. నడక మరీ చిన్నగానో, మరీ వేగంగానో కాక ఒక పట్టుగా నడవాలి. అప్పుడలా చేయటం సులభం" అన్నారు.

ఆయన మాటలు మాటల్లా కాక అదే క్షణంలో మా లోపల పైన వివరించిన భావస్థితి అప్రయత్నంగా అనుభవమౌతుంది. అంతే ఎవ్వరూ ఏం మాట్లాడలేదు. నదిని దాటాం. అక్కడినుంచి మెట్టు వరకూ ఇరువైపులా పొడవైన తాటితోపులు, మధ్యలో బండ్ల బాట సాగిపోతుంది. ప్రతి చెట్టూ, ఆకు, పువ్వూ అనంత ప్రకృతీ చిత్రంగా సచేతనంగా కదులుతున్న అనుభూతి. మాస్టారు తమ పద్ధతిలో ఎవరో అడిగిన ప్రశ్నకు వివరిస్తున్నారు.

మెట్టు అనే ఊరు వచ్చింది. మొదటిసారి చి॥సౌ॥సులోచన (దేశిరెడ్డి) వాళ్ళింట్లో మంచినీళ్లు తాగాం. హరి, ప్రసాదు వాళ్ళింటి దగ్గర పలుకరించి గునపాడు వైపు కదిలాం. నాడు పున్నమి. సంధ్యభానుడు తెరమరుగవగానే, తొలి వెన్నెల కాంతులతో అందాలు వెదజల్లుతున్నాడు నిండుపున్నమి చందమామ. ఆ తొలి సంధ్యవేళ, సువిశాలంగా సుదూరంగా వంపు తిరుగుతున్న స్వర్ణముఖీనది ఒడ్డునున్న శివాలయానికి చేరుకున్నాం.

మాస్టారుగారు భావయుక్తంగా చేతులు జోడించి ప్రదక్షిణ, స్మరణ చేసారు. ఆలయ ఆవరణలో అందరం మౌనంగా కూర్చున్నాం. కొంత సేపటికి నేనడిగాను, ''మాస్టారు! ఈ మందిరాలు ఎందుకు? రాజుల ఖ్యాతికోసమా? సాంఘికంగా ఐకమత్యము లాంటి అంశాలకొరకా? మరేదైనా భావముంటుందా?".

"తపోమూర్తులైన మహనీయులు సంకల్పించి ఆలయాలలో ప్రాణప్రతిష్ఠ చేస్తారు. మనలాంటి వాళ్ళు అక్కడకు రాగానే ఆ తపో ప్రభావం వల్ల శాంతి కలుగుతుంది. అలాగే సాధకుల వల్ల మళ్ళీ ఆలయం శక్తివంతమౌతూ ఉంటుంది. కాలగతిలో ఎప్పుడైతే తపఃప్రభావం సన్నగిల్లుతుందో ఆ మందిరాలు ఇలా శిధిలమైపోవటం జరుగుతుంది. ఇలాగే మరెన్నో అంశాలకు దేవాలయాలు నిలయాలు. మన సంస్కృతికి, సాంఘిక పరిణామాన్ని పరిశోధించటానికి ఎంతో ఉపకరిస్తాయి. నీవీ అంశాన్ని పరిశీలించరాదా!" అన్నారు మాస్టారుగారు.

వెంట తెచ్చుకొన్న భోజనం పేకెట్లు అందరం ఆరగించాం. తృప్తిగా ఉంది. అప్పటికి పండువెన్నెల మహాద్భుతంగా, దివ్యంగా లోకాన్ని నింపివేసింది. మేము కూర్చున్న ఆ పెద్ద చెట్టు నీడల్లోంచి నడచుకొంటూ, సువిశాలమైన ఏటి ఇసుక తిన్నెల మీదకు చేరాం. ఒకచోట అందరం కూర్చున్నాం. ఆ మౌన నిశ్శబ్ద నిశీధిలో క్రమంగా ఒక్కొక్కరు మాస్టారితో ఏదో మాట్లాడి నిద్రలోకి జారుకున్నారు.

స్పష్టాస్పష్టంగా అద్భుతంగా ఉన్న ఆతొలి వెన్నెల సైకత తీరాలపై అందంగా మెరుస్తోంది. ఆ నీరవ ప్రశాంత నిశీధిలో ఎంతో దూరంలో వంపు తిరిగిన నది అద్భుత చిత్రం లాంటి పరీవాహ ప్రదేశము వివరించను మాటలు చాలవు.

మాస్టారు ఇసుకలో పడుకొని జాబిల్లిని చూస్తున్నారు. నేను ఒక్కణ్ణి తప్ప మిగతా మిత్రులంతా నిద్రమాత ఒడిలో ఒరిగిపోయారు. తదేకంగా మాస్టారినే చూస్తున్నా; ఎంతో

సింపుల్‌గా, గంభీరంగా అగ్నిలాంటి అన్వేషణతో, స్ఫటికం లాంటి స్వభావంతో, అనితర సాధ్యమైన అలౌకిక మేధస్సుతో, మా వ్యక్తిత్వాలకు కేంద్రమైన మూలమైన వారిని చూస్తున్నా. నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ అడిగా "మాస్టారూ! మీరు పెళ్ళి చేసుకోకూడదా!" అని ప్రశ్నిస్తూ, "చేసుకోండి సార్ మాకో అమ్మ వస్తుంది. ఆ అనుభవం ఎంత బావుంటుందో!" అన్నా కాస్త చనువుగా. "నాకెందుకోయ్ పెళ్ళి, నాకిలా ఉండటమే చాలా బావుంది. జీవితాంతం ఇలాగే గడిపెయ్యాలనుంది. నన్నిలాగే ఉండనీ. నా నిశ్చయమేమిటో నీకు తెలుసుగా" అని చిన్నగా నవ్వారు.

కొంత మౌనం తర్వాత "భాస్కరా నీవీ రోజు రావటం బావుంది, ఇంతకూ జీవితాన్ని గురించి నీవేమి నిశ్చయించుకున్నావు" అన్నారు మాస్టారుగారు. "ఈ మార్గమే బావుంది సార్...భగవంతుణ్ణి పొందటం తప్ప మరేదీ కోరదగింది కన్పించటం లేదు" అన్నాను. "అంతే, అంతే, అదే కరెక్టు" అంటూ ప్రశంశా పూర్వకంగా చూచారు.

ఎప్పుడు నిద్రతల్లి గుండెల్లో ముడుచుకున్నానో తెలియదు. తెలిసేటప్పటికి తూరుపు దిశలో వెలుగురేకలు విరుచుకొంటున్నాయి. ఉషోదయపు శీతల పవనాలు హృదయాన్ని సున్నితంగా స్పృశిస్తున్నాయి. మాస్టారుగారు ప్రశాంత గంభీరంగా ఉదయాభిముఖులై కనులు మూసుకొని ధ్యానం చేస్తున్నారు. వారు దాదాపుగా నిద్రపోయినట్టే లేదు. ఒకరిద్దరప్పటికే మేల్కొన్నవారు సడి చేయకుండా ధ్యానం చేస్తున్నారు. ఆ సన్నివేశం నాకు భాగవతంలో వ్యాసుడు వర్ణించిన మున్యాశ్రమాన్ని గుర్తు చేస్తుంది. నేనూ కూర్చుని ప్రాతఃస్మరణలో విలీనమయ్యా. ఎంత సంతోషమో! ఎప్పుడూ లేనిది హృదయం ఆనంద తాండవం చేస్తోంది. నిన్నటి కంటే భావ తీవ్రత అధికంగా ఉంది. సర్వత్రా దైవ స్వరూపమైన చైతన్యం దృశ్యమానమౌతుంది. మళ్ళీ ఆలయాన్ని మరోసారి పగటి వెలుగులో దర్శనం చేసుకొన్నాం. వీధి మలుపు తిరిగే వరకూ, ఒరిగి ఉన్న శిధిలమైన ధ్వజస్తంభం గత వైభవ చిహ్నంలా కన్పించింది.

గునపాడులో ఒక డాక్టరు గారింట టిఫిన్ ఇచ్చారు. ఆయన పేరు వరదాచారి అని గుర్తు. వాళ్ళ అమ్మాయిలు మా కాలేజీ విద్యార్ధినులే. తిరిగి విద్యానగర్ వచ్చేటప్పటికి మధ్యాహ్నం ఒక గంట పైనే అయింది. మాస్టారి గది కొచ్చి నమస్కరించుకొని, ఎవరి బ్రతుకు దారి వారు పట్టారు.

నిన్నటి నుంచి నడిచిన దూరం సుమారు 20 కి.మీ ఉంటుంది. రాత్రి నిద్రా తక్కువే. ఉదయం నుంచి ఎదురెక్కే ఎండలో నడక. మామూలుగా అయితే అదే శ్రమకు ఎంతో అలసట, నీరసం కల్గి ఉండాలి. కానీ చిత్రం! ఎవరికీ అలాంటి పరిస్థితే లేదు. ప్రతి ఒక్కరూ బాగా విశ్రాంతి తీసుకొని, స్నానం చేసి వచ్చినంత ఫ్రెష్‌గా ఉన్నారు. మనస్సులు మహోల్లాసంగా ఉన్నాయి. కారణమేమిటో! అప్పటికి ఎవరి దారిన వాళ్ళు వెళ్ళినా, ఆ సంఘటన మదిలో స్ఫురించి, యోచిస్తే ఒక విషయం అర్ధమైంది, మాస్టారు మా అందరిమీదా తమ తపఃప్రభావం ప్రసరింపచేశారు అని. వేదాలలో కూడా గురుశిష్య సంబంధాన్ని కూర్మవృత్తితో పోల్చుతారట. అలానే తమ తపో పరిధిలో మమ్ము స్వీకరించి, తమ స్థితిలోకి లాగి మా అందరి అంతఃకరణాలూ ప్రభావితం చేశారు. అందుచేతనే గొప్ప తపోమూర్తియైన వారికిలానే మాకూ అలసటా నీరసం కలగలేదు. పైగా సంతోషంగా ఉత్సాహంగా కూడా ఉంది.

ఏప్రిల్ 12వ తేదీ పూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టారుగారి ఆరాధనోత్సవము సందర్భముగా నాలో మెదిలిన మధురస్మృతి సమర్పణ చేస్తూ...

మీ... **అల్లు భాస్కర రెడ్డి**, నెల్లూరు. సౌజన్యం : **"సన్నిధి"**

# జీవితాన్ని పూర్తిగా ఆస్వాదించండి!

జీవితాన్ని తప్పుగా అర్థం చేసుకున్న వారి నుంచే వైరాగ్యం అనే మాట వచ్చింది. వీరి మూలంగానే ప్రపంచంలో చాలా మందికి ఆధ్యాత్మికత పట్ల ఒక విధమైన ఏవగింపు వచ్చేసింది. ఆధ్యాత్మికత అంటే జీవితం పట్ల ఏ ఆసక్తీ లేనివారికేనని ప్రస్తుతం చాలా మంది అనుకుంటున్నారు. నిజానికి ఆధ్యాత్మికత అంటే ఈ సృష్టిలో ఉన్న ప్రతిదాన్ని మీరు తెలుసుకోవాలనుకుంటున్నారని అర్థం. ఆధ్యాత్మికత అంటే మీ ఆసక్తి కేవలం భౌతిక జీవితం గురించే కాదు, జీవితంలోని అన్నికోణాల గురించి అని.

కాని సగటు మనిషి అర్థం చేసుకునేదేమిటంటే మనిషి ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నాడంటే, సరిగా తినకూడదు, సరిగా బట్టలు కట్టుకోకూడదు, సరిగా జీవించకూడదు, అణిగిపోయి ఉండాలి లేదా కనీసం అలా కనపడాలి అని. మీరు ఆనందంగా, సంతోషంగా ఉంటే, జీవితాన్ని ఆస్వాదిస్తుంటే, మీరు ఆధ్యాత్మికులు కాదని అనుకుంటారు. ఎప్పుడూ చిరునవ్వు ఎరుగని మేకపోతులా, గంభీరంగా ఉంటేనే మీరు ఆధ్యాత్మికులని అనుకుంటారు. ఇదంతా వైరాగ్య సిద్ధాంతాల మూలంగా వచ్చిన ఆలోచనల వల్లే.

మీరు భూమి మీదకి వచ్చింది జీవించటానికి, తప్పించుకోవడానికి కాదు. ఆధ్యాత్మికత అంటే మీరు జీవితంలోని పై పై మెరుగులతో సరిపెట్టుకునే వారు కాదని, జీవిత మూలాల్లోకి వెళ్ళి తెలుసుకోవాలన్న ఆసక్తి ఉన్నవారని అర్థం. వైరాగ్యంతో మీరు జీవితాన్ని తెలుసుకోలేరు. పూర్తి ఆసక్తి చూపితేనే జీవితాన్ని తెలుసుకోగలరు. జీవితం మీద మీ ఆసక్తి ప్రస్తుతం ఉన్నదానికంటే చాలా ఎక్కువైతేనే మీకు ఆధ్యాత్మికత తెలుస్తుంది. అంతేకాని జీవితాన్ని తప్పించుకుందామనుకుంటే మీరు ఆధ్యాత్మికతను తెలుసుకోలేరు.

సేకరణ : **శ్రీమతి ఆర్. సాయిసృజన**, గురుగ్రామ్, హర్యాన



# పూర్ణ అంతరంగాలు

"ధర్మో రక్షతి రక్షితః" ధర్మాన్ని మనము అనుసరించటము ద్వారా అది మనలను కాపాడుతుంది. అయితే ఏది ధర్మము? మనకు తోచింది, చేసింది అంతా ధర్మమేనా? మా ధర్మము మాకు తెలుసు అని అంటుంటాము. అంటే ధర్మము అనేది వ్యక్తిని బట్టి ఉంటుందా? అంతేకాక, గీతాచార్యుడు అర్జునుడితో ఇతరుల ధర్మము ఎంత ఉత్తమము అయినా, స్వధర్మాన్ని అనుసరించమన్నారు. అంటే ధర్మముకు వ్యక్తి గతము కూడానా? పైగా ధర్మంలో మానవ ధర్మాలు, దైవీ ధర్మాలు అని రెండు ఉన్నాయి అని విన్నాను. దేశ కాల మాన పరిస్థితుల ననుసరించి మార్పు చెందేది మానవ ధర్మము, మార్పు చెందనిది దైవీ ధర్మము. అలనాటి ఆచార వ్యవహారాలు, జీవన సరళి, పరిస్థితులు, ప్రదేశాన్ని బట్టి, కాలాన్నిబట్టి మారుతూ వచ్చాయి. అవి మానవులు ఏర్పరచుకున్న కొన్ని ధర్మాలు. అహింస, సత్యవాక్పరిపాలన, తల్లి తండ్రులు, బిడ్డలు–మధ్య సంబంధబాంధవ్యాలతోపాటు, సృష్టి ధర్మముతో కూడినవి దైవీ ధర్మాలు. ఇవి యుగాలు మారినా, ప్రాంతాలు మారినా మారవు. ఇక అంతగా తెలీయని ఈ ధర్మ మీమాంసల జోలికి వెళ్ళి, మనలో మనము తర్కించుకునే కన్నా, మూర్తీభవించిన ధర్మ స్వరూపుడైన శ్రీరామచంద్రుడిని హృదయపూర్వకముగా ఆరాధించి, సేవించటము ద్వారా, బోయవాడు వాల్మీకిగా మారినంత కాకపోయినా, అందులో లక్షోవంతు అయిన 'ధర్మవాసన' మనలకు తగిలి, మన జీవితాలు ఏకొద్దిపాటియైనా మారతాయేమోనని నా భావన. మహావిష్ణువు మనిషిగా జన్మించి, మానవ జాతికి ఆదర్శముగా నిలచిన దైవం శ్రీరామచంద్రుడు. శ్రీరామకథా స్మరణ ద్వారా తల్లితండ్రులపట్ల భక్తి, సోదర ప్రీతి, జ్యేష్ఠాను వర్తనం, ఆశ్రిత వాత్సల్యం, చిత్తశుద్ధి, పరోపకారబుద్ధి వంటి ఇంకా అనేక సద్గుణాల అవగాహనకి సదవకాశం ఉంది. అందుకే యుగాలు మారినా, నేటికీ శ్రీరామాయణము, దానికి మూలకర్త అయిన శ్రీరామచంద్రుడు ఆదర్శప్రాయుడై నిలిచాడు.

త్రేతాయుగములో తాను అనుసరించి, మానవజాతికి ఆదర్శప్రాయుడైన శ్రీరామచంద్రుడు, తన జనన లక్ష్యం నెరవేర్చి అవతారము చాలించినా, ఆ తరువాతి ద్వాపర యుగము కూడ దాటి, నేటి కలియుగములో కూడ మానవ హృదయాలలో కొలువై ఉన్నాడు శ్రీరామచంద్రుడు. అయితే నేటి కలియుగములో కలి ప్రభావానికి లోనై కాముకులుగాను, జిహ్వాచాపల్యకులుగాను మారుతున్న మానవులను ఉద్ధరించి, సధర్మపరాయణులుగా చేయటానికే తిరిగి ఆయనే త్రిమూర్త్యాత్మకుడైన శ్రీదత్తాత్రేయుడుగా అవతరించి, లోకోద్ధరణ చేస్తూ, నేటి కాల మాన పరిస్థితులను అనుసరించి ప్రపంచములోని మానవులందరిని వసుధైక కుటుంబముగా కలసి మెలసి జీవించమని తన ఆచరణ ద్వారా బోధించటానికి శ్రీసాయి రూపములో మనమధ్య అవతరించి, మానవీయత బోధించి, ధర్మాచరణ తెలిపి, ప్రజలను సన్మార్గవర్తనులను చేస్తూ, అలనాటి శ్రీరామచంద్రుడిగా నేటి మానవుల మదిలో కొలువై ''సాయిరాముడి''గా కీర్తించబడుతున్నాడు. తన ఆచరణ ద్వారా బోధించిన ధర్మాలను తెలియచెప్పి మానవుడిని మహనీయుడిగా చేయటమే తన లక్ష్యంగా కలిగిన సాయి, మొట్టమొదట తన సన్నిధిలో 'శ్రీరామనవమి' వేడుకలు జరిపించటములోని ప్రధాన ఉద్దేశ్యము అదే. సకలజన సౌభాగ్యము కోరటము, తదనుగుణముగా వర్తించటము, సాయి

సన్నిధిలో శ్రీరామనవమి వేడుకలు జరుపుకోవటములోని ప్రధాన ఉద్దేశ్యము. ఏ ధర్మాలను ప్రతి ఒక్కరము పాటించి తరించాలని తపిస్తారో, ఆ ధర్మాలను వెంటనుండి ఆచరింపచేస్తూ, తదనుగుణముగా నడిపిస్తూ గమ్యం చేర్చే గురువుగా, శ్రీరాముడు సాయిరూపంలో మన చెంతకు చేరేడు అనేది నాభావన, పూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారిచే విరచితమైన 'శ్రీసాయిలీలామృతము' 1982వ సంవత్సరములో మొట్టమొదటిసారిగా చదివిన తరువాత నాకు కలిగిన భావమది. అది మరల మరల పారాయణ చేయటము ద్వారా, నా భావన స్థిరమై నా ఆరాధ్య దైవమైన శ్రీరామచంద్రుడు, సాయిరూపములో ఎదుట నిలచి నడిపిస్తున్న అనుభూతి కలగసాగింది. దానికి ఆలంబనగా, సూళ్ళూరుపేటలోని అల్లుభాస్కరరెడ్డి గారి ఇంటిలో పూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారి ప్రథమ దర్శనముతో అది ద్విగుణీకృతమయ్యింది. ఇది నాస్వానుభవము, అంగీకరించటమా లేదా అన్నది మీఇష్టం.

ఒకానొకప్పుడు సాయి-రాముడు వేరు అని అనుకునే వాడిని, తరువాత సాయి-రాముడు ఒకటేనని అనుభవం కలిగింది, అటుపిమ్మట సాయి-మాస్టారు (ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారు) వేరనే భావన ఉండేది - చివరికి 1989వ సంవత్సరము పూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారు దేహం వీడినప్పుడు కూడ అదే భావన ఉండేది. అందుకే తదనుగుణముగానే వారి పాదాలను పట్టి ప్రమాణము చేశాను. (ఆ వివరాలు వీలువెంట ప్రస్తావించగలను). 2000 సంవత్సరము నాటికి సాయి-మాస్టారు ఒక్కటేనని అనుభవమయ్యింది. మాస్టారు చూపిన సాయి బాటలో పయనించటం ద్వారా సాయి స్వరూపాలైన ఎందరో మహాత్ములను, అవధూతలను, సాధుపుంగవులను, సాధకులను దర్శించగలగటము ద్వారా, నేను పయనించే మార్గము అత్యుత్తమమైనది అనే నమ్మకం ద్విగుణీకృతమవుతూ వచ్చింది. దాదాపు నా 35 సంవత్సరాల సాయిమార్గపయనంలో ఎందరో మహాత్ములను, గురువులనే వారిని కలవటము, మరెందరితోనో ఆధ్యాత్మిక పరిచయాలు కలగటం, మరెన్నో సంప్రదాయాల వారితో సన్నిహితము ఏర్పడటము, ఇంకా ఎన్నో ఎన్నెన్నో సాధనామార్గాలు చూడటం, ఆలకించటము జరిగింది. మార్గాలు ఎన్నయినా, బోధలు వేరుగా అనిపించినా గమ్యం ఒక్కటే. ఆ గమ్యాన్ని నిర్దుష్టముగా, పటిష్టముగా ఒక క్రమపద్ధతిలో నడిపిస్తూ ఎటువంటి బేషజాలు, ప్రలోభాలు, కీర్తి కండూతలకు, కలిమాయా ప్రభావాలకు లోనవవకుండా, విశ్వసించిన వారిని వెంటనుండి గమ్యం చేర్చేది మాస్టారు చూపిన సాయిమార్గం. అది నా ప్రత్యక్ష అనుభవము. దానితో మీరు ఏకీభవించవచ్చు, లేకపోవచ్చు. "గడ్డిపోచనైనా గురువుగా పెట్టుకో అది నిన్ను గమ్యం చేరుస్తుంది" అన్న సాయి సూక్తే నాకు ప్రమాణికం. మనం విశ్వసించిన దానిపైన సంపూర్ణమైన విశ్వాసం కలిగి ఉన్ననాడు, అంచలంచెలుగా అది మనలను గమ్యం చేరుస్తుంది. ఏ మతములోనైనా, ఏ జాతిలోనైనా, ఏ సంప్రదాయములోనైనా కొనసాగే దైవీ ధర్మమే అది. సాయినాధుడు అడిగిన రెండు పైసల దక్షిణ కూడ అదే. మనము నమ్మిన గురువు పైన అచంచలమైన విశ్వాసము ఒకపైసా అయితే, సర్వకాల సర్వావస్థలయందు అది చెదిరిపోని దృఢమైన నమ్మకము రెండోపైసా. అవి గురు పాదాలపై సమర్పించిన నాడు ఆ పాదాలే మనలను గమ్యం చేరుస్తాయి, 14 సంవత్సరాలు సింహాసనముపైన ఉన్న రాముడి పాదుకలే, శ్రీరాముడి రూపంలో రాజ్యాన్ని పరిపాలించాయి. ఆ పాదాలలో ఒకటి ధర్మము-మరొకటి సత్యము. ధర్మ ప్రవర్తనులై, సత్యాన్ని ఆచరించటము ద్వారా మోక్షపదగామి కాగలము. "నీవు సత్యాన్ని అంటిపెట్టుకో నీవెంట నేను ఉంటాను" అన్నారు సాయినాధుడు. "నేను ధర్మం తప్పటమంటే ఇటు సూర్యుడు అటు వైపు పొడిచినట్లే" అంటారు ఆచార్యులు ఒకానొక సందర్భములో. అది వారికి తాను అనుసరించే ధర్మంపై గల ప్రగాఢమైన విశ్వాసమునకు ప్రతీక. వారు నడచి తరించిన బాటలో మనము పయనించటము ద్వారా అలవోకగా గమ్యం చేరగలము. "నావద్దకు వచ్చిన ప్రతిపైసా అనే జీవిని భగవంతుడికి అప్పచెబుతాను" అని సాయి అంటే, "ముక్తి మార్గానికి నడచిపోయే చెక్క వంతెనగా నేను మీకు ఉపయోగపడతాను" అంటారు ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారు. దానిని అధిరోహించటమా లేదా అన్నది మన సంస్కారముపై ఆధారపడి ఉంటుంది. జన్మ సార్ధకతను చేకూర్చే మార్గం లభించిన తరువాత ప్రయత్నంలో నిమగ్న మవ్వటమే తప్ప, అన్యభావన లేకుండా పోయింది. మీరు అడిగిన "శ్రీరాముడు సాయి ఎట్లా అయ్యాడు" అన్న ప్రశ్న ఒక్కోసారి మదిలో మెదిలి, దాని గురించి కూలంకుషంగా ప్రస్తావిద్దామన్నా, పొందిన అనుభూతి అనుభవాల మధుర గురుతులు గుండెలోతుల్లోంచి పెల్లుబికి, గొంతులో చిక్కుకుపోవటంతో మాటల రూపంలో వ్యక్తం చేయలేక పోతున్నాను. ఒకసారి నేనొక సాధువును దర్శించినప్పుడు ఆయనను తమ గతం గురించి తెలియజేయమని అడగగా, "ఇమడని దానిని వదలివేసి, ప్రారంభించిన నూతన జీవిత విస్తరిలోకి, ఆ కక్కిన కూడును తిరిగి తేవాలా!" అన్న మాట జ్ఞప్తికి వచ్చి, నన్ను ఆలోచనలో పడవేస్తుంది. ఇది సాధువులకు సంబంధించిందా!, లేక గృహస్తులకు సంబంధించిందా? అనే ప్రశ్న ఉదయించేది. పదిమందికి స్ఫూర్తినిచ్చే గతం వెల్లడి చేయటము సబబే కదా అనే ధర్మ మీమాంస మొదలయ్యేది. వెంటనే ధర్మ, అధర్మ మీమాంస వదలి, "క్షణక్షణమూ ఆత్మ వికాసానికై కృషిచేయటము ఒక్కటే మానవ జీవిత లక్ష్యం కావాలి, అందుకు వర్తమానంలో ఎట్లా జీవించాలో తెలుసుకొని జీవించాలి" అన్న ఆచార్య పలుకులు స్మరణకు వస్తాయి. పలికేది అయినా, వ్రాసేది అయినా మాస్టారు అందించిన స్ఫూర్తితోనే మీ ముందు ఉంచుతున్నాను. ఆలోచింపచేసే మధురమైన రాత, మాట ఆచార్యులవైతే, అప్పుడప్పుడు పంటికింద రాయిలా తగిలేవి, నా సంస్కారానికి సంబంధించినవి అయిఉంటయ్యి. "సంస్కారముల మార్పు కోసం చేసే తీవ్రమయిన ప్రయత్నమే సాధన" అంటారు 'సాయిమాస్టర్'. దానికోసమే ఈ ప్రయత్నమంతా, అవరోధమనిపించే వాటిని తొలగించుకుంటూ, ఆరోగ్యము కలిగించే వాటిని ఆస్వాదిస్తూ, పయనం కొనసాగించటమే లక్ష్యం

కావాలి. "ఋణాను బంధాన్ని విశ్వసించి గుర్తుంచుకో. భగవంతుని ఆజ్ఞ లేనిదే ఒకరికి మరొకరితో సంబంధం ఏర్పడదు" అంటారు సాయినాథుడు. ఏనాటి ఆధ్యాత్మిక ఋణమో, విభిన్న మార్గాలలో గమ్యంవైపు పయనించే మనము ఒకచోట కలిశాము. ఈ కలయిక ద్వారా ఒకరికొకరము తోడవుతూ, మరింత స్ఫూర్తితో ముందుకు సాగటానికి దోహదం కావాలి ఈ కలయిక" అంటూ నా వద్దకు వచ్చి, ఆధ్యాత్మిక పయనం గురించి ప్రశ్నించిన శ్రీ విశ్వనాథశాస్త్రి, శ్రీ జగన్నాథాచార్యులతో నా అంతరంగాన్ని తెలుపుతుండగా, వారిని నావద్దకు తీసుకువచ్చిన శ్రీరామశర్మ మాతో జత కలిశాడు.

శ్రీవృక్షపు ఆకుల మాటున దోబూచులాడే పున్నమిచంద్రుడి సోయగాన్ని ఆస్వాదిస్తూ, సాగర తరంగాలు సవ్వడి చేస్తూ, గురు చంద్రుడిని అందుకోవటానికి ఉవ్వెత్తున ఎగిసి పడుతుండగా, పడిలేచే కెరటాల ఆటను పరవశంతో చూసే పూర్ణచంద్రుడిని, పవనుడి సహాయంతో చేతులు కొమ్మలు చాపి, అందుకోవటానికి ప్రయత్నించే కొబ్బరిఆకుల ప్రయత్నాన్ని పరికిస్తూ, వరుణిడి రాకతో ఉత్తుంగ తరంగం అయ్యి, తనతో బంధం పెనవేసుకున్నా, భానుడి తాపానికి బలియై జలరాశి తనకు దూరమైనా, సుఖదుఃఖాలకు పొంగు, కృంగులేని జ్ఞానిలా పరిపూర్ణుడై చెలియలకట్టను అతిక్రమించక సుఖదుఃఖాలకు అతీతుడై, అజేయుడై, యోగపూర్ణుడై తనలోని జ్ఞాన రత్నాలను వీడక, బయట అవగుణాలను తనలో చేరనీయక నిస్సంగుడుగా జీవిస్తూ, ఆ సత్యాన్ని నిరంతరం తన అలల ఘోషతో హెచ్చరించే సముద్రుడి తరంగాల బోధను ఆలకిస్తూ మౌనంగా ఉండిపోయాను.

మీ... **వి.వి. పూర్ణచంద్రరావు**

# ఆధ్యాత్మిక - సామాజిక సేవలో శ్రీ శిరిడీ సాయి సేవా ట్రస్టు - ఉక్కునగరం

## (2017 జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలలో నిర్వహించిన కార్యక్రమాలు)

పూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారి శుభాశీస్సులతో అందరికీ జగద్గురు అయిన శ్రీ శిరిడీసాయి అనేక రూపాలలో అందిస్తున్న వాణిని అందరికీ అక్షర రూపంలో అందించాలనే భావనతో 2001వ సంవత్సరములో ప్రారంభించిన 'శ్రీ భరద్వాజ సద్గురువాణి' 16 వసంతాలు పూర్తి చేసుకొని 17వ సంవత్సరములోనికి అడుగిడుతున్న శుభ సందర్భములో 2016 డిసెంబరు 31వ తేదీ సద్గురు పాదుకాక్షేత్రము, శ్రీ శిరిడీసాయి సేవాట్రస్టు ప్రాంగణములో జరిగిన సభలో 'శ్రీ భరద్వాజ సద్గురువాణి' 17వ జన్మదిన సంచికను ట్రస్టు ఛైర్మన్ శ్రీ వి.వి. పూర్ణచంద్రరావు ఆవిష్కరించగా, ట్రస్టు కేలండరును 'శ్రీ భరద్వాజ పబ్లికేషన్స్' అధినేత్రి శ్రీమతి వి.యస్. లక్ష్మి ఆవిష్కరించారు. అనంతరము ట్రస్టు 2017 ప్రణాళిక పటాన్ని శ్రీ ఎస్. రామకృష్ణ, 2017 ట్రస్టు పంచాంగ కేలండర్‌ను శ్రీ బి.వి.ప్రసాద్ ఆవిష్కరించారు. ఆ కార్యక్రమములో శ్రీ కె.వి. శ్రీహరి, శ్రీ త్రినాధరావు, శ్రీమతి కృష్ణవేణి, శ్రీమతి సీత తదితరులు పాల్గొన్నారు. సామూహిక సమారాధన అనంతరం 2016 సంవత్సరమునకు వీడ్కోలు, ఆంగ్ల నూతన సంవత్సరము 2017కు స్వాగతం పలుకుతూ రాత్రి 10.30 నుంచి 1.30 వరకు ట్రస్టు ఛైర్మన్, సద్గురు పాదుకాక్షేత్రములో ప్రత్యేక సత్సంగము నిర్వహించచటము జరిగింది. అనంతరము సత్సంగసభ్యులకు, స్థానికులకు అందరికీ మిఠాయిలు, నూతన సంవత్సర కాలండర్, పత్రిక మొదలైనవి బహుకరించటము జరిగింది. 2017 జనవరి 1వ తేదీ సాయంత్రం ట్రస్టు ఆవరణలో ప్రత్యేక సత్సంగము నిర్వహించి భక్త సమారాధన చేయటము జరిగింది. అంతకుముందు నర్సీపట్నం శ్రీపాకలపాటి గురువుగారి ఆశ్రమములో జరిగిన ఒక కార్యక్రమములో పాల్గొన్న ట్రస్టు ఛైర్మన్ శ్రీ వి.వి. పూర్ణచంద్రరావు, శ్రీ పాకలపాటి గురువుగారి ఆశ్రమ 2017 నూతన సంవత్సర కేలండర్ ఆవిష్కరించటము జరిగింది.

శ్రీ శిరిడీసాయి సేవాట్రస్టు వ్యవస్థాపక ఛైర్మన్ శ్రీ వి.వి. పూర్ణచంద్రరావు దంపతులు జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలలో అనేక ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనటము జరిగింది. వాటి సంక్షిప్త వివరాలు :

జనవరి 8వతేదీ వైకుంఠ ఏకాదశి నిమిత్తము సద్గురుపాదుకా క్షేత్రములో ఉత్తర ద్వారములో శ్రీ ద్వారకామాయి వాసుని దర్శన ఏర్పాటు చేయటముతోపాటు, రామేశ్వరము నుంచి వచ్చిన 'రామశిల' (తేలియాడేరాయి) ను భక్తుల దర్శనార్థము ఉంచి, పూజాదికాల అనంతరము, తీర్థ ప్రసాదము అందజేయటము జరిగింది.

జనవరి 15వ తేదీ అవధూత శ్రీ రామిరెడ్డితాత ఆరాధనోత్సవము పురస్కరించుకొని ట్రస్టు ఆవరణ సద్గురుపాదుకా క్షేత్రములో ప్రత్యేక సత్సంగము నిర్వహించి సమారాధన చేయటము జరిగింది.

అవధూత శ్రీ రామిరెడ్డితాత ఆరాధనోత్సవము పురస్కరించుకొని, శ్రీకాకుళం న్యూ కాలనీలోని నిరుపేద కుటుంబాలకు ఆహార నిమిత్తము దాదాపు 200 కేజీల విలువగల కూరగాయలు పంపిణీ చేయటము జరిగింది.

జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, 'శ్రీ సాయిభరద్వాజ ఆపన్నహస్తం' పేరిట శారీరక, మానసిక వికలాంగులకు 15 కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు పంపిణీ చేయటము జరిగింది.

ఫిబ్రవరి 1 మరియు 2వ తేదీలలో శ్రీ శిరిడీసాయి సేవాట్రస్టు 24వ వార్షికోత్సవాన్ని ట్రస్టు ఆవరణలో అత్యంత వైభవోపేతముగా నిర్వహించటము జరిగింది. ఆ సందర్భముగా రెండు రోజులు, ఉదయం 6 గంటలనుండి రాత్రి 9 గంటల వరకు అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిచటము జరిగింది. దానిలో భాగముగా 1వ తేదీ సామూహిక "శ్రీగురుచరిత్ర" పారాయణ, 2వ తేదీ

"శ్రీసాయిలీలామృతము" ఏకాహ పారాయణలతోపాటు, శ్రీ దత్త సాయి భరద్వాజులకు షోడశోపచార పూజలు, సామూహిక 'గురుపూజలు' నిర్వహించటముతోపాటు మొదటిరోజు "నిత్య జీవితంలో సాధన–సాయి మార్గము", రెండవరోజు "సద్గురు సేవ–సాయిమార్గము" అనే అంశములపై ట్రస్టు ఛైర్మన్ ఆధ్యాత్మిక ప్రవచనము చేయుటము జరిగింది. ఆ సందర్భముగా 'సాయిభరద్వాజ ఆపన్నహస్తం' పేరిట నిరుపేద 20 కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, పేద విద్యార్థులకు నోట్సు పుస్తకాలు, పేదలకు వస్త్రాలు బహుకరించటము జరిగింది. రెండురోజులు అన్నసమారాధన నిర్వహించటముతోపాటు, దూరప్రాంతాలనుండి విచ్చేసిన వారికి భోజన వసతి సౌకర్యాలు ఏర్పరచటము జరిగింది.

ఫిబ్రవరి 6వ తేదీ సత్సంగ సభ్యులు దాదాపు 25 మందితో కలసి ఆధ్యాత్మిక యాత్రలో భాగముగా ఒంటిమిట్ట కోదండరామాలయము, కడప అమీన్ పెద్దదర్గా, కడప అవధూతేంద్రుల సమాధి మందిరం, విజయదుర్గ ఆలయము, గడప శ్రీ వెంకటేశ్వరాలయము మొదలైనవి దర్శించుకోవటము జరిగింది.

ఫిబ్రవరి 7, 8, 9 తేదీలలో కడపలో జరిగిన "18వ అఖిలాంధ్ర సాయిమాస్టర్ భక్తసమ్మేళనము'' లో పాల్గొని 9వ తేదీ "సాయిబాటలో–మాస్టారు" అనే అంశముపై ట్రస్టు ఛైర్మన్ ఆధ్యాత్మిక ప్రవచనము చేయటము జరిగింది. సమ్మేళనము రెండు రోజులు ట్రస్టు ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన దత్తావతారుల, అవధూతల, మహాత్ముల పాదుకలు, దివ్య వస్తు, వస్త్ర సముదాయమును వేలాది మంది దర్శించుకున్నారు. ప్రత్యేకించి, కోనస్వామిగా పిలువబడే శ్రీశ్రీ శ్రీపాదకామేశ్వరేంద్రతీర్థస్వామి వారు పాదుకలను దర్శించుకొని, అలభ్యమైన, అటువంటి వాటిని ఒక్కచోట చేర్చి , భక్తులకు దర్శన భాగ్యం అందిస్తున్న ట్రస్టు సేవలను కొనియాడుతూ, సంపూర్ణమైన దత్తానుగ్రహము ఉంటేతప్ప అటువంటి వస్తు సమీకరణ చేయలేమని అన్నారు. అనంతరము శ్రీ వి.వి.పూర్ణచంద్రరావు దంపతులు స్వామివారికి 'శ్రీ భరద్వాజ పబ్లికేషన్స్' ప్రచురణలను అందించారు.

ఫిబ్రవరి 19వ తేదీ లోకకళ్యానార్ధము తృచ, అరుణ, సౌర, ప్రయుక్త సూర్య నమస్కార కార్యక్రమము 'సద్గురుపాదుకాక్షేత్రము'లో నిర్వహించి అనంతరము తీర్థము, ప్రసాద వితరణ చేయటము జరిగింది.

ఫిబ్రవరి 24వ తేదీ మహాశివరాత్రి నిమిత్తము సద్గురుపాదుకాక్షేత్రములో రాత్రి 8 గంటల నుండి లింగోద్భవ సమయము వరకు, 'శ్రీ గురుచాలీసా', 'శ్రీసాయి చాలీసా', 'శ్రీ భరద్వాజ చాలీసా' సామూహిక పారాయణ చేయటము జరిగింది. అనంతరము లింగోద్భవ సమయములో దత్తసాయి సహిత సాలిగామరూప శివునికి సామూహికముగా పంచామృత సహిత వివిధ ఫలోధికాల అభిషేకము నిర్వహించి, అనంతరము ప్రసాద వితరణ చేయటము జరిగింది.

ఫిబ్రవరి 25వ తేదీ శ్రీ పాకలపాటి గురువుగారి ఆరాధనోత్సవాన్ని పురస్కరించుకొని, నర్సీపట్నం శ్రీ పాకలపాటి గురువుగారి ఆశ్రమములో జరిగిన విశేష కార్యక్రమాలలో ట్రస్టు ఛైర్మన్, సత్సంగ సభ్యులు పాల్గొన్నారు. వేలాదిగా విచ్చేసిన భక్తులకు అక్కడ జరిగిన విశేష అన్నదాన సేవా కార్యక్రమాలలో పాల్గొనటము జరిగింది. ఆ సందర్భముగా విచ్చేసిన నర్సీపట్నం మున్సిపల్ వైస్ ఛైర్మన్ శ్రీ సిహెచ్. సన్యాసి పాత్రుడుగారు భావిప్రణాళికల గురించి ముచ్చటించటము జరిగింది.

ఫిబ్రవరి 26వ తేదీ ఆదివారము అమావాస్యను పురస్కరించుకొని సద్గురు పాదుకాక్షేత్రములో సామూహిక ధ్యానము నిర్వహించటము జరిగింది.

ఏప్రిల్ 28, 29, 30 తేదీలలో గేదెలబందలో నిర్వహించబడే "దశమ అఖిలాంధ్ర సాయిభక్త సమ్మేళనము" ఏర్పాటు గురించి గేదెలబందతోపాటు పరిసర గ్రామ పెద్దలు, సత్సంగ సభ్యులు మరియు గ్రామస్థులతో ఏర్పాటు చేసిన సమావేశములో ట్రస్టు ఛైర్మన్ మరియు సభ్యులు పాల్గొన్నారు. ఆ సందర్భముగా ట్రస్టు ఛైర్మన్ "సమ్మేళనం – దాని అవశ్యకత గురించి తెలియజేసి, ఆ కార్యక్రమానికి విచ్చేసే వారికి చేయవలసిన భోజన వసతి మొదలైన సౌకర్యాల గురించి, నిర్వహించాల్సిన కార్యక్రమాల గురించి వివరించి, ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమము నిర్వహించారు.

మార్చి 19వ తేదీ సద్గురుపాదుకాక్షేత్రములో 'సాయిభరద్వాజ ఆపన్నహస్తం' పేరిట 20 నిరుపేద శారీరక, మానసిక వికలాంగ కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు ట్రస్టు ఛైర్మన్ దంపతులు బహుకరించటము జరిగింది.

మార్చి 29వ తేదీ తెలుగు ఉగాది "హేమలంబి" నామ సంవత్సరము ఉగాదిని పురస్కరించుకొని సద్గురుపాదుకాక్షేత్రములో నిర్వహించిన ప్రత్యేక సత్సంగములో నూతన సంవత్సరములో సద్గురు కృపకై సాయిభక్తులు చేయవలసిన కార్యక్రమాల గురించి తెలియజేసి 'పంచాంగ' విశేషాలను ట్రస్టు ఛైర్మన్ శ్రీ వి.వి. పూర్ణచంద్రరావు వివరించారు.

స్థలాభావముతో ఆ యా కార్యక్రమాల వివరాలను సంక్షిప్తముగా వివరించటము జరిగింది. ఆ యా కార్యక్రమాల చిత్రమాళికను ముందు కవరు పేజీ లోపల చూడగలరు.

సమీక్ష : **"సత్యేంద్ర"**

**శ్రీ శిరిడీ సాయి సేవాట్రస్ట్ (రిజిష్టర్డ్)**

**సెక్టార్ - 8, క్వార్టర్ నెం. 206/ఎ, ఉక్కునగరం,**

**విశాఖపట్నం - 530 032. సెల్ : 9849645224**

# మేము సహితం సాయి సేవలో భాగస్వాములై...

ఆధ్యాత్మిక సామాజిక సేవలో భాగముగా 2017 జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలలో శ్రీ శిరిడీసాయి సేవాట్రస్టు, శ్రీ భరద్వాజ పబ్లికేషన్స్ సంయుక్తముగా అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలతోపాటు తనవంతు కర్తవ్యంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించటము జరిగింది. దానిలో భాగముగా పేదవారికి వస్త్రాలు, సామూహిక అక్షరాభ్యాసాలు, నర్సింగ్ చదివే విద్యార్థినులకు మరియు నిరుపేద విద్యార్థులకు ఫీజు నిమిత్తము ఆర్థిక సహాయము, సత్సంగ మందిరాలకు చిత్రపటాలు, విద్యార్థినీ, విద్యార్థులలో సాయి అనుగ్రహము కొరకు పారాయణ విధానాన్ని ప్రోత్సహిస్తూ, "శ్రీగురుచరిత్ర" "శ్రీసాయిలీలామృతము", "శ్రీసాయిమాస్టర్" పారాయణ గ్రంథాల బహుకరణతోపాటు సాయి-మాస్టర్‌ల చిత్రపటాలు, పెన్నులు, పెన్సిళ్ళు, నోట్సు పుస్తకాలు మొదలైనవి బహుకరించటము జరిగింది. ట్రస్టు వార్షికోత్సవము సందర్భముగా నిరుపేద, శారీరక, మానసిక వికలాంగులైన 40 కుటుంబాలకు **'సాయిభరద్వాజ ఆపన్నహస్తం'** పేరిట నెలకు సరిపడా బియ్యము, నిత్యావసర వస్తువులు బహుకరించటముతోపాటు, ఎయిడ్ పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థుల పరీక్షలకు జవాబు పత్రాల నిమిత్తము 25వేల రూపాయల విలువచేసే తెల్లకాగితాలు అందించటము జరిగింది.

2017-18 విద్యాసంవత్సరమునకు గాను ఇంటర్, డిగ్రీ చదివే మారుమూల గ్రామాలలోని పేద విద్యార్థినీ విద్యార్థులకు దాదాపు 200 మందికి పాఠ్యపుస్తకాలు, కాలేజీ యూనిఫామ్, విద్యాసామాగ్రి, నోట్సుపుస్తకాలు మొదలైన వాటితోపాటు, ఆర్థికముగా వెనుకబడి, అనారోగ్య పీడితులైన కుటుంబాలకు ఆర్థిక మరియు నిత్యావసర వస్తువులు సహాయము చేయటముతోపాటు వీలయినంతగా ఆపన్న హస్తము అందించాలని మా ఉద్దేశ్యము. బృహత్తరమైన ఈ కార్యక్రమాలకు చేయూతనిస్తున్న ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతాభివందనాలు అర్పించుకుంటూ, మీరిచ్చే ప్రతిపైసా సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించగలమని హామీనిస్తూ, సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ శ్రీ దత్త సాయి భరద్వాజులు తమ కృపానుగ్రహము అందించి, మరింతగా సేవాకార్యక్రమాలలో పాల్గొనే శక్తిని ప్రసాదించాలని వేడుకుంటూ, సహాయ సహకారములు అందించినవారి వివరాలు ఈ క్రింద పొందు పరుస్తున్నాము.

## <u>సహాయ సహకారములు అందించిన సహృదయులు</u>

| | |
|---|---|
| శ్రీ కె.కరుణారెడ్డి మరియు మిత్రబృందము (యు.ఎస్.ఏ) | 1,432 డాలర్లు |
| చి॥ డి.మౌర్య వేదాంష్, యు.ఎస్.ఏ | 1,000 డాలర్లు |
| శ్రీ బి. చంద్రశేఖర్, హరిద్వార్ | 6,000/- |
| శ్రీ పి. పట్టాభిరామారావు | 5,119/- |
| శ్రీ కె.వి. శ్రీహరి, గాజువాక | 5,000/- |
| శ్రీ కె. శరత్‌చంద్ర, ఎన్.టి.పి.సి., పరవాడ | 3,348/- |
| శ్రీ కె. సుభాకర్, తాడేపల్లి | 3,000/- |
| శ్రీ వి. రమేష్, గాజువాక | 3,000/- |
| శ్రీ జి. రామకృష్ణ, తుని | 3,000/- |
| శ్రీ యమ్. విద్యాసాగర్, పొన్నూరు | 2,500/- |
| శ్రీ సి. థామస్‌రెడ్డి, కడప | 2,016/- |
| శ్రీ జి. సంపత్‌కుమార్, బొబ్బిలి | 2,000/- |
| శ్రీ శ్రీపాద రామారావు, హైదరాబాదు | 1,500/- |
| శ్రీ సిహెచ్. నరసింహరావు, సికింద్రాబాదు | 1,500/- |
| శ్రీ ఆర్. అప్పలరాజు, విశాఖపట్నం | 1,500/- |
| శ్రీమతి డి. శకుంతల, ఆటోనగర్, వైజాగ్ | 1,001/- |
| శ్రీమతి టి. కృష్ణప్రియ, మదనపల్లి | 1,000/- |
| శ్రీ ఏ. సత్యన్నారాయణ, నర్సీపట్నం | 1,000/- |
| ఒక సాయి భక్తుడు | 1,000/- |
| శ్రీ ఎస్. నాగేశ్వరరావు, గాజువాక | 800/- |
| కుమారి కె. ప్రమీల, శ్రీకాకుళం | 750/- |
| శ్రీ ఏ. సత్యన్నారాయణ, గాజువాక | 500/- |
| శ్రీ ఏ. పాండురంగారావు | 500/- |
| శ్రీ ఆర్. అప్పలరాజు, విశాఖపట్నం | 500/- |
| శ్రీ ఎ. సూర్యనారాయణ, కూర్మన్నపాలెం | 500/- |
| శ్రీ బి. రమేష్ | 500/- |
| శ్రీ జి. భిక్షపతి, చర్లపల్లి | 360/- |
| శ్రీ వి. సుబ్రమణ్యం, కడప | 300/- |
| శ్రీమతి కె. సీతారత్నం, తణుకు | 250/- |
| శ్రీమతి సంజనచౌదరి, శ్రీకాకుళం | 202/- |
| శ్రీ సిహెచ్. నరసింహరావు, మాధవధార | 200/- |
| శ్రీ జె. కృష్ణకుమార్, శ్రీకాకుళం | 120/- |
| శ్రీ యమ్. బ్రహ్మయ్య, హైదరాబాదు | 120/- |
| శ్రీ డి. కృష్ణంరాజు, యానాం | 116/- |
| శ్రీ రామగోపాలం సరస్వతి, శ్రీకాకుశం | 111/- |
| శ్రీ వి. సత్యన్నారాయణ, శ్రీకాకుళం | 101/- |
| శ్రీ రాధాకృష్ణ చౌదరి, శ్రీకాకుళం | 101/- |
| శ్రీ టి. అప్పారావు, విజయనగరం | 100/- |
| శ్రీ టి.ఆర్.యస్. రెడ్డి, కడప | 100/- |

**ధన, వస్తు రూపేణా మీ విరాళములు పంపవలసిన చిరునామా:**

**శ్రీ శిరిడీ సాయి సేవాట్రస్ట్ (రిజిష్టర్డ్)**

**సెక్టార్ - 8, క్వార్టర్ నెం. 206/ఎ, ఉక్కునగరం,**
**విశాఖపట్నం - 530 032. సెల్ : 9849645224**

E-mail : poorna.sai09@gmail.com
Visit : www.saisadguruvani.org
Facebook : SriShiridiSaiSevaTrust

**SRI SHIRIDI SAI SEVA TRUST**
Online A/C No. 095510011006492
IFSC Code: ANDB0000955
Andhra Bank, Ukkunagaram
(Used for RTGS and NEFT Transactions)

# 18వ అఖిలాంధ్ర సాయిమాస్టర్ భక్త సమ్మేళనము - సమీక్ష

"సర్వగతమైన చైతన్యమే శ్రీ శిరిడీసాయి నిజతత్వం" అట్టి చైతన్యానుభూతిని 1963 ఫిబ్రవరి 9వ తేదీ ప్రాతఃకాల సమయములో దాదాపు 5.30 గంటలపాటు శ్రీ శిరిడీసాయి సమాధి వద్ద తాను పొందిన దివ్యానుభూతిని, సత్యానుభూతిని, విశ్వ చైతన్యానుభూతిని సర్వులకూ అందజేయటమే తన జన్మకు సార్థకమని భావించి, శ్రీ శిరిడీసాయి తత్వ ప్రచార యజ్ఞంలో ఐ.ఏ.యస్ లాంటి పదవులను సైతం ప్రక్కన పెట్టి, జనకళ్యాణానికై బద్ధకంకణులైనారు పూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టారు గారు. తన చివరి శ్వాసవరకు సాయి సేవకే అంకితమయ్యి, "సాయిమాస్టర్"గా వినుతి కెక్కిన మాస్టారి మమతల నీడలో జీవితం ధన్యం చేసుకున్న, చేసుకుంటున్న వారు, నిర్దుష్టమైన సాయి మార్గములో పయనించాలనుకునే ప్రతి ఒక్కరూ రెండురోజులపాటు లౌకిక విషయాలు వీడి, మాస్టారు పూయించిన సాయిఆధ్యాత్మికపుష్పపరిమళాలతో హృదయాలను నింపుకుని, మరింత స్ఫూర్తితో బంగారు భవితకు బాటలు వేసుకుంటూ, ఆ బాటలో నలుగురిని కలుపుకొని ముందుకు సాగటానికి వేదికగా కలియుగ దైవమయిన శ్రీ వెంకటేశ్వర దేవుని గడప (కడప)యై మత సామరస్యానికి ప్రతీకగా నిలచిన అమీన్ పెదదర్గా సమీపములో, శ్రీ కడప అవధూతేంద్రుల దివ్య ఆశీస్సులతో కడప పట్టణములోని నూర్-ఎ-జహన్ ఫంక్షన్ హాల్ నందు 2017 ఫిబ్రవరి 7,8 మరియు 9వ తేదీలలో "18వ అఖిలాంధ్ర సాయిమాస్టర్ భక్తసమ్మేళనము", మాస్టారుగారి జీవితముపై రిసెర్చి చేసి, పి.హెచ్‌డి పట్టా పొంది "మహాత్ముల ముద్దుబిడ్డడు" గ్రంథాన్ని భక్త జనావళికి అందించిన శ్రీ సి. థామస్‌రెడ్డి పర్యవేక్షణలో, కడపలోని నబీకోటలో శ్రీ శిరిడీసాయి మందిర ధర్మకర్త మరియు సాయిమాస్టర్ సత్సంగ నిర్వాహకులు అయిన శ్రీ కె. కృష్ణమూర్తి మరియు వారి సత్సంగ సభ్యుల సహకారముతో "సాధించే వరకు సంఘానికి తెలుపక, సాధించిన తరువాత సంఘాన్ని వరువక" అన్న సూక్తి ననుసరించి అత్యంత వైభవోపేతముగా 18వ రాష్ట్రస్థాయి సాయిమాస్టర్ భక్తసమ్మేళనము కడప పట్టణములో నిర్వహించటము జరిగింది.

"మన ప్రయత్నంతో సాధించలేని దానిని పొందటానికై గురువును ఆశ్రయించి, అనుకున్నది పొందిన తరువాత కనీసం ఒక రెండు గంటలపాటు సత్సంగ రూపేణ, సమయాన్ని వారికి కేటాయించలేని వారలము గురువును ఆరాధిస్తున్నామన్నది ఒట్టిమాట'' అంటారు మాస్టర్ ఇ.బి. ఫకీరు అయిన శ్రీసాయిబోధలకు తాను ప్రత్యక్ష నిరూపణగా మారి, సద్గురువు సమాశ్రయము ద్వారా గృహస్తు జీవితంలోనే ఉంటూ, సంసార సాగరాన్ని అలవోకగా దాటి, ఇతరులకూ సహకరించవచ్చని తన ఆచరణ ద్వారా తెలియచేసిన పూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారికి కృతజ్ఞత పూర్వకంగా, రెండురోజుల సమయాన్ని సంపూర్ణముగా వారి సన్నిధిలో గడపటమే వారికి మనమిచ్చే దక్షిణ. తద్వారా మేలుపొందేది మనమే. ఒకచోట మాస్టారు అంటారు "మనము చేసేపని పుడమి వడిలో ఒక విత్తనం నాటి, వేల ఫలాలను పొందటం లాంటిది". సాయికి దక్షిణ సమర్పించటము అంటే. "కేవలం వేపాకు ఆహారముతో 12 సంవత్సరాలు అకుంఠిత దీక్షతో సాయి తన గురువును సేవించి, పొందిన జ్ఞానాన్ని, రెండు రూపాయల దక్షిణతో మనము పొందటానికి ప్రయత్నిస్తున్నాము, అవి నిజంగా సమర్పించిన నాడు సాయి సంపూర్ణముగా మనలను తన వాడిని చేసుకుంటారు" అంటారు "సాయిమాస్టర్" - శ్రీ భరద్వాజగారు. ఆ బోధనా సారాన్ని గ్రహించి ప్రతిఒక్కరూ మెసలిన నాడు, సమ్మేళనాల ఉద్దేశ్యము సంపూర్ణముగా నెరవేరినట్లు అవుతుంది.

ఫిబ్రవరి 7వ తేదీ సాయంత్రం 5 గంటలకు నబీకోట శ్రీ శిరిడీసాయిబాబా మందిరము నుండి అందముగా అలంకరించిన వాహనముపై మేళతాళాలు, భాజా భజంత్రీలతో సాయిమాస్టర్ ఊరేగింపు కడప పురవీధులలో అత్యంత వైభవోపేతముగా సాగి, సమ్మేళన వేదికకు చేరుకుంది. ఆ ఊరేగింపులో పురజనులే కాకుండా, వివిధ ప్రాంతాలనుండి సమ్మేళనానికి విచ్చేసిన ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఫిబ్రవరి 8వ తేదీ బుధవారం ఉదయం కాకడ హారతితో కార్యక్రమాలు ప్రారంభమై, 'శ్రీగురుచరిత్ర' సంక్షిప్త పారాయణ, విష్ణు సహస్రనామ పారాయణ అనంతరం, కోనస్వామిగా పిలువబడే శ్రీశ్రీశ్రీ శ్రీపాదకామేశ్వరేంద్రతీర్థస్వామి జ్యోతి ప్రజ్వలన చేయటముతో సమ్మేళన కార్యక్రమాలు ప్రారంభమయినాయి. అనంతరము శ్రీ జె. గోవిందప్ప కోనస్వామివారిని సభకు పరిచయము చేశారు. తన సందేశము అనంతరము శ్రీ స్వామివారు 18వ సమ్మేళన ప్రత్యేక సంచిక ''మమతల మాస్టారు''ను ఆవిష్కరించారు. అటుపిమ్మట శ్రీ పాదకామేశ్వరేంద్రతీర్థస్వామి వారు, సమ్మేళన ప్రాంగణములో శ్రీ శిరిడీసాయి సేవాట్రస్టు-ఉక్కునగరం వారు ఏర్పాటుచేసిన దత్తావతారులు, అవధూతలు, మహాత్ముల పాదుకలను, దివ్య వస్తు, వస్త్ర సముదాయాన్ని దర్శించి, ఎంతో అపారమైన కృషి, శ్రీ దత్తస్వామివారి అనుగ్రహము ఉంటే తప్ప అంతమంది దత్తస్వరూపులైన వారి పాదుకలను ఒకచోట కూర్చలేమని అంటూ ట్రస్టు సేవలను ప్రశంసించి, ఆశీర్వదించారు. 10 గంటలకు

సమ్మేళన నిర్వాహకులు శ్రీ సి. థామస్‌రెడ్డి ఆచార్య పూజ్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారితో తనకు గల అనుబంధాన్ని తెలియజేయటముతో సభ ప్రారంభమయింది. అనంతరము శ్రీ ఆర్. గోపాలకృష్ణ – "మాస్టారు మహనీయులు", శ్రీమతి జయప్రద "ఆచరణలో ఆచార్యులు", శ్రీ యస్. బలరామయ్య "నా కాలేజి మాస్టార్–నా జీవిత మాస్టారు", డా॥ ఇ. చెన్నయ్య "మహాపురుషుని సాన్నిధ్య స్మృతులు", శ్రీ జయచంద్రారెడ్డి "ఆయన్నే అంటిపెట్టుకో" మొదలైన అంశాలపై మధ్యాహ్న భోజన సమయము వరకు అనుభూతితో కూడిన ప్రసంగాలు చేశారు. భోజన విరామ సమయంలో సూళ్ళూరుపేట శ్రీ రాజుగారి పర్యవేక్షణలోని బృందం భజన గీతాలు ఆలపించారు. అనంతరం శ్రీ జె.ధనుంజయ, శ్రీ దారా నాగేశ్వరరావు, శ్రీమతి యన్. కమలాదేవి, శ్రీ యన్. ప్రశాంత్, శ్రీ పి. శివారెడ్డి మొదలైనవారు తమ అనుభవాలు తెలియచేయగా, శ్రీ వి. సూర్యనారాయణ " ఈ అవకాశం మరలరాదు", శ్రీ శ్యామ్ ప్రసాద్ "మాస్టారుతో", శ్రీజి.జె. రామారావు "గురుస్తుతి ప్రభావం" అనే అంశాలపై ప్రసంగించటము జరిగింది. అనంతరము గండి క్షేత్రంలోని "భూమానందాశ్రమాధిపతి మాతాప్రతిభానందగారు "గురుతత్వము"పై సందేశము ఇచ్చారు. అనంతరము శ్రీ ఇ. వీరభద్రశర్మ "కడప అవధూతేంద్రస్వామి", శ్రీ జె.జయరామకృష్ణ "విన్నవి–కన్నవి" మొదలైన అంశాలపై రాత్రి 8 గంటల వరకు ప్రసంగించారు. అనంతరం శ్రీ జి.జె. జయరాం ఆధ్వర్యములో మాస్టారుగారి వీడియో ప్రదర్శన జరిగింది.

ఫిబ్రవరి 9వ తేదీ గురువారము ఉదయం కాకడ హారతితో కార్యక్రమాలు ప్రారంభమయి "శ్రీ సాయిలీలామృతము" సంక్షిప్త పారాయణ, సామూహిక గురుపూజలు అనంతరం 10 గంటలకు సభా కార్యక్రమాలు ప్రారంభమయినాయి. శ్రీ కె. కృష్ణమూర్తి "శ్రీ సాయిమాస్టర్' సత్సంగ పరిచయము చేయగా, అనంతరం శ్రీ యం.కె. ఆనంద వెంకటేశ్వర్లు "శరణాగత రక్షకుడు", శ్రీ వి.వి. పూర్ణచంద్రరావు "సాయిబాటలో మాస్టారు", శ్రీ గురుప్రకాష్ "గురువెందుకు?", శ్రీ ఆర్. గోపాల్ "మాస్టారు నిజతత్వము", శ్రీ కె.వి. దుర్గాప్రసాద్ "దైవం మానుషరూపేణ" అనే అంశాలపై ప్రసంగించగా, అనంతరం కడపజిల్లా మాస్టారుగారి పూర్వ విద్యార్థులను సభకు పరిచయము చేయటం జరిగింది.

మధ్యాహ్న భోజనానంతరం శ్రీ రాము, శ్రీ కె.వి.యస్. సూర్యనారాయణ, శ్రీ కె. శేషాద్రి, శ్రీ జి.వి. నాగరాజు, శ్రీ మోహన్‌రావు, శ్రీ మురళి, డాక్టర్ శ్రీమతి స్మిత మొదలైనవారు మాస్టారిగారితో తమ అనుభవాలను తెలియజేశారు. అనంతరం శ్రీ సిహెచ్. శ్రీనివాసులరెడ్డి "శ్రీ సాయినాధులు అల్లా వెలిగించిన దీపము", శ్రీ యస్. శ్రీనివాసులు "మాస్టారు అంటే దైవం", శ్రీమతి యన్. వసుంధర "మానవుడే మహనీయుడు", శ్రీ జి. రాజారెడ్డి ''నాకు తెలిసిన మాస్టారు'', శ్రీమతి యన్. రాజేశ్వరి "ఉపదేశామృతం", శ్రీ సి. థామస్‌రెడ్డి "కడప జిల్లా పర్యటనలో మాస్టారు" అనే అంశములపై ప్రసంగించారు.

19వ అఖిలాంధ్ర సాయిమాస్టర్ భక్తసమ్మేళనము, 2018 ఫిబ్రవరి 7, 8, 9 తేదీలలో నెల్లూరుజిల్లా గొలగమూడిలో అవధూత శ్రీ వెంకయ్యస్వామి వారి సన్నిధిలో, శ్రీమతి జయమ్మ, శ్రీ జయచంద్రారెడ్డి మరియు వారి సత్సంగ సభ్యుల సహకారముతో నిర్వహించబడుతుందని శ్రీ వి.వి. పూర్ణచంద్రరావు తెలియజేయగా, అనంతరం రాత్రి గం॥ 7.30 ని॥లకు శ్రీమతి సి. ప్రశాంతి వందన సమర్పణతో 18వ అఖిలాంధ్ర సాయిమాస్టర్ భక్తసమ్మేళనము అత్యంత వైభవోపేతముగా సంపూర్ణమయ్యింది.

## సమ్మేళన సంక్షిప్త విషయ విశేషాలు :

1. గత సమ్మేళనము మాస్టారు దర్శించిన మహనీయులు శ్రీపాకలపాటి గురువుగారి సన్నిధిలో జరుగగా ఒక నూతన వరవడికి కొనసాగింపుగా, మాస్టారు దర్శించిన కడప అవధూతేంద్రుల సన్నిధిలో, మతసామరస్యానికి ప్రతీకగా నిలచిన కడప పట్టణములో మాస్టారుగారితో అత్యంత సన్నిహితము కలిగిన సి. థామస్‌రెడ్డిగారి ఆధ్వర్యములో శ్రీ కె. కృష్ణమూర్తి మరియు వారి సత్సంగ సభ్యుల సంపూర్ణమైన సహకారముతో సమ్మేళనము ఆద్యంతము ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్వహించటము జరిగింది.

2. ఫిబ్రవరి 7వ తేదీనాటికే దూరప్రాంతాల నుండి అనేక మంది ప్రతినిధులతోకూడి స్థానికుల పూర్తి సహకారముతో ఊరేగింపు అత్యంత వైభవోపేతముగా జరిగింది.

3. సరియైన సమయపాలనతో, ఆద్యంతము ఆత్మీయత గోచరించేలా తగురీతిన వ్యాఖ్యానిస్తూ, చక్కటి సమయస్ఫూర్తితో శ్రీ థామస్‌రెడ్డి కుమార్తెలు ఇరువురు కార్యక్రమాన్ని సమన్వయం చేయటములో సఫలీకృతులయ్యారు.

4. ఒకరిద్దరు మినహా అందరు వక్తలు తమకు గల అనుభవంతో, అందరిలోనూ అనుభూతిని నింపేలా వారికిచ్చిన అంశాలను స్పృశించారు. వక్తల కొరకు ఎంపిక చేసిన అంశాలు, మాస్టారిగారి ఔనత్యాన్ని గురించి తెలియని ఎన్నో ఉన్నత విషయాలు తెలియజేసేవిగా ఉన్నాయి.

5. 7వ తేదీ సాయంత్రం నుండి 9వ తేదీ సాయంత్రం వరకు చెవులకు ఆధ్యాత్మిక విందుతోపాటు, శరీరానికి కావలసిన చక్కటి భోజన ఫలహారాలు ఏర్పాటు చేశారు. ఎన్నో వ్యయప్రయాసలకు లోనయ్యి, సుదూర ప్రాంతాలనుండి సమ్మేళనానికి విచ్చేసిన వారికి సాదర ఆహ్వానంతోపాటు, చక్కటి భోజన, వసతులు ఏర్పాటు చేయటములో నిర్వాహకులు కృతకృత్యులయినారు.

6. సమ్మేళనము సందర్భముగా వివిధ సంస్థల పుస్తక ప్రదర్శన, అమ్మకాము ఏర్పాటు చేయటం జరిగింది. శ్రీ గురుపాదుకా పబ్లికేషన్ వారి ఆధ్వర్యములో శ్రీ మాస్టారుగారి రచనలు 35 శాతం తగ్గింపు ధరతో విక్రయించటము జరిగింది.

7. శ్రీ శిరిడీసాయి సేవాట్రస్టు - ఉక్కునగరం వారు ఏర్పాటు చేసిన దత్తావతారుల, అవధూతల, మహాత్ముల పాదుకలు, దివ్య వస్త్ర, వస్తు సముదాయము భక్తజనులు విశేషముగా దర్శించటమే కాక, మరుసటి రోజు, అపురూపమైన వాటి దర్శనార్థము తమ తోటి వారిని కూడ తీసుకురావటం జరిగింది. పాదుకల ఏర్పాటుకు సమ్మేళన నిర్వాహకులు తగురీతిన ఏర్పాట్లు చేశారు.

8. సమ్మేళనము అనంతరము తిరుగు ప్రయాణమైన వారికి ఆహార పొట్లాలను అందించి, చివరి వరకు తమ అతిథిసేవలను కార్యకర్తలు కొనసాగించారు.

9. శ్రీ పాకలపాటి గురుసన్నిధి, శ్రీ కడప అవధూతేంద్రస్వామి సన్నిధి తరువాత 19వ అఖిలాంధ్ర సాయిమాస్టర్ భక్తసమ్మేళనము మాస్టారు దర్శించిన మహాత్ములు అవధూత శ్రీ వెంకయ్యస్వామి సన్నిధి గొలగమూడిలో నిర్వహించటానికి శ్రీ జయచంద్రారెడ్డి దంపతులు ముందుకు రావటం ఒక చక్కటి పరిణామానికి తమ సహకారాన్ని కొనసాగించినట్లు అవుతున్నదని, విచ్చేసిన ప్రతినిధులు భావించటముతోపాటు, 2019లో జరిగే 20వ అఖిలాంధ్ర సాయిమాస్టర్ భక్తసమ్మేళనము, గుంటూరులోని సాయిమాస్టర్ భక్తబృందము నిర్వహించటానికి ముందుకు వచ్చారు. అయితే వారి సహకారముతో ఆ కార్యక్రమము గుంటూరుజిల్లాలోని అయోధ్యస్వామి సన్నిధిలో జరుగుతే మాస్టారి ఆశయాలను మరింతగా, మరింతమంది చేరువచేయుటానికి అవకాశముంటుందని ఎక్కువ మంది తమ అభిప్రాయము తెలియజేశారు. వేచి చూద్దాము. తగురీతిన ప్రేరేపించి నడిపించేది మాస్టారే గనుక, వారు ఆదేశించిన మార్గములో అందరమూ కలసి ముందుకు సాగటానికి సంసిద్ధులవుదాము. తిరిగి 2018 ఫిబ్రవరి 7, 8 మరియు 9 తేదీలలో నెల్లూరుజిల్లా గొలగమూడిలో జరిగే 19వ సమ్మేళనములో మరింత స్ఫూర్తితో, మరింత మంది సత్సంగ సభ్యులతో తిరిగికలుద్దాము.

సమీక్ష : **శ్రీమతి 'జ్యోతిర్మయి'**, విశాఖపట్నం

## పండుగలు - పర్వదినాలు

### ఏప్రిల్ - 2017

3 పూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారి ఆరాధనోత్సవము (తిథి ప్రకారము)

5 శ్రీరామ నవమి

6 మహద్గురు శ్రీ పూర్ణానందస్వామి ఆరాధనోత్సవము

9 మహావీర జయంతి

12 పూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారి ఆరాధనోత్సవము (తేదీ ప్రకారము)

సాయి భక్త శ్రీ శివనేశన్ స్వామి జయంతి(తేదీ ప్రకారము)

14 భగవాన్ శ్రీ రమణ మహర్షి ఆరాధనోత్సవము

29 అక్షయ తృతీయ
శ్రీ సింహాచలేశ్వరుని నిజరూప దర్శనం-సింహాచలం, వైజాగ్

28,29&30 దశమ అఖిలాంధ్రసాయి భక్త సమ్మేళనము
గేదెల బంద (గిరిజన గ్రామము), విశాఖ జిల్లా

### మే

6 మొగిలిచర్ల శ్రీ దత్తాత్రేయ స్వామి ఆరాధనోత్సవము

10 బుద్ధ జయంతి, హజరత్ మొహిద్దీన్ చిస్తీ (అజ్మీర్) ఆరాధనోత్సవము

15 శ్రీ ఉపాసనీ బాబా జయంతి (తేదీ ప్రకారము)

21 హనుమజ్జయంతి

25 పేద విద్యార్థినీ విద్యార్థులకు పుస్తక, వస్త్ర బహూకరణ మరియు వివిధ సేవా కార్యక్రమములు (ఉక్కునగరం)

### జూన్

1 అవధూత శ్రీ చివటం అమ్మ ఆరాధనోత్సవము

7 అవధూత శ్రీ నాగమునీంద్ర స్వామి ఆరాధనోత్సవము అనంతసాగరము (తేదీ ప్రకారము)

9 శ్రీ దామరాజు వేంకటరామ యోగీంద్రులు (శ్రీ పాకలపాటి గురువుగారు) జయంతి - నర్సీపట్నం

25 పూరీ జగన్నాధుని రధయాత్ర

26 శ్రీ వాసుదేవానంద సరస్వతీ స్వామి ఆరాధనోత్సవము
రంజాన్

### జూలై

1 శ్రీ గులాబ్ బాబా జయంతి - కాటేల్

7,8&9 గురుపూర్ణిమ మహోత్సవము - ఉక్కునగరం

9 గురుపూర్ణిమ

17 దక్షిణాయన పుణ్యకాలము ప్రారంభం

# జన్మదిన శుభాకాంక్షలు

ఏప్రిల్ 6వ తేదీన ఎన్.టి.పి.సి. పరవాడలో జన్మదినము
జరుపుకుంటున్న శ్రీ బి. చంద్రశేఖర్,
శ్రీమతి బి.వి. సుశీల ల కుమార్తె అయిన
**చి॥ సాయి గౌతమి** కి
శ్రీ దత్తసాయి మాస్టర్ తమ కృపానుగ్రహము
అందించాలని కోరుతూ **సద్గురువాణి** తన
శుభాకాంక్షలందజేస్తున్నది.

ఏప్రిల్ 17వ తేదీన విశాఖపట్నంలో
జన్మదినము జరుపుకుంటున్న శ్రీ కె. కామేశ్వరరావు,
శ్రీమతి సత్యగౌరిల కుమారుడైద
**చి॥ వెంకట సాయి శ్రవణ్** కు
జూన్ 1వ తేదీన పెళ్ళిరోజు జరుపుకుంటున్న
**శ్రీ కె. కామేశ్వర రావు, శ్రీమతి సత్యగౌరి** దంపతులకు
శ్రీ దత్తసాయి మాస్టర్ తమ కృపానుగ్రహము అందించాలని
కోరుతూ **సద్గురువాణి** తన శుభాకాంక్షలందజేస్తున్నది.

విశాఖపట్నం, గాజువాక, శ్రీనగర్, అఫీషియల్ కోలనీలో
ఏప్రిల్ 23న జన్మదినం జరుపుకుంటున్న
**శ్రీ అల్లు శ్రీరాములు నాయుడు, శ్రీమతి అరుణ కుమారి** ల
కుమార్తె చి॥ **కావ్యశ్రీ** కు
మరియు ఏప్రిల్ 26న జన్మదినం జరుపుకుంటున్న
కుమారుడు చి॥ **ధనుష్ కుమార్** కు
శ్రీ దత్తసాయి మాస్టర్ తమ కృపానుగ్రహము అందించాలని
కోరుతూ **సద్గురువాణి** తన శుభాకాంక్షలందజేస్తున్నది.

మే 1వ తేదీన ఉక్కునగరంలో పెళ్లిరోజు
జరుపుకుంటున్న **శ్రీ చెబోలు త్రినాధరావు**
**శ్రీమతి కృష్ణవేణి** దంపతులకు మరియు
మే 1వ తేదీన జన్మదినం జరుపుకుంటున్న
**చి॥ వరుణ్ కుమార్** కు
శ్రీ దత్తసాయి మాస్టర్ తమ కృపానుగ్రహము
అందించాలని కోరుతూ **సద్గురువాణి** తన
శుభాకాంక్షలందజేస్తున్నది.

## పెళ్ళిరోజు శుభాకాంక్షలు

**ఏప్రిల్ 2వ తేదీన బొబ్బిలిలో పెళ్ళిరోజు జరుపుకుంటున్న**
**శ్రీ ఎ. జీవితేశ్వర రావు, శ్రీమతి ఎ. ఇందిర** లకు
శ్రీ దత్తసాయి మాస్టర్ తమ కృపానుగ్రహము
అందించాలని కోరుతూ **శ్రీ భరద్వాజ సద్గురువాణి**
తన శుభాకాంక్షలందజేస్తున్నది.

మే 11వ తేదీన విశాఖపట్నంలో
జన్మదినము జరుపుకుంటున్న శ్రీ జి. జగన్నాధరావు,
శ్రీమతి జి. వనజ గార్ల కుమారుడైన
**చి॥ వెంకట సాయి సుజిత్** కు
శ్రీ దత్తసాయి మాస్టర్ తమ కృపానుగ్రహము
అందించాలని కోరుతూ **సద్గురువాణి** తన
శుభాకాంక్షలందజేస్తున్నది.

మే 18వ తేదీన ఉక్కునగరంలో
జన్మదినము జరుపుకుంటున్న శ్రీ వి. గంగాధర్
శ్రీమతి వి. సూర్యకుమారిల కుమారుడైన
**చి॥ వి.ఎమ్. సాయి సంతోష్ కుమార్** కు
శ్రీ దత్తసాయి మాస్టర్ తమ కృపానుగ్రహము
అందించాలని కోరుతూ **సద్గురువాణి** తన
శుభాకాంక్షలందజేస్తున్నది.


**STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS OF SRI BHARADWAJA SADGURUVANI**

**(Quarterly)**
**Form IV**
**(See Rule 8)**

| | | |
|---|---|---|
| 1. | Name of the Publication | : **SRI BHARADWAJA SADGURUVANI** |
| 2. | Periodicity of its publication | : **QUARTERLY** |
| 3. | Printer's Name | : **V.S. LAKSHMI BRAMARAMBA** |
| | Nationality | : **INDIAN** |
| | Address | : **SRI BHARADWAJA PUBLICATIONS** Qtr No. 206/A, Sector-8, Ukkunagaram, Visakhapatnam-32. |
| 4. | Publisher's Name | : **V.S. LAKSHMI BRAMARAMBA** For Sri Bharadwaja Publications |
| | Nationality | : **INDIAN** |
| | Address | : **Qtr. No. 206/A, Sector - 8, Ukkunagaram, Visakhapatnam-32.** |
| 5. | Editor's Name | : **V.V. POORNACHANDRA RAO** |
| | Nationality | : **INDIAN** |
| | Address | : **SRI SHIRDI SAI SEVA TRUST, Ukkunagaram, , Visakhapatnam-32.** |

6. Name and address of Individuals :
Who own the News Paper and Partners and share holders holding more than one Percent of the total capital.

**SRI BHARADWAJA PUBLICATIONS**
**Ukkunagaram, Visakhapatnam - 32.**

I.V.S. Lakshmi Bramaramba, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belife.

VISAKHAPATNAM
Date : 01-04-2017

**Sd/- V.S. LAKSHMI BRAMARAMBA**

## పెళ్ళిరోజు శుభాకాంక్షలు

**జూన్ 7వ తేదీన వెంకటాపురం గ్రామంలో**
**పెళ్ళిరోజు జరుపుకుంటున్న**



**శ్రీ ఎస్. చంద్రమౌళి**
**శ్రీమతి ఎస్. సునీత** దంపతులకు
శ్రీ దత్తసాయి మాస్టర్ తమ కృపానుగ్రహము
అందించాలని కోరుతూ **సద్గురువాణి** తన
శుభాకాంక్షలందజేస్తున్నది.

---

ప్రొ॥ వి. సత్యన్నారాయణ
Cell : 9440112816
9246636624



# సాయి తేజ
# మార్బుల్స్ & టైల్స్

**సరస్వతి థియేటర్ వెనుక,**
**గొంటివీధి, శ్రీకాకుళం.**

---

WALL CARE
White Cement Based Putty

**M.S.R. GUPTA**
Partner



# AYYAPPA ENTERPRISES

**Deepamahal Side, Srikakulam - 532 001.**
**Ph : 221733 (S), Cell : 9440061911**

***Dealers in :***
**Birla White Cement, Novapan, Royale Touche Laminates, Masaiq Chips, PVC Doors, Plywood & Cine Arc Carbons**

---

మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు



## శ్రీరామనవమి శుభాకాంక్షలు

# శ్రీ కృష్ణా గ్రాఫిక్స్

**చౌక్‌బజార్, శ్రీకాకుళం**
**ప్రొ॥ మావూరు కృష్ణారావు**
**9440002025**

**అన్ని రకముల ప్రింటింగ్ వర్క్‌లు చేయబడును.**



**M. Gouri Sankara Rao**, M.B.A.
Proprietor
Cell : 9441180684

# JAI HANUMAN ENTERPRISES

**H.O. : SRIKAKULAM**
D.No. 7-3-17/A, Main Road, Gonti Street,
SRIKAKULAM - 532 001. (A.P.)

**B.O. : PALAKONDA**
Beside RTC Bus Depot, Srikakulam Road,
PALAKONDA. (A.P.)

**Branded Tiles are available**
in (598x598, 1000x1000, 598x1198, 795x795, 300x600 Sizes)

**Besides Ceramic Tiles and Parking Tiles etc.**






ప్రొ॥ గురుగుబెల్లి నారాయణరావు
సెల్ : 9959439859, 9440745122

# సాయి తేజ జ్యూయలరీస్

**బంగారం, వెండి నగల వ్యాపారం**

పెట్రోమాక్స్ వీధి, శ్రీకాకుళం-532001.

91.6 KDM ఆభరణముల తయారీ మా ప్రత్యేకత



జై గురుదేవ
కృష్ణమ్‌వందే జగద్గురుమ్



శ్రీరామనవమి
శుభాకాంక్షలు



కర్నేన అశ్వని శ్రీనివాస్
(మార్బుల్ శ్రీను)

# శ్రీ సాయి పల్లవి మార్బుల్స్, గ్రానైట్స్ & టైల్స్

ఐ.డి.బి.ఐ. బ్యాంక్ వెనుక, సానా వీధి,
శ్రీ అపార్ట్‌మెంట్స్ ఎదురుగా, శ్రీకాకుళం.
సెల్ : 9440168399, 9010533566

మా వద్ద మార్బుల్స్, గ్రానైట్స్, టైల్స్
హోల్ సేల్ రేట్లకే రిటైల్‌గా లభించును

మా ప్రత్యేకత గ్రానైట్ & మార్బుల్స్‌కు
సంబంధించిన డిజైనింగ్ వర్క్స్ చేయబడును.



9440153738
9441072736
9246453738

మాచర్ల హరి
M.N. ఆంజనేయులు

# ఓం శ్రీ సాయి మార్బుల్స్


ఒన్-వే ట్రాఫిక్ రోడ్, Opp. I.D.B.I. బ్యాంక్,
మాధవ మోటార్స్ దరి, శ్రీకాకుళం.

*: మా వద్ద :*
అన్ని రకముల మార్బుల్స్, గ్రానైట్స్,
టైల్స్ మరియు ఎలివేషన్ టైల్స్ సరసమైన
ధరలకు లభించును.

మా ప్రత్యేకత : **శ్రీ సాయినాథుడు** మరియు
సకల దేవతల విగ్రహములు మీ ఆర్డరుపై
సప్లయి చేయబడును.

# మాతృ స్వరూపిణి అవధూత శ్రీ చివటం అమ్మ

చివటం, తణుకుకి దగ్గరగా ఉన్న ఒక పల్లెటూరు. సస్యశ్యామలమై, నిత్య కళ్యాణం పచ్చతోరణంగా ఉండే ఆ పవిత్ర గ్రామంలో రామమందిరానికి ఆనుకొని ఉన్నకుటీరంలో అమ్మ తమ చివరి రోజులలో ఉంటూ గడిపారు. ఆచార్యుల వారి ఆదేశానుసారం గ్రామస్థులు, అమ్మను – ఆస్థలంలోనే సమాధి చేసారు. అమ్మ భౌతిక దేహ బద్ధురాలు కాదు.పరిపూర్ణ జ్ఞాని. అవధూత సాంప్రదాయానికి చెందిన అమ్మగారు దిగంబరి. ఈనాటికి, నిత్యసత్యులై, తమను ఆశ్రయించిన వారిని, సన్మార్గంవైపుకి నడిపించే, మహాత్ములలో అమ్మగారు ఒకరు. ముముక్షులైన ప్రతి ఒక్కరూ దర్శించ తగ్గ పవిత్రస్థలం చివటం.



అమ్మ ఎవరికీ ఉపన్యాసం గాని, బోధగా గాని ఏమీ చెయ్యలేదు. అప్పుడప్పుడు భగవన్నామమూ, ధ్యానమూ చేసుకోమని అక్కడివారికి చెప్పేవారు. అమ్మ దర్శనార్థం వచ్చేవాళ్ళని భగవద్గీత వినమనేవారు. అందరూ తెస్తూండే ప్రసాదాన్ని, అక్కడివారందరికీ పంచిపెడుతూ, తాను భిక్షచేసి తెచ్చిన అన్నప్రసాదాన్ని, కొద్ది మందికి దగ్గర కూర్చొని తినిపిస్తూ, వట్టి కబుర్లతో కాలక్షేపం చేయవద్దని శ్రవణం చెయ్యమని మందలిస్తూ పగలంతా భక్తులమధ్య ఉంటూ ఉండేవారు. అందరి యోగక్షేమాలు తానొక సామాన్య వ్యక్తిలాగానే విచారిస్తూ, బాధపడేవాళ్ళతోబాధ పంచుకుంటూ, పేదవాళ్ళకు మాటరూపంగా సలహాలు ఇచ్చి, ఎవరికైనా ఆపదలు వస్తుంటే ముందు తాను తెలుసుకొని, అన్నప్రసాదం పెట్టి, వారిని ఆ కష్టాల నుంచి తప్పించి, అందరికీ సుఖశాంతులు ప్రసాదించేవారు. అమ్మ తానుగా మహిమలు చేయలేదు. ఆ తల్లి సన్నిధిలో అందరూ ఎంతో చనువుగా, మానసికంగా ఏ వికార ప్రవర్తన లేకుండా మసలేవారు. నలుగురి మధ్యనే ఉండి అమ్మ, మనందరికంటే వేరు అనే భావం ఎవ్వరికీ కలగనివ్వలేదు. అరుదుగా నవ్వేవారు. నవ్వితే ముత్యాలు రాలతాయి అనేటట్లు ఆ నవ్వే సమయంలో ఎంతో తేజస్సు కనిపించేది, ఆమె ముఖం ఎంతో ఆనందంగా ఉండేది. అమ్మను దర్శించిన మహనీయులు అమ్మ అత్యున్నత స్థితియందు ఉన్నవారని గుర్తించేవారు. మాష్టరుగారు అట్టి మహనీయురాలి దర్శనం దుర్లభం అనీ, అమెను దర్శించమని తన వద్దకు వచ్చే భక్తులకు చెప్పేవారు.

అమ్మ ఇష్టదైవం శ్రీ రామచంద్రమూర్తి, రామనామ స్మరణ నిరంతరం చేసేవారట అమ్మ. ''రోమరోమాంచిత రామన్నామప్రియ" అని అమ్మగురించి ఒక మహనీయులు అన్నారు. అందరికీ అమ్మ రామనామం చెప్పేవారు. కఠినమైన సాధనలు, ఎక్కువగా ఎందరో మహనీయులను చూడటం వద్దనే వారు.వారు మహనీయులు వీరు మహనీయులు అంటూ ఉంటారు. మనం మహనీయులు అయ్యేది ఎప్పుడో అని ఆలోచించరు అనేవారు. ఆ శ్రీ రామచంద్రమూర్తి మీద భక్తి చేతనో ఏమో! ఆయన ఆలయం వెనుకే ఒక కుటీరం నిర్మించుకుని, సమాధి పర్యంతం అందులోనే ఉండి పోయారు అమ్మ.

మాస్టరుగారిని పెద్దబాబు అని పిలిచేవారు. ఎప్పుడూ పేరు పెట్టి పిలవలేదు. వారితో సంభాషించనూలేదు. మౌనమే వారి సంభాషణ. మాష్టారుగారు వస్తున్నారంటే, వేన్నీళ్ళు దగ్గరనుండి పెట్టించి, తనే ఎంతో ఆనందంగా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసేవారు అమ్మ. మాష్టారుగారి దగ్గరనుంచి వచ్చిన సాయి భక్తులందరినీ ఎంతో ఆదరించేవారు అమ్మ. "ఎంతో గొప్ప వాళ్లను తయారుచేస్తున్నాడే బాబు" అని అనేవారు. మాష్టారి గారి దర్శనానికి వెడుతున్నామని చెబితే, ఎంతో ఆనందంగా, ప్రసాదాలు కట్టి ఇచ్చి, తప్పక వెళ్ళిరండని, ఎంతగానో ప్రోత్సాహించి పంపేవారు. విద్యానగర్ ఆలయ కుంభాభిషేక సందర్భంలో తన సన్నిహితులనందరినీ వెళ్ళమని ప్రోత్సాహించారు. వెళ్ళిన వాళ్ళందరినీ ఎంతో అభినందించారు.

శ్రీ సాయి లీలామృతం పారాయణ చేస్తూంటే శ్రద్ధగా వినేవారు. 'బాబు ఎంత కష్టపడి రాశాడో' అని అనేవారు. ఉన్నదానితో తృప్తిపడి, భగవన్నామం చేసుకోమని చెప్పేవారు. అదే ధ్యానాన్ని, మోక్షాన్ని ప్రసాదిస్తుందనీ అనేవారు.

మహిమలు ప్రసాదించేవారిని అమ్మ నిరసించలేదు. కాని, వారి ధర్శనార్థం వెడతానంటే "ఒకసారి చూస్తే చాలు" మళ్ళీ మళ్ళీ ఎందుకూ" అని అనేవారు. ప్రతి శనివారమూ, గోవింద నామాలు చదివించేవారు. 'తానూ అందులో పాల్గొనేవారు. అవి పూర్తవగానే ఎంతో సంతోషంతో ప్రసాదాలను, పిల్లలకీ, పెద్దలకీ పంచేవారు.

కరుణామూర్తి అయిన అమ్మ తన ఆఖరి రోజులలో, ఒకరోజు సాయంత్రం అందరికీ విభూది స్వయంగా పెట్టారు. హారతి ఇప్పించారు. 08-6-81 జ్యేష్ఠ శుద్ధ సప్తమి సోమవారము నాడు అమ్మ తన భౌతికదేహం వీడి రాముడిలో లీనమయ్యారు. నేటికి చివటంలోని అమ్మసమాధి దర్శించి పునీతులవుతున్నవారెందరో కలరు. (జూన్ 1వ తేదీ జ్యేష్ఠ శుద్ధ సప్తమి, శ్రీ చివటం అమ్మ ఆరాధనోత్సవము సందర్భముగా ప్రత్యేక వ్యాసం).

చివటం గ్రామం, పశ్చిమ గోదావరి జిల్లాలో తణుకు పట్టణానికి 7 కి.మీ. దూరంలో ఉంది.

సేకరణ : **శ్రీమతి వి.యస్.లక్ష్మి**

# మాస్టారు చూపిన మహాత్ములు

"సాయి అంటే ఐదున్నర అడుగుల మనిషి శిరిడీలోనే ఉన్నాడు అని అనుకునేవారు నన్నసలు చూడనట్లే, నీవు చూసేదంతా కలసి నేను. నా ఈ భౌతికదేహం నుంచి నా గురువు నన్నెప్పుడో విడుదల చేశాడు" అన్నారు ఆధ్యాత్మిక ప్రపంచానికి చక్రవర్తి అయిన శ్రీ శిరిడీసాయినాధుడు. అనటమే కాకుండ, సకల దేవత, మహాత్ములు, జీవులు చివరకు జడస్వరూపమైన తన చిత్రపటము కూడ తన స్వరూపమేనని ప్రత్యక్ష నిరూపణ చేసి జగద్గురువై భాసిస్తున్నారు శ్రీ శిరిడీసాయిబాబా. ఏ మహాత్ముడినైనా, జీవినైనా ఆదరించినా, ఈసడించినా అది తనకు చేసినట్లేనని ఎందరో భక్తులకు ప్రత్యక్ష అనుభవమిచ్చారు శ్రీ సాయిబాబా.



సర్వత్రా వ్యాపించి ఉన్న చైతన్యమే ఆ యా సందర్భాన్ని అనుసరించి, ఆ యా ప్రదేశాలలో అనేక రూపాలలో ప్రకటమై, తన అవతార కార్యక్రమాన్ని నెరవేరుస్తుంది. అది గుర్తెరిగి జీవించటవే సాధనలో ప్రధమ సోపానము. అది మరచి, తన గురువును, ఒక రూపానికే పరిమితం చేసుకొని, జీవించినప్పుడు సద్గురువు యొక్క విశ్వ వ్యాపకత్వాన్ని సంపూర్ణముగా అవగతం చేసుకో లేకపోవడం జరుగుతుంది. అది తెలియజేయటానికే "అందరిలో నన్ను చూచువాడు నాకెంతో ఇష్టుడు"అని అంటారు సాయి. "నీవు చూసేదంతా కలసి నేను" అని చెప్పిన సాయినాధుడి విశ్వ తత్వాన్ని, చైతన్యాన్ని, అనుభవైక్యమైన పూజ్య శ్రీ ఆచార్య ఎక్కిరాల భరద్వాజగారు ఎందరో సాయి స్వరూపులైన అవధూతలను, మహాత్ములను తాను దర్శించటమే కాక, సాయి భక్తులకు, సత్సంగ సభ్యులకు కూడ అంతటి మహత్తర అవకాశాన్ని పొందే మార్గాన్ని తెలియజేసి, లక్షలాది మందిని నిర్దుష్టమైన సాయిమార్గములో నడిపిస్తూ, మార్గదర్శకులై "సాయిమాస్టర్"గా వినుతికెక్కారు. వారు చూపిన మార్గంలో పయనం చేస్తున్న మేము శ్రీగురుచరిత్ర, శ్రీ సాయిలీలామృత పారాయణ ద్వారా ఎందరో అవధూతల, మహాత్ముల ప్రత్యక్ష దర్శన, స్పర్శన ఆశీస్సులు పొందటము జరిగింది. నేటికీ జరుగుతున్నది. ఇది ఎందరో "సాయిమాస్టర్" భక్తుల ప్రత్యక్ష అనుభవం. ఆ దిశలోనే ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ గారి అనుగ్రహ ఆజ్ఞ మేరకు, గత 11 సంవత్సరాలుగా, ప్రతి సంవత్సరము మాఘబహుళ పాద్యమి నాటికి శ్రీశైలములోని పాతాళగంగ వద్ద శ్రీగురుచరిత్ర సప్తాహ పారాయణ ముగించి, సాయి స్వరూపులైన మహద్గురు శ్రీ పూర్ణానందస్వామి వారి దర్శన ఆశీస్సులు పొందటము జరుగుతున్నది. చివరి సప్తాహ పారాయణ 2000 సంవత్సరము ఫిబ్రవరి 14న ఒంగోలు మాస్టారుగారి "భరద్వాజ బృందావనము" (మాస్టారి సమాధి మందిరము) వద్ద ప్రారంభించి, చివరిరోజు పారాయణ నిమిత్తము శ్రీశైలము చేరి, 20వతేదీ పాతాళగంగ వద్ద శ్రీగురుచరిత్ర 12వ సాప్తాహము సద్గురు కృపతో పరిపూర్ణము చేసుకున్నాము. అటుపిమ్మట చేయవలసింది, పొందవలసింది, మహద్గురు శ్రీ పూర్ణానందస్వామి దర్శన ఆశీస్సులు. మేము ఒంగోలు బయలుదేరే నాటికే స్వామివారు అనారోగ్య పరిస్థితుల దృశ్యా గత కొన్ని రోజులుగా హైదరాబాదులోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుచున్నారని, ఇప్పట్లో శ్రీశైలములోని సున్నిపెంట ఆశ్రమమునకు వచ్చే పరిస్థితి లేదని మాకు తెలిసింది. అయినప్పటికి సద్గురువుపై భారంవేసి, ప్రయత్నించటం మావంతు, అనుగ్రహించటము వారి వంతు అని రెండు బస్సులలో ఫిబ్రవరి 19వ తేదీ శ్రీశైలము చేరిన మేము, 20వతేదీ పాతాళగంగవద్ద పారాయణ ముగించి, సున్నిపెంట ఆశ్రమానికి బయలుదేరటానికి సంసిద్ధమైనాము. అందరి మనస్సులో ఒక్కటే ఆలోచన. మాస్టారి ఆజ్ఞపై గత 11 సంవత్సరాలుగా స్వామివారి దర్శన ఆశీస్సులు పొందుతున్న మనకు ఈ సంవత్సర దీక్ష ముగింపు సమయములో స్వామివారి భౌతిక దర్శన, ఆశీస్సులు లభించవా! అని ప్రతి వారి మనస్సు తొలుస్తున్న ప్రశ్న, అయినప్పటికి బస్సులో అందరము పాతాళగంగ నుంచి సున్నిపెంట బయలుదేరటానికి సిద్ధమైనాము. ఇంతలో శ్రీ రావుగారు నావద్దకు వచ్చి, "ఇప్పుడే నాకు ఒక సమాచారము అందింది. తీవ్ర అనారోగ్యములో ఉన్న స్వామి వారిని డాక్టర్లు సూచన మేరకు హైదరాబాదు నుంచి, శ్రీశైలానికి తరలించారు. బహుశ ఈపాటికి స్వామి వారు ఆశ్రమము చేరి ఉంటారు అయితే, స్వామి వారి ఆరోగ్యరీత్యా ఎవరినీ స్వామివారి సన్నిధానమునకు అనుమతించటం లేదు అని నాకు ఇప్పుడే తెలిసింది" అన్నారు. ఆమాట వింటూనే అందరిలో ఒక రకమైన

ఉద్విగ్న పరిస్థితి ఏర్పడింది. సున్నిపెంట ఆశ్రమములో స్వామివారు ఉన్నారు, అంటే వారికి చేరువలో మనము అందరము ఉన్నాము, అయితే వారి దర్శన భాగ్యమునకు అవకాశము లేదు, అయినప్పటికి, స్వామివారి సన్నిధిని అనుభవించబోతున్నామని ఆశతో, అందరము స్వామివారి ఆశ్రమమునకు చేరేము. అప్పటికే స్వామివారు విచ్చేసిన విషయము తెలిసిన భక్తులు తండోపతండాలుగా ఆశ్రమానికి చేరేరు. ఆశ్రమ ప్రాంగణముతోపాటు వీధికూడ భక్తజన సందోహముతో నిండిపోయింది. అందరి హృదయాలలో పెల్లుబికే భావోద్వేకాలు వారి ముఖాలలో ప్రస్ఫుటమవుతున్నాయి. ఒక్కొక్కరిని దాటుకుంటూ, మేము ఆశ్రమ ఆఫీసు వరకు చేరగలిగేము. "స్వామి వారికి ఎట్లా ఉంది? వారిని దర్శించుకునే అవకాశము లేదా? అయితే ఎప్పుడు వారి దివ్యమంగళ రూపాన్ని దర్శించి తరిస్తాము? అందరి బాధలు తొలగించే వారే అనారోగ్యమునకు లోనయితే, అసహాయులమైన మన కర్తవ్యం ఏమిటి ? స్వామి శ్రీఘ్రముగా ఆరోగ్యవంతులవటానికి మనమేమి చేయాలి? ఏమి చేయగలము" అంటూ, ప్రతి ఒక్కరూ తమలోతామే మాట్లాడుకుంటూ, ప్రశ్నించుకుంటున్నారా అన్నట్లుగా ఉంది అక్కడి వాతావరణం ప్రశాంతముగా ఉన్న గంభీరముగా గోచరించే ఆ ఆశ్రమ ప్రాంగణములో. ఆశ్రమ కార్యాలయము దాటి లోపలలికి ఎవరినీ అనుమతించటం లేదు. స్వామివారికి అంతరంగీకులైనవారు హడావిడిలో లోపలికి బయటకు తిరుగుతున్నారు. ఇంతలో అటుగా వస్తున్న బి.ఆర్.కె గారు మమ్ములను చూసి, ఒక్కక్షణం మావైపుకు వచ్చి, "అప్పుడే ఒంగోలు నుంచి ఇక్కడకు ఎట్లా రాగలిగేరు, స్వామివారు ఇక్కడకు వచ్చేవరకు మాకే తెలీయదు", అంటూ ప్రశ్నించగా, శ్రీరావుగారు క్లుప్తముగా విషయము అంతా వివరించారు. అది విన్న బి.ఆర్.కె గారు ఒక్కక్షణం మౌనం వహించారు. వారి వదనములో ఆశ్చర్యం తాండవిస్తున్నది, వెంటనే ఆయన "ఇప్పటి పరిస్థితిలో ఎవ్వరినీ లోపలికి అనుమతించకూడదని, వైద్యుల సూచనే కాకుండా, ఆశ్రమ నిర్వాహకుల అభిప్రాయము కూడ. ఏవిషయములోనైనా మనము నిమిత్త మాత్రులము. సర్వశక్తిమయులైన వారి లీలావిలాసము అంచనా వేయటము సామాన్యులకు కానిపని, అయితే వారి లీలాసంకల్పమయిన చర్యలలోని అంతరార్థాన్ని గ్రహించటానికి ప్రయత్నిస్తూ, వారి ఆదేశాల్ని, తు.చ. తప్పకుండా పాటించటము మన కర్తవ్యం. ఇన్ని సంవత్సరాలుగా ఇంతవరకు నడిపించినవారు, ఇకముందు కూడ నడిపించకపోరు, అయితే అది ఏరూపములో, ఏవిధముగా చేస్తారో తెలీయని మనము, అంతవరకు వేచి ఉండక తప్పదు. కనుక మాస్టారి ఆజ్ఞను అనుసరించి ప్రయత్నాన్ని కొనసాగిస్తున్న మీకు, వారి అనుగ్రహా ఆశీస్సులు ఏ రూపములో ఏ విధముగా లభిస్తాయో నేను చెప్పనవసరం లేదు, కొంచెం ఓపిక పట్టండి" అన్న భావం బి.ఆర్.కె గారు క్లుప్తంగా పలికిన మాటల్లో నాకు స్ఫురించింది. నాలోని భావాన్ని రావుగారితో పంచుకుంటూ, అందరము స్వామి వారి దర్శన భాగ్యానికై ఎదురుచూస్తున్నాము. ఇంతలో మధ్యాహ్న భోజన గంట మ్రోగింది. ఆశ్రమములోని వారు బయటకు వచ్చి "స్వామి వారి దర్శనము ఇప్పట్లో సాధ్యపడదు కనుక, మీరందరూ దయచేసి భోజనశాలకు వెళ్ళి అన్నప్రసాదం తీసుకొని రండి" అంటూ విజ్ఞప్తి చేయటముతో ఒక్కొక్కరే అన్నపూర్ణాలయమువైపు కదలసాగేరు. హృదయము భారము కాగా ఆకలిలేని స్థితిలో నామస్మరణ చేసుకుంటూ ఒక చెట్టునీడన నిల్చుండిపోయాము మేము. ప్రతి క్షణము ఒక యుగములా భారముగా గడుస్తున్నది. ఇంతలో బి.ఆర్.కెగారు మావద్దకు వచ్చి "మీరు చేసిన పారాయణ ఫలితం వృధాపోలేదు స్వామి దర్శనంకోసం నా ప్రయత్నం చేస్తున్నాను, ఆపై వారి కృప" అంటూ లోపలికి వెళ్ళేరు. మా గుండె చప్పుడు మాకే వినిపించేంత నిశ్శబ్దములో ఉండిపోయాము. నెమ్మదిగా ఆశ్రమ తలుపు ఒరగా తెరచుకుంది. బి.ఆర్.కె గారు బయటకు వచ్చి "మీపై స్వామి అనుగ్రహముంది. పారాయణ చేయటానికి మీతో ఒంగోలునుండి వచ్చిన వారందరు నిశ్శబ్దముగా నావెంట త్వరగారండి, మిగిలిన వారు భోజనశాలనుండి వచ్చేలోపల మీరు త్వరతిగతిన బయటకు రావాలి" అంటూ, ఆశ్రమములోనికి దారి తీశారు. వారివెంట మేము సడిచెయ్యని నడకతో ముందుకు సాగేము. ఆపై స్వామివారి లీలావిలాసాన్ని వచ్చే సంచికలో ప్రస్తావించుకుంటాను.

మీ... **వి.వి. పూర్ణచంద్రరావు**




**కోసూరి శ్రీనివాసరావు**

ప్రొప్రయిటర్



**కోసూరి టూర్స్ & ట్రావెల్స్**

**లాయరుపేట, ఒంగోలు - 523 003**

**ప్రతినెల శిరిడీ, దత్తక్షేత్ర సందర్శన నిమిత్తము మరియు ప్రతి మే నెలలో కాశీ-కేదార్‌యాత్ర నిమిత్తము టూరిస్ట్ బస్సులు ఏర్పాటు చేయబడును.**


**కాలేజీ విద్యార్థినీ విద్యార్థులకు విద్య, వైజ్ఞానిక, విజ్ఞాన విహారయాత్రలు ఏర్పాటు చేయుట మా ప్రత్యేకత**

***Contact :***

**9849531232, 9885895304, 9966953898**

# శ్రీశ్రీశ్రీ పూర్ణానంద స్వామి - శ్రీశైలం

శ్రీ పూర్ణానందస్వామి వారు తమిళనాడులోని మధురై పట్టణములో 1939వ సంవత్సరము నవంబరు 1వ తేదీన సకల మంత్ర, తంత్రయంత్ర సిద్ధులైన శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీమతి పర్వతవర్ధని దంపతులకు ఐదవ సంతానముగా జన్మించారు. చిన్న తనములో తండ్రి ప్రథమ గురువుకాగా, వారివద్ద సకల విద్యలు నేర్చుకున్నారు. తల్లి తండ్రులు పెట్టిన పేరు కామేశ్వరన్. విద్యార్థి సమయమందే శ్రీ కామేశ్వరన్‌లోని ప్రజ్ఞ వెల్లడి కాసాగింది. పదవ తరగతి పాసై టైపు, షార్ట్‌హాండ్ కూడా నేర్చుకున్న స్వామివారు 1962వ సంవత్సరము డిసెంబరులో తన తండ్రి స్వర్గస్థులవ్వటంతో కుటుంబ పోషణ నిమిత్తము అనేక కంపెనీలలో వివిధ హోదాలలో పనిచేశారు. కొంతకాలము తరువాత తన అవతార కార్యసిద్ధికై భవబంధాలు వదిలి వేసి, తపస్సు కోసం అరణ్యాలకు బయలుదేరేరు. అక్కడ శ్రీ నిత్యానందస్వామి (గణేష్‌పురి) వారి శిష్యులైన శ్రీ రాఖాడీబాబా గారి దర్శనమైంది, వారిని గురువుగా స్వీకరించి శ్రీ స్వామివారు వారిసేవలో ఉండిపోయినారు.



1967వ సంవత్సరము కార్తీక పౌర్ణమిరోజున బాణతీర్థములోని తాంబ్రపర్ణీనదిలో రాఖాడీబాబా గారు శ్రీ కామేశ్వరన్‌కు అభిషేకము చేసి "పూర్ణానంద" అని నామకరణము చేసి సన్యాసదీక్ష ప్రసాదించినారు. అనంతరము శ్రీ పూర్ణానందస్వామివారు బాణ తీర్థములో కొంతకాలము తపస్సు చేసి, ఈశ్వరసాక్ష్యాత్కారము పొందిన తరువాత తన గురువైన శ్రీ రాఖాడీ బాబా గారి ఆజ్ఞ మేరకు శిరిడీ వెళ్ళి, సాయి సన్నిధిలో వారం రోజులుండి సాయి యొక్క దివ్యమైన సందేశము మేరకు శ్రీ పూర్ణానంద స్వామి వారు 1969వ సంవత్సరము ఫిబ్రవరి నెలలో శ్రీశైలములోని హఠకేశ్వరము వచ్చి ఒక చెట్టు ఛాయలో తన తపస్సును కొనసాగించారు. ఆ సమయములోనే ఎందరో స్వామివారిని దర్శించి అద్భుతమైన దివ్యానుభూతులు పొందేవారు. అటు పిమ్మట శ్రీ స్వామివారు 1974వ సంవత్సరములో భక్తుల ప్రార్థనను అనుసరించి శ్రీశైలము ప్రాజెక్టు కాలనీ విష్ణుగిరి (సున్నిపెంట)లో తన గురువైన శ్రీ రాఖాడీ బాబా (శ్రీ ఓంకారనంద స్వామీజీ) వారి దివ్యశ్రీ చరణముల కొఱకు ఆశ్రమము నెలకొల్పిరి. అందులో శ్రీ స్వామివారు స్వహస్తములతో శ్రీ భువనేశ్వరీదేవి మహాయంత్రమును, శ్రీ చక్రమేరును ప్రతిష్ఠించారు. శ్రీస్వామివారి దర్శనార్థమై దేశవిదేశాల నుండి సాధువులు, సంసారులు, బాల బాలికలు, వృద్ధులు ఇంకా అనేకులు వచ్చి, వారి సంస్కారం ననుసరించి, స్వామి వారి నుండి పూర్ణానందముతో కూడిన దివ్య బోధలను అందుకొని, మధురానుభూతితో వెళ్ళేవారు. జాతి, మతము ప్రశక్తి లేక సర్వులు పూర్ణ తేజస్వి అయిన స్వామివారి సన్నిధిలో అడుగిడినంతనే బాహ్య ప్రపంచము మరిచిపోయేవారు. చిరుమందహాసవదనులైన స్వామివారు ధరించబట్టి కాషాయానికి వన్నె వచ్చిందా అన్నట్లుగా స్వామివారి రూపం మనోహరంగా ఉండి కాషాయరంగుతో పోటీ పడుతూ ఉండేది.

శివపరంగా, శక్తిపరంగా, గణపతి పరంగా ఇలా వివిధ దేవతా శక్తులకు సంబంధించిన జప, ధ్యాన, పూజ, పారాయణ, హోమము మొదలగు కార్యక్రమములను భక్తులకు వారివారి అర్హతలను అనుసరించి నేర్పి, ఆశ్రమంలో ఆయా కార్యక్రమాలను నిర్వహింపచేసేవారు. ఆ విధమైన సాధనలు కొందరు చేస్తే, ఆశ్రమ సేవాభాగ్యాన్ని కొంతమందికి కల్పించి వారికి అదే గొప్ప సాధన అని చెప్పేవారు. భోజనశాలలో, గోశాలలో, పూజామందిరంలో శుభ్రం చేయడం, వంటపని, వడ్డనపని, తోటపని, వంటపాత్రలు శుభ్రం చేసే పని, ఇలా ఎందరికో సేవలు చేసుకునే భాగ్యాన్ని కలిగించారు స్వామివారు.

నవ్వుతూ, నవ్విస్తూ ఎన్నో ధర్మాలను పిల్లలకు, పెద్దలకు బోధించేవారు. తల్లితండ్రుల సేవ పరమార్థంగా చెప్పేవారు. అలా తల్లితండ్రులయందు గౌరవభావం, భక్తి, శ్రద్ధ, ప్రేమ వున్న వ్యక్తులు వస్తే ఎంతో ఆనందంతో వారికి ఆధ్యాత్మికోన్నతికి తగిన సాధనలు చెప్పేవారు. భావం ఎప్పుడూ వున్నంతగా ఉండాలని బోధించేవారు. "ఎవరికైనా, ఏరకంగానైనా సహాయం చేసినా అది మనం చేశామని కాకుండా ఆ వ్యక్తి మనకా అవకాశాన్నిచ్చాడు, అనుకుంటే, భావం ఉన్నతమై, ఫలితం ఆనందదాయకంగా ఉంటుందన్నది" స్వామివారి సూక్తి. అంతేకాదు, ఎవరికి ఏది ఇచ్చినా ఆ ఇచ్చేవాడికి దానం ఇస్తున్నామన్న భావన, సర్వజీవులలోను భగవంతుణ్ణి చూసే ఉన్నతమైన పథం వైపు మనిషిని తీసుకు పోగలదని స్వామిజీ బోధించేవారు. ఇంటికి వచ్చిన అతిథి అభ్యాగతులకు కనీసం చారు, అన్నమయినా పెట్టి తృప్తి పరచడం గృహస్తు ధర్మమని చెప్పేవారు. తప్పులు చేయడం మానవ సహజం. కాకపోతే తెలిసి కొందరు, తెలియక కొందరు తప్పులు చేస్తారు. పరివర్తన క్షణం రావాలేకాని ఎంతటి తప్పులు చేసిన వారికైన తమ తప్పులు తెలుసుకొని మంచిగా మారే అవకాశం ఎప్పుడూ మిగిలే ఉంటుందని స్వామీజీ అనేవారు. అందుకే తన భక్తులెవరైన తప్పులు చేసారని తెలిసినా, కన్న తల్లివలె వాటిని తమ కడుపులో దాచుకొని క్రమక్రమంగా వారికి కనువిప్పు కలిగించేవారు. సమస్త జీవకోటిలో తాదాత్మ్యం కలిగిన

స్వామివారు, కొన్ని సందర్భాలలో భక్తులను కూడా తమతోపాటు నిర్వికల్ప సమాధిస్థితికి తీసుకువెళ్ళి అనిర్వచనీయమైన ఆనందం ప్రసాదించేవారు. మొదట్లో ఆ స్థితి ఏమిటో తెలియక అయోమయంలో పడ్డ భక్తులకు తరువాత స్వామివారు ఆ స్థితి గురించి వివరించగా, అంత సరళంగా అంతటి అత్యున్నతమైన స్థితిని ప్రసాదించిన స్వామి గారికి భక్తిపూర్వక వందనములు అర్పించేవారు భక్తులు.

నిత్యం ప్రతివారూ స్నానమయిన వెంటనే ఇంట్లో దేవునిగదిలో కనీసం దీపం వెలిగించి నమస్కారం చేసుకోవాలి అనేవారు స్వామి. శారీరక శుభ్రతకి, గృహ శుభ్రతకి అత్యంత ప్రాధాన్యతనిచ్చేవారు. ఏమీ చదవలేకపోయినా కేవలం "సర్వమంగళ మాంగళ్యే, శివే సర్వార్ధసాధికే శరణ్యేత్ర్యంబకే గౌరీ నారాయణి నమోస్తుతే" అన్న శ్లోకాన్ని ప్రతిరోజూ చదువుకోగలిగినా చాలు అనేవారు.

స్వామీజీ మాట్లాడకుండానే ఆ సన్నిధానం అలౌకిక భావనతో కుదిపేస్తుంది. ఇక మాట్లాడుతుంటే ఆ మధుర వాక్కులకు పరిసరాలు ఒకానొక వశీకరణకు లోనైనట్లు భక్తులు మంత్రముగ్ధులై వుండిపోతారు. మాట్లాడినది తక్కువ నేర్పినది అనంతం.

ఏవో కోరికలతో, సమస్యలతో వారి ముందుకు ఆత్రంగా వచ్చి, అడగాలనుకున్నది అట్టే మర్చిపోయి, ఆనంద పారవశ్యంతో వారి సన్నిధిని కూర్చుని మనసు శాంతపడగా తిరిగి వెళ్లిన భక్తులు అనేకమంది. క్రమంగా ఆ సమస్యలు కూడా కాలక్రమంలో పరిష్కారమయ్యేవి.

ఒకసారి ఒక భక్తుడు తన కొడుకుకు కంటిచూపు సరిగ్గాలేదని స్వామితో చెప్పుకుని బాధపడ్డాడు. వారు ఆ భక్తునితో "కనిపించిన అంధులకు తోచినది దానం చేస్తూవుండ" మన్నారు. కొంతకాలం గడిచాక స్వామీజీ ఆయన్ని కొంతమందికి అన్నదానం చెయ్యమన్నారు. ఆరోజు ఆశ్చర్యంగా మొట్టమొదటగా ఏడుగురు అంధులు భోజనానికి వచ్చారు. ఆనందంగా ఆ విషయాన్ని స్వామీజీకి విన్నవించాడా భక్తుడు. 'ఇంకేం రావలసినవారే వచ్చారు' అన్నారాయన. ఆనందంగా అన్నదాన కార్యక్రమం ముగిసింది. క్రమంగా కంటిచూపును కూడా పొందేడు ఆ అబ్బాయి. ఇది మచ్చుకి ఒక భక్తుని ఒక అనుభవం మాత్రమే. వారి వాత్సల్యం ఓ మహాసాగరం. అందులో అందరూ మునక లేసిన వారే.

స్వామీజీ వద్దకు హిందువులే కాక, హిందువేతరులు కూడా వచ్చి ఉపదేశం పొందారు. తమిళనాడు నుంచి వచ్చిన ఓ అన్యమతస్థుడు స్వామీజీ నుంచి పొందిన ఉపాసనతో దివ్యనాదాలను విన్నానని తెలియచేశాడు.

"ప్రాణార్పణం చేసుకుంటేగానీ గురువు లభించడని ఎవరైనా అంటే మనం అర్పించే ఆ ప్రాణం కూడా ఎంతో చవక" అని అంటారు కబీరు. ఇంతకన్న సద్గురు పవిత్రపదప్రాప్తి యొక్క వైశిష్ట్యాన్ని చెప్పేందుకు ఏం మాటలున్నాయి.

స్వామీజీ గురువుగారైన రాఖాడీబాబావారి పూజ్యపాదుకలు బాబాహాలులో వున్నాయి. సున్నిపెంట ఆశ్రమంలో స్వామివారు ముందుగా తమగురువు గారి పాదుకలను స్థిరపరిచి, దానికి 'గురుపాదుకాక్షేత్రం' అని పేరు పెట్టారు. అక్కడే వున్న భువనేశ్వరి యంత్రాన్ని స్వామివారు తమ స్వహస్తాలతో లిఖించారు. స్వామీజీ ఒక్కొక్క సారి కొంతమందితో "మీరేమైనా చెప్పుకోదలిస్తే బాబాగారి దగ్గర చెప్పుకోండి. వారే అన్నీ చూసుకుంటారు" అనేవారు. చాలామందికి అక్కడ ఏదైనా విన్నవించుకుంటే ఆ పని జరిగిపోయేది. బాబాగారి పాదుకలకు, భువనేశ్వరీ యంత్రానికి నిత్యం అభిషేక, పూజాదులు జరుగుతాయి.

1994, 95ల నుంచీ స్వామీజీ బాగా అస్వస్థతకు గురయి, క్రమంగా నీరసపడుతూ తమ మహాప్రస్థానానికి భక్తులను మెల్లగా మానసికంగా సమాయత్తం చేస్తూవచ్చారు.

వారి ప్రేమతత్వాన్ని సంపూర్ణంగా తెలుసుకుని, ఆ వాత్సల్యసాగరంలో మునకలు వేసిన భక్తులలో ఏదో ఆశ, ఆరాటం. తమ గురుదేవులు ఎలాగైనా అనారోగ్యాన్ని తగ్గించుకుంటారనీ, ఇంకా కొంతకాలం వారి సామీప్య మాధుర్యాన్ని అనుభవించాలనీ కోరిక..

2000 సంవత్సరం ఏప్రిల్ 6వ తేదీ 1.40 నిమిషములకు శ్రీశ్రీశ్రీ స్వామిపూర్ణానందులు బ్రహ్మైక్యం చెందారు. ఆ మహాచైతన్యం విశ్వచైతన్యంలో విలీనమయింది. ఆశ్రమంలో అణువణువు చైతన్యరూపం ధరించి కన్నీరు కార్చిందా అనిపించింది. భక్తులందరూ పసిబిడ్డల్లా విలపించారు. ఆత్మ స్వరూపులయిన వారికి పేదా గొప్పా తారతమ్యం ఎందుకుంటుంది. వారిది **విశ్వజనీన** ప్రేమతత్వం.

ఈ పవిత్ర భూమిపై భగవంతుడు ఎన్నో సార్లు గురురూపంలో అవతరించి జీవుల ఆత్మోద్ధరణ చేశాడు. వారి సాన్నిధ్యంలో జీవులు పొందే ఆనందం అనిర్వచనీయం. స్వామి సన్నిధిలో ఎంతో మంది భక్తులకు అలాంటి అనుభూతులు లభించాయి. విశ్వవ్యాపకుడై, అవాఙ్మస గోచరుడైన ఆ పరమాత్మను ఆరడుగుల రూపంలో చైతన్య స్వరూపంగా చూసుకుని, 30 ఏళ్లు వారి సామీప్యాన్ని పొందేరు చాలామంది భక్తులు. ఇక వారి సర్వవ్యాపకత్వాన్ని అర్థం చేసుకుని ఆ భావనని భావి భక్తులకు అందజేయడం అవసరం.

స్వామివారు బ్రహ్మైక్యం చెందిన సమయంలో వెలిగించిన జ్యోతి అఖండంగా నేటికీ ప్రజ్వరిల్లుతోంది. స్వామివారు ధరించిన వస్త్రములు, ఉపయోగించిన వస్తువులనూ భద్రపరిచారు. భక్తులు వాటిని దర్శించుకుని, అన్నపూర్ణాలయంలో ప్రసాదం తీసుకుని వెళతారు. ఆశ్రమంలో స్వామివారి అధిష్ఠానానికి మందిర నిర్మాణం జరిగింది. అటుపైన వారి పంచలోహ విగ్రహప్రతిష్ఠ 2003 ఫిబ్రవరి 27న జరిగింది. (ఏప్రిల్ 6వ తేదీ మహద్గురు శ్రీ పూర్ణానందస్వామి ఆరాధనోత్సవము సందర్భముగా సమర్పణ)

అడ్రస్సు : శ్రీ స్వామి పూర్ణానంద ఆశ్రమము, పి-4 కాంట్రాక్టర్స్ కాలనీ, సున్నిపెంట, శ్రీశైలం డామ్ (తూర్పు), కర్నూలు జిల్లా-518102 ఫోన్ : 08524-86073

రచన : **శ్రీ సాయిదాస్ స్వామి**, హైదరాబాదు

# "స్వామి సమర్ధ" - శ్రీ అక్కల్‌కోట మహారాజ్

కలియుగములో అవతరించిన దత్తాత్రేయ పరంపరలో నాల్గవ అవతారము అయిన అక్కల్‌కోట స్వామిగా ప్రసిద్ధికెక్కిన వారు శ్రీ స్వామి సమర్థ. అంతకు ముందు హిమాలయాలలో కూడి దేశమంతా తిరుగుతూ "చంచల భారతి"గా పిలువబడిన స్వామి 1856వ సంవత్సరములో మొట్టమొదటి సారిగా అక్కల్‌కోట చేరేరు. అక్కడి గ్రామదేవత ఖండోబా ఆలయము వద్ద ఉన్న స్వామిని పిచ్చివాడుగా భ్రమించిన అహ్మద్ ఆలీఖాన్ అనే ముస్లిం ఖాళీ చిలుం గొట్టము ఇచ్చి పొగ పీల్చమన్నాడు. అది తీసుకొని స్వామి పీల్చగా దానినుండి పొగ, నిప్పురవ్వలు బయటకు వచ్చినయ్యి. అది చూసి ఆశ్చర్యచకితుడైన అతను, చోళప్ప అనే భక్తుని ఇంటిలో స్వామికి భోజనము ఏర్పాటు చేసెను.

ఆజానుబాహువైన శ్రీస్వామి సమర్థ, పొడవైన శరీరము, పచ్చటి పసిమి ఛాయతో మెరిసిపోయేది. విశాల భుజస్కంధాలు, నిడువైన పాదాలు, విశాలమైన నుదురు, రత్నకుండలాలతో పలుచనైన పెద్ద చెవులు, కలిగి ఉండేవారు. కౌపీన వస్త్రధారియైన స్వామి, నుదుట తిలకము, మెడలో తులసి, రుద్రాక్ష, స్పటిక మాలలు ధరించేవారు. తేజోవంతమైన శరీరము, తీక్షణమైన చూపులు కలిగిన స్వామి వారిలో వారు మాట్లాడుకుంటూ ఉండేవారు. అప్పుడప్పుడూ వేదమంత్రాలు, సంస్కృత శ్లోకాలు వల్లించేవారు. వర్ణ భేదాన్ని స్వామి ఎప్పుడూ పాటించలేదు. తన ఇష్టమొచ్చిన చోటికి స్వేచ్ఛగా వెళుతుండేవారు.



ఒకసారి స్వామి ముండ్ల పొదలు, మురికి ప్రదేశములలో పడుకొని ఉండగా, బసప్ప అనే చిన్న వ్యాపారి స్వామి మహాత్ముడని గ్రహించి సేవింపసాగేడు. అతని భార్య వ్యాపారము వదిలేసి తిరుగుతున్నాడని బసప్పను వేధించసాగింది. స్వామి ఒకరోజు బసప్పను తీసుకొని ఒక అడవిలోకి వెళ్ళి గుట్టలు గుట్టలుగా ఉన్న పాములను చూపించి "నీకు కావలసినన్ని తీసుకురా" అన్నారు. స్వామి మీద విశ్వాసముగల బసప్ప ఒకపామును తీసుకొని రాగా, ఉత్తరీయములో మూటగట్టి అతనికి ఇచ్చి ఇంటికి వెళ్ళి మూట విప్పతీయమని చెప్పేరు స్వామి. ఇంటికి వెళ్ళి చూడగా అది బంగారపు ముద్దగా అయి ఉంది. అప్పటి నుంచి అతని ఆర్ధిక పరిస్థితి మారింది.

సంతాన హీనులైన దంపతులు దత్తక్షేత్రమైన గాణ్గాపురము దర్శించి తమకు సంతానము కలిగితే వెయ్యిమంది బ్రాహ్మణులకు అన్నసంతర్పణ చేస్తామని మొక్కుకున్నారు. వారికి కొంత కాలానికి సంతానము కలిగింది. అయితే మొక్కు తీర్చకుండానే ఆగృహస్థు మరణించాడు. తరువాత ఆర్ధిక బాధలతో ఆమె ఆమొక్కు తెర్చలేకపోయింది. తిరిగి ఆమె గాణ్గాపురము వెళ్ళి అచ్చటి పాదుకలతో మొరపెట్టుకోగా, దత్తస్వామి స్వప్నములో దర్శనమిచ్చి, అక్కల్‌కోట స్వామికి భోజనమిచ్చిన, వేయిమంది బ్రాహ్మణులకు భోజనము పెట్టినట్లే అని చెప్పేరు. వెంటనే ఆమె అక్కల్‌కోట రాగా స్వామి ఆమెను చూస్తూనే, నాభోజనము తెచ్చావా అని అడిగి భోజనము చేసి నీకేమి బాధలేదు నీమొక్కు తీరింది అని అభయమిచ్చారు స్వామి.

స్వామి తమ పర్యటన సమయములో గొడ్రాలును సంతానవతులుగాను, గొడ్డు బఱ్ఱెను పాడి గేదెగా చేయటము, కొద్ది ఆహారమును వేలమందికి సరిపోయే విధముగా అక్షయము చేయటము, ధ్యానములో పరిపక్వత రాని వానికి స్పర్శ మాత్రాన సమాధి స్థితి కలగచేయటము, ఒకేసారి రెండుచోట్ల కనిపించటము, యోగభ్రష్టులను ఉద్ధరించటము, కష్టాలలో ఉన్నవారికి బాధలు తీర్చటము మొదలైనవి ఎన్నో చేసేరు.

శ్రీ స్వామి సమర్ధ అక్కల్‌కోటలో నివసిస్తున్నప్పుడు, అక్కల్‌కోట రాజు, తనరాజ లాంచనములతో స్వామి దర్శనార్ధము రాగా, స్వామి అతని చెంపపై కొట్టగా తలపై కిరీటము క్రిందపడి దొర్లిపోయింది. నీరాజాలంకారములు, పటాటోపములు నీ దర్బారునందే గాని మావంటి వారి దగ్గర కాదు. మేము తలచుకుంటే నీబోటి వారిని ఎంతోమందిని తయారుచేయగలము – అని హెచ్చరించారు స్వామి. ఆసంఘటనతో కనువిప్పు కలిగిన రాజు, స్వామిని తన ఆస్థానములో ఉంచి చాలా కాలము సేవించుకున్నారు. ఆ సమయములోనే శ్రీస్వామి సమర్ధను "అక్కల్‌కోట మహారాజ్" అని పిలువసాగారు. సంతాన హీనులైన ఆరాజుకు స్వామి ఆశీర్వాదము వలన కుమారుడు జన్మించాడు.

స్వామి సమర్ధ తమ నాశ్రయించిన వారి మనస్సులోని భావాలు గ్రహించి వారిని సరిదిద్దేవారు. స్వామిని సేవించిన వారిలో ప్రముఖులు శ్రీ చోళప్ప, బాలప్ప, సుందరీబాయి మొదలైనవారు.

స్వామిని మొదటినుంచి సేవించిన చోళప్ప స్వామి శరీరము వదలిన తర్వాత తమ ఇంట్లోనే సమాధి చేయవలెనని భావించి తమ ఇంట ఒక గొయ్యితీయించి ఉంచేరు. స్వామివారు ఆగుంటను ఒకసారి చూసి నేను నీతర్వాతనే, ముందు నిన్నే ఆగోతిలో ఉంచుతాను అన్నారు. స్వామికంటే ముందే చోళప్ప మరణించటం

జరిగింది. ఆగోతిలోనే అతనిని సమాధి చేశారు. చోళప్ప ఇంటిలో ఎండిపోయిన బావి ప్రక్కన స్వామి మూత్ర విసర్జన చేయగా నీటితో నిండిపోయింది ఆబావి. ఇప్పటికి చోళప్ప ఇంటిలో దర్శించవచ్చు. బాలప్ప అనే భక్తుడు స్వామిని అచంచలముగా సేవించగా స్వామి తన ఉంగరము, రుద్రాక్షమాల, పాదుకలను బాలప్పకు ప్రసాదించి ఒక ఆశ్రమము నిర్మించుకొని, ఆ ఆశ్రమములో అవి ఉంచుకొని పూజించుకోమని ఆదేశించారు. తరువాత బాలప్ప ఒక మఠము నిర్మించుకొని దానిలో స్వామి పాదుకలు ప్రతిష్టించుకొని అర్చించసాగేరు. నేటికి అక్కల్‌కోటలోని బాలప్ప మఠములో వాటిని దర్శించవచ్చు.

గురువులకు గురువుగా ప్రసిద్ధికెక్కి ఎందరినో మహాత్ములుగా తీర్చిదిద్ది దాదాపు 22 సంవత్సరాలు అక్కల్‌కోట గ్రామాన్ని తన పాద స్పర్శతో పునీతముచేసి, ఎన్నోలీలలు ప్రదర్శించిన నాల్గవ దత్తావతారమైన శ్రీస్వామి సమర్థ (అక్కల్‌కోట మహరాజ్) తన దేహం వదిలివేయటానికి సంవత్సరము ముందు నుంచే సూచనలిస్తూ వచ్చారు. తాను పరుపు మీద పడుకోవటం మానేసి దానిని చుట్టచుట్టి ఒక చెట్టుమీద పెట్టించారు. మరో ఎనిమిది రోజులలో స్వామి దేహత్యాగం చేస్తారనగా భక్తులందరినీ పిలిచి "శివ హర శంకర, నమామి శంకర, శివ శంకర శంభో హే గిరిజాపతి భవానీ శంకర, శివశంకర శంభో" అని భజన చేయమని చెప్పి తామూ భజన చేశారు.

క్రమేపి స్వామి ఆహారం తీసుకోవటం మానేశారు. 1878వ సంవత్సరము చైత్ర శుద్ధ త్రయోదశి మంగళవారము రోజు సాయంత్రం 4 గంటల సమయములో స్వామి తమకు ప్రీతి పాత్రమైన మఱ్ఱిచెట్టు దగ్గరకు తీసుకు వెళ్ళమని కోరేరు. అక్కడ అర్థ పద్మాసనములో కూర్చున్న స్వామితో, 'చలిగా వుంది ఇంట్లోకి వెళదాము' అని భక్తులంటే, "కాదు ఈ మఱ్ఱి వృక్షములో మేము కలవాలి" అని చెప్పేరు స్వామి.

స్వామి పద్మాసనములో మౌన ముద్రలోకి వెళ్ళిపోయినారు. వారి దేహం, ముఖం, దివ్యవర్చస్సుతో వెలగిపోతున్నాయి. స్వామి అర్థ నిమీల నేత్రులయ్యి, మౌన ముద్రలోకి వెళ్ళి తుదిశ్వాస వీడి ఆ వటవృక్షములో కలిసేరు. తరువాత శ్రీస్వామి సమర్థ దేహాన్ని రాజలాంచనాలతో ఊరేగించి ధూప దీప నైవేద్యాలతో పూజించి చోళప్ప ఇంటి ప్రక్కన, స్వామి వారిని పద్మాసనములో కూర్చోపెట్టి సమాధి చేశారు. సమాధి మందిరాన్ని చోళప్ప మఠమని పిలుస్తారు. ఇక్కడ స్వామి వారి పడక, కఫ్నీ, పాదుకలు మొదలైనవి దర్శించవచ్చు.

మహరాష్ట్ర సాంప్రదాయం ప్రకారం ప్రతి సంవత్సరము మే 5వ తేదీన స్వామివారి ఆరాధనోత్సవము జరుపుదురు. తెలుగు తిథి ప్రకారము స్వామి 1878వ సంవత్సరము చైత్రశుద్ధ త్రయోదశి మంగళవారము నాడు భౌతికదేహం వీడేరు. (స్వామి సమర్థుల వారి ఆరాధనోత్సవ సందర్భముగా ప్రత్యేక వ్యాసము)

సేకరణ : **శ్రీమతి కె. సాయిప్రత్యూష**, గోవా(మహరాష్ట్ర)

# శ్రీ సుధీంద్ర బాబు



సత్యం తప్పితే మహనీయులకు మనమీద ఎంత అసహ్యమో తెలిపే ఒక సన్నివేశం చూద్దాం.

ఒక వ్యక్తి నెల్లూరు నుండి శ్రీ సుధీంద్రబాబుగారి దర్శనార్థం తణుకు ప్రక్కనుండే చివటం దాని ప్రక్కనుండే పాలంగి వెళ్ళాడు. బాబుగారు కుటీరంలోపల ఉండి, ఎవరుచెపితే ఆ వ్యక్తి వచ్చాడో అడగమన్నారు. అందుకు ఈ వెళ్ళిన వ్యక్తి నాకైనేనేవచ్చానని చెప్పి పంపేరు. వెంటనే బాబుగారు ఆవ్యక్తిని నరికి కాలవలో వేయమని అరుస్తున్నారు. అతనిని వెంటనే వెళ్ళిపొమ్మని కేకలేశారు. బాబుగారి సేద్యగాడే ఆమధ్యవర్తి. అతనిని పంపివేయకుంటే నిన్ను చంపుతానని ఆసేద్యగాని మీద విరుచుకు పడ్డారు. ఈ వెళ్ళిన వ్యక్తి మొండి కేసుకొని నిలుచున్నాడు. ఇక లాభంలేదని బాబుగారు అప్పటికప్పుడు వానదేవుణ్ణి ఆదేశించి కుంభవృష్టి కురిపించారు. అయినా ఇతడు కదల్లేదు. తడిసి ముద్దగా వణుకుతూ నిలుచున్నాడు. ఆ మార్గాన పోతున్న ఒక రైతును అకారణంగా ప్రేరేపించి ఇతనిపైకి ఉసిగొల్పారు. అతడు పంగల కర్రచూపించి వెళ్ళిపోకుంటే ఉతుకుతానని బెదిరించి తరిమేశారు.

శ్రీ బాబుగారికి ఎందుకీతనిపై అంతకోపం? ఈవెళ్ళిన వ్యక్తి పచ్చి అబద్ధం చెప్పాడు? ఎవరు చెపితే వచ్చావు అని అడిగితే ఫలానావాళ్ళు చెప్పారు. ఫలానా పేపర్లో చూసి వచ్చాను అని చెప్పాలి. నాకైనేనేవచ్చాననడం పచ్చి అబద్ధంకదా. అందుకే అంతకోపపడ్డారు.

నేను పై విషయమంతా విని శ్రీ బాబుగారు సర్వవ్యాపకులు, ఇప్పటికైనా తప్పుచేసినట్లు ఒప్పుకొని చెంపలేసుకోమన్నాను. అతడా విధంగా చేయగానే ఆరాత్రి శ్రీబాబుగారు స్వప్న దర్శనమిచ్చారట. అబద్ధాలాడడమంటే భగవంతునకు ఎంత అసహ్యమో చూడండి. అందుకే శ్రీ వెంకయ్యస్వామి సత్యం ధర్మం తప్పొద్దని చరమసందేశం చెప్పారు. శ్రీ మాష్టారు సత్యం, ధర్మం, సంపన్నత్వం, సాధారణత్వం, సద్గురుసేవ ఆచరించి, మహాత్ముల ముద్దుబిడ్డడై మనలను కూడా ఆచరించమంటున్నారు.

**- పెసల సుబ్బరామయ్య**

# శ్రీ ఉపాసనీ బాబా మహారాజ్

వైశాఖ శుద్ధ విదియ ప్రదోషకాల శుభ సమయమందు నాసిక్ జిల్లాలోని సట్నాం అనే గ్రామంలో క్రీ॥శ॥1870వ సం॥ మే నెల 15వ తేదీన ఒక గొప్ప మహిమాన్వితుడు ఈ భూమిపై జన్మించాడు. అతని జన్మనామము కాశీనాథ గోవింద ఉపాసనీ. ఆయనే తరువాత ఉపాసనీ బాబా మహారాజ్ అనే పేరుతో ప్రసిద్ధికెక్కారు.



దేశాటనలో భాగముగా శ్రీ ఉపాసనీ బాబాగారు 'శింథి' గ్రామము వెళ్ళేటప్పుడు కేవలం కంబళి మాత్రం కప్పుకొని వెళ్ళారు. ఒకసారి గణపతిరావు ధర్మపత్ని ఆ కంబళిని శుభ్రం చేయడానికి తీసుకెళ్ళింది. శ్రీ బాబాగారికి కోపం వచ్చి అక్కడపడివున్న ఒక గోనెసంచి వంటికి చుట్టుకున్నారు. అప్పటినుండి ఆయన దానిని వదలలేదు. గోనెసంచి బాబా అనే పేరు కూడా వచ్చింది.

శ్రీ ఉపాసనీ బాబాగారు షిరిడీ సాయిబాబాగారి దగ్గరకు వెళ్ళటానికి బ్రాహ్మణత్వం అడ్డువచ్చింది. అయితే చివరకు తన వ్యాధి నయం కోసం శిరిడీలోని సాయిబాబాను దర్శించక తప్పలేదు. షిరిడీ సాయిబాబా ద్వారా ఆ భయములన్నీ తొలగిపోయి స్వయంగా ఒక గుడిసెలో నివసించే తక్కువ జాతి స్త్రీకి సహాయం చేసి అక్కడే నివసించారు. ఆమె పేరు భానూబాయి. ఆమెకు ఇంటపనులన్నింటిలోను సహాయం చేస్తుండేవారు. పాకీవారికి కూడ సహాయం చేసేవారు. ఈ విధంగా అద్వైత సిద్ధాంతాన్ని పాటించేవారు. భేదభావం లేకుండా అలా ఉండటం అందరికి సాధ్యమా? దివ్యత్వం పొందేవరకు ప్రతివారు వారి ఆచారాలను తప్పక పాటించాలని ప్రభోదించేవారు. అస్పృశ్యత వాతావరణంలో వుండికూడా వారిచేత శ్రీరామనవమి వంటి వ్రతం, పదహారు వారాల వ్రతం మొదలగు పవిత్ర వ్రతాలన్ని చేయించేవారు. వారు ఖరగ్‌పూరులో నివసించినంత కాలం అక్కడి ప్రజలకు అలౌకికమైన ఆనందం కలిపిస్తూ ఎన్నో మంచి జ్ఞానప్రదమైన ఉపన్యాసాలు ఇచ్చేవారు. భక్తులు ఇప్పటికీ వాటిని తలుచుకొని పులకితులౌతారు. శ్రీ ఉపాసనీ బాబాగారిని ఖండోబా మందిరంలో తపస్సు చేసినవారేనని గుర్తించిన వెంటనే వారు అక్కడినుండి అదృశ్యులై డా॥పిళ్ళేగారి వద్ద ప్రత్యక్షమయ్యారు. ఇది వారి యోగవిద్యకు తార్కాణం. కొద్దిరోజులు తర్వాత షిరిడీ చేరుకున్నారు.

శ్రీ ఉపాసనీ బాబాగారు షిరిడీలో వున్నప్పుడు సాయిబాబా గారు తన భక్తురాలైన దుర్గాబాయి కరమరకర అనే ఆమెకు "నాకు సేవచేసిన విధంగానే అక్కడ శ్రీ ఉపాసనీ బాబాగారికి కూడా సేవ చెయ్యాలి" అని ఆజ్ఞాపించారు. భోజనం అవసరాలు అన్ని సక్రమంగా అందేలా చూడాలని ఆయన భావం. దుర్గాబాయిగారు సాయిబాబాగారి ఆజ్ఞ ప్రకారం ప్రతిరోజు నైవేద్యం తీసుకుని వెళ్ళేది. దారిలో రాళ్ళు రప్పలు, ముళ్ళు, ఎండ, వాన మొదలైన ఆటంకాలను లెక్కచేయకుండా ఓర్పుతో ఆనందముగా నైవేద్యం సమర్పించేది. సాకోరి గ్రామానికి ఒక పవిత్రత ప్రత్యేకత ఏర్పడగానే అక్కడి కార్యక్రమాలన్ని స్వయంగా చేపట్టి నిర్వహించేవారు.

శ్రీ ఉపాసనీ బాబాగారు దినదినము పెరుగుతున్న భక్తుల సందడి తట్టుకోలేక షిరిడీ నుంచి దుర్గాబాయిగారిని తీసుకుని మీరట్ వెళ్ళారు. కాని అక్కడ బాబాగారికి తిరిగి పూర్వము వచ్చిన రోగం తిరగబెట్టగా శస్త్రచికిత్స చేయించుకోవలసి వచ్చింది. మీరట్ నుండి కొల్హాపురం వెళ్ళి తమ కులదేవత అంబాబాయిని దర్శించుకున్నారు. పూనా మంజవడి మార్గంలో సాకోరి గ్రామమునకు తిరిగి వచ్చారు. దారిలో సప్తశలంగి అష్టభుజ దేవిని దర్శించి ఆనందపులకితులైనారు. కొల్హాపూరు మొదలగు కొన్ని పుణ్యక్షేత్రాలు సందర్శిస్తూ అధిక రద్దీని చూచి మొదట కొంచెం విసుగు చెంది సాయిబాబా స్మరణవలన ఊరట చెంది శాంతచిత్తులైనారు. తనవల్ల ఎవరికి ఎటువంటి కష్టనష్టములు కలుగరాదని భావించి సాకోరి గ్రామపు స్మశానంలో నివాసం ఏర్పరుచుకున్నారు. అదే స్థిర స్థానం అయింది. అద్భుతము ఆశ్చర్యకరమైన మార్పు సాకోరి గ్రామ స్మశానాన్ని శ్రీ ఉపాసనీ బాబాగారు వైకుంఠ ధామంగా మార్చారు.

1941 పుష్యమాసం శుద్ధ సప్తమి అనగా డిసెంబరు 24వ తేదీన శ్రీ ఉపాసనీ బాబాగారు మహాసమాధి చెందారు. శ్రీబాబాగారి అంతిమ దర్శనం కోసం మామిడి చెట్టు క్రింద వున్న వారి కుటీరం క్రిక్కిరిసిపోయింది. బాబాగారు నిర్దేశించిన విధంగానే మరునాడు డిసెంబరు 25తేదీ రాత్రి 8 గంటలకు పంజరము దగ్గర బాబాగారి పార్థివ శరీరాన్ని భూమాత గర్భంలో అర్పించారు.

శ్రీ ఉపాసనీ బాబాగారు వైశాఖశుద్ధ రాత్రి 8 గంటలకు రుక్మిణీబాయి గర్భం నుంచి భూమి మీదకు వచ్చారు. తిరిగి పుష్యమాసం శుద్ధ సప్తమి నాడు భూమాత ఒడిలోకి చేరుకున్నారు.

(మే 15వ తేదీ శ్రీ ఉపాసనీ బాబాగారి జయంతి సందర్భముగా సమర్పణ)

సేకరణ : **వి.వి. సత్యనారాయణ**, విశాఖపట్నం

# మొగిలిచర్ల శ్రీ దత్తాత్రేయస్వామి

మొగిలిచర్ల శ్రీ దత్తాత్రేయ స్వామిగా ప్రసిద్ధికెక్కిన స్వామి అసలు పేరు వేణుగోపాలస్వామి. జన్మస్థలం సిద్ధవటం తాలూకాలోని ఇసుకపల్లె. తండ్రి తుమ్మల వెంకటనాయుడు. తల్లి వెంకటసుబ్బమ్మ. స్వామికి చిన్నతనం నుంచీ భక్తి మార్గంపైనే ఆసక్తి. సెకండ్ ఫారం చదువుతుండగా స్వామికి పాఠ్యపుస్తకాలు చదువబోతే దృష్టి మందగించేది. ఇటు సేద్యానికీ, చదువుకూ పనికిరాకుండా పోతున్న స్వామిని చూచి తిరిగి మెట్రిక్ పరీక్షకు తప్పని సరిగా కట్టించారు సోదరులు. అయితే మరలా కళ్ళు కనిపించడం లేదని పుస్తకాలు మూలపారేశారు స్వామి.



ఆయన లోపల దావానలంలా రగులు కొంటున్న "మోక్షసాధనం" అన్న కోర్కె అతనిని నిలువనివ్వలేదు. "ఏర్పేడులోని వ్యాసాశ్రమం అతని మనసును ఆకర్షించింది. స్వామి అక్కడ ఒకటిన్నర సంవత్సరమున్నారు. ఆ కాలంలో ఆయన అక్కడవున్న వేదాంత గ్రంథాలన్నీ చదివేశారు. ఒక్కసారి చదివితే చాలు ఆ పుస్తకంలోని సారాంశమంతా తిరిగి అప్పచెప్పగల అసాధారణ 'ధారణ"తో యోగాన్నిగురించీ, యోగాభ్యాసాల గురించీ, తన మానసిక అనుభూతుల గురించీ అమూల్యమైన ఉపన్యాసాలు వ్యాసాశ్రమ విద్యార్థులకు యివ్వడం ప్రారంభించారు స్వామి. ఆయన ఉచ్ఛారణ, వాక్పటిమ, సాధన, దివ్యతేజస్సు చూచి యీ యువకయోగి ఆశ్రమంలోనే వుండిపోయి యిలాగే గురుబోధ చేస్తుంటే బాగుండునన్న ఆలోచన ఆశ్రమ నిర్వాహకులకు వచ్చి అర్హమైన పదవి యివ్వ చూపారు. ఏ జంఝూటాన్ని వదిలించుకుందామని తనింతదూరం పరుగుతీశాడో అదే వేయి రూపాలతో ఆ ఆశ్రమంలో తనని ఆహ్వానిస్తున్నట్లుగా తోచింది స్వామికి. "ఈ గురుపీఠాలు, గురుబోధలు, బాధ్యతలూ నాకు వద్దు. నాకు కావలసింది ముక్తి ఒక్కటే! అది ఈ జన్మలోనే సాధించాలి. ఈ జన్మలోనే తరించాలి. అదే నా ధ్యేయం, అదే నా లక్ష్యం. అదే మానవ జీవితానికి పరమార్థం!" అని తనకుతాను కఠినంగా శాసించుకొని, ప్రలోభంలో పడకుండా తననుతాను రక్షించుకున్నారు స్వామి. అంతే తిరిగి యింటికి వచ్చేశారు.

తరువాత రెండు మూడు మాసాలు మాలకొండవద్ద సత్రంలో వుండి పగటివేళ మల్యాద్రి పైకి వెళ్ళి ధ్యానాభ్యాసం కొనసాగించారు. అప్పుడే ఆయనకు "బాల బ్రహ్మస్వామి" గురువుగా సాక్షాత్కరించారు. గురువువల్ల గుహ్యమైన ఎన్నో వేదాంత విషయాలు యోగాలు ప్రత్యక్షానుభవాలుగా తెలుసుకున్నారు. గురు కటాక్షంతో ప్రకృతిని జయించే శక్తి సంపాదించుకున్నారు. గురువిచ్చిన ఉపదేశం తీసుకొని, ఆయన బోధించిన మార్గాన్ని స్థిరం చేరుకున్నారు. తరువాత స్వామిని సిద్ధనకొండూరులోని బంధువులు ఆహ్వానించి అతిథ్యమిచ్చారు. దురదృష్టవశాత్తు ఆయింటి యజమాని హఠాత్మరణం పొందడంతో ఈ యోగిరాకవల్ల ఈయన పూజవల్లే యిలాంటి దారుణం జరిగిందని స్వామిని నిందించారు.

భగవానుడు తనకు పెట్టిన పరీక్షకు అతని హృదయం తల్లడిల్లిపోయింది. ఆ సంఘటన స్వామి జీవితంలో ఓ పెద్ద మలుపుగా నిలచిపోయింది. మనుష్యులకు అతి సన్నిహితంగా వుంటే ధూషణ భూషణలు తప్పవు. తిరిగి మాల్యాద్రికి వెళ్ళి పార్వతీదేవి మఠంలో ఆ జగన్మాత తల్లిగా, శివాలయంలోని పరమేశ్వరుడే తండ్రిగా, మాల్యాద్రి లక్ష్మీనరసింహుడు తన రక్షకుడుగా భావించి తీవ్ర తపస్సు మొదలు పెట్టాడు. త్వరలోనే ఆ జగన్మాతకు కరుణ కలిగి షోడశ కళలతో దర్శనమిచ్చి మరికొంతకాలం ధ్యానం అభ్యసించాలనీ అందుకు అనువైన ప్రదేశం త్వరలోనే లభిస్తుందనీ అక్కడికి వెళ్ళి ధ్యానాన్ని కొనసాగించమనీ చెప్పింది.

స్వామివారికి ఏమహిమలూ చూపటం యిష్టంలేదు. మహిమలు, గారడీలవల్ల మోక్షగామి అయినవాడు ప్రగతి సాధించలేడనీ ప్రలోభాలలో చిక్కుకుని పతనమౌతాడనీ చెప్పేవారు. మడి ఆచారాల పేరుతో అతి చాదస్తాన్ని పెంచుకుని, అసలు పరిశుభ్రతను పాడుచేయటం అవివేకం. శారీరక, మానసిక పరిశుభ్రత ప్రతిఒక్కరికీ అవశ్యకము అనేవారుస్వామి. స్వామి కులమతాలను గురించి పట్టించుకునేవారు కాదు. ఎక్కడ పరిశుభ్రత, పరోపకారము, దయ, దైవభక్తి, సత్యవాక్కు, సత్ప్రవర్తన వుందో అదే అగ్రకులమనీ, ఆ వ్యక్తే పూజనీయుడనీ, అవేవీ లేనివారు ఏ కులములో పుట్టినా, ఏ మతం తీసుకున్నా నీచులని చెబుతుండేవారు. ఏ మనిషికైనా 'తపస్సు'తో మాత్రమే బ్రాహ్మణత్వం వస్తుందేగాని జన్మవల్ల రాదని బోధించేవారు.

6-5-76వ తేదీన తెల్లవారు ఝామున స్వామివారు శివైక్యం చెందారు. స్వామివారు శివైక్యం చెందుతారనగా తమ యిష్టదైవం అయిన శ్రీ దత్తాత్రేయస్వామిని ప్రత్యక్ష్యం చేసుకున్నామనీ తాము వారిలా మారుతున్నామనీ ఇక ముందు తనను "దత్తాత్రేయస్వామి" అని పిలువ వలసిందనీ శనివారం తప్ప మిగతా అన్ని రోజులూ మందిరం వద్దకు రావచ్చునీ, పూజలు జరుప వచ్చునీ వ్రాసిపెట్టారు.

**మార్గము :** ప్రకాశంజిల్లా ఒంగోలు నుంచి 40 కి.మీ. దూరములో కందుకూరు, అక్కడి నుండి 40 కి.మీ. దూరములో మొగిలిచర్ల గ్రామము కలదు. కందుకూరు నుండి బస్సు సౌకర్యము కలదు.

(మే 6వ తేదీ శ్రీ మొగిలిచర్ల దత్తాత్రేయస్వామి ఆరాధనోత్సవ సందర్భముగా ప్రత్యేక వ్యాసం.)

సౌజన్యం : **శ్రీ మొగిలిచర్ల దత్తాత్రేయస్వామి చరిత్ర**
రచన : **శ్రీమతి పవని నిర్మల ప్రభావతి**

# యోగిరాజు శ్రీ పాకలపాటి గురువు గారు

జలములతో నిండిన మేఘము వర్షించే వరకు స్థిమితముగా ఉండదు. గర్జిస్తూనో, మెరుస్తూనో పుడమిని తాకటానికి చూస్తుంది. అలానే తపోధనులైన మహాత్ములు తమ తపస్సు ద్వారా లోక శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని, ఏదోరకంగా సాకుటకే చూస్తారు. నవమాసాలు శిశువును తన గర్భాన ధరించిన మాతృమూర్తి కనులార తన బిడ్డను ఎప్పుడు చూస్తానో అని కలలు కంటుంది. అట్లానే మహాత్ములు తామార్జించిన దివ్య సంపత్తి యొక్క ఫలాలను ప్రపంచంలో ప్రతిఫలించే వరకు పనిచేస్తూనే ఉంటారు. అట్టి దివ్య ప్రణాళికలోని భాగంగానే శ్రీ దామరాజు వెంకట్రామయోగీంద్రులు నర్సీపట్నం ప్రాంతానికి రావడం జరిగింది.



నర్సీపట్నం సమీపంలో గల 'పాకలపాడు' గ్రామానికి బాబుగారు రావడం ఒక చిత్రమైన రీతిగా జరిగింది. ఒకసారి అక్కడ భాగవత ప్రవచనం జరుగుతున్నది. వక్త గొప్ప పండితుడు. ఆ సమయంలో చింకి గుడ్డలు, చేత భిక్షాపాత్ర ధరించిన ఒక యువ సాధువు ఆ సభకు సమీపించి కధను శ్రద్ధగా కొంతసేపు విన్నాడు. కొంతసేపైన తరువాత అతడు నోరు తెరచి ప్రవచనంలోని ఒక శ్లోకార్ధ వివరణ సంతృప్తికరంగా లేదని చెప్పి సరైన వివరణ ఇచ్చాడు. అంతటితో ఆ భిక్షువు సామాన్యమైన భిక్షువు కాదని, మహా పండితుడైన పరమ తపస్వి అని తెలిసింది. ఆ తరువాత శ్రీ బాబుగారు తమ భిక్షుకు వేషం విడచి, ఆ గ్రామంలోనే ఉండిపోయారని తెలిసింది. క్రమంగా వారిని భక్తులు శ్రీ పాకలపాటి గురువు గారని పిలువనారంభించారని ప్రతీతి. కొందరు వీరిని పంతులు గారని, కొందరు రామయోగి యని, మరికొందరు క్లుప్తంగా బాబుగారని వ్యవహరించేవారు. వారప్పుడప్పుడు కొన్ని మాసాలు నిరాహారులుగా నుండి దీక్షగా తపస్సు చేసేవారని నాటి భక్తుల వలన తెలుస్తున్నది. వీరు తమ పర్యటనల్లో కొంతకాలము విశాఖ జిల్లాలోని తూర్పు కనుమల యందలి ధార పర్వతముపైన తపస్సు చేశారని ప్రతీతి. బాబుగారు కూడ ఆ ప్రదేశాల నెంతో అభిమానంగా అప్పుడప్పుడు ప్రస్తావిస్తూండేవారు.

బాబుగారికి ఈ ప్రాంతముపై ఉన్న ఆదరణ వారి మాటల్లోనే ఒకమారు వ్యక్తమైంది. శ్రీ పి.ఎస్.ఎస్. వర్మ గారికి ఒక చోటును చూపిస్తూ "బాబూ! నేను బర్మా చూచాను. ఇంకా చాలా ప్రదేశాలు చూశాను. కాని ఇంతటి ప్రకృతి సౌందర్యము, ఇంత అందమైన దృశ్యము నేనెక్కడా చూడలేదు. ఇప్పుడు మనం నిలచి ఉన్నది సరిగ్గా వింధ్య ప్రాంతానికి నడిబొడ్డు. ఇదే దండకారణ్య మధ్యమం. శ్రీరాముడు సంచరించినదంతా ఈ ప్రాంతమే. ఈ ప్రాంతం చూశావు, కనుక ఇక ఏ ప్రదేశాలు పవిత్రమైనవి గాని, రమణీయమైనవి గాని నీవు చూడనవసరము లేదు. అటువంటి ప్రదేశమిది" అని అన్నారు. ఈ అందమైన ప్రకృతి దృశ్యాల వెనుక అదృశ్యమైన ఆశ్రమాలు కూడా ఉంటాయని శ్రీ బాబుగారు చెబుతుండేవారు. భౌతికంగా కూడా వీటిని కేవలము నిరాశ్రయమైన కీకారణ్యాలని భావించకూడదు. ఏదో ఒక దిక్కుగా చిన్నచిన్న మఠాలో, శివాలయాలో, శక్తి ఆలయాలలో ఉండనే ఉంటాయి. పూర్వకాలంలో అరణ్యాలలో సంచరించే వారికి అవే ఆశ్రమాలు.

బాబుగారు ఈ అడవిలోకి వచ్చిన కొంతకాలం వరకు ఈ అడవి జాతుల వారికి వారెవరో తెలియదు. వీరిలో చాలా పెద్ద మంత్రగాళ్ళుండేవారు. పులిని కట్టివేస్తారు. వాళ్ళు మంత్రం పెడితే కొంతసేపట్లో ఘోరమైన చావు చావవలసిందే. అట్లాంటివి బాబుగారి మీద వారెన్నో ప్రయత్నించారు. కాని వారి వల్ల కాలేదు. అందులో ఒకడు బాబుగారు స్నానం చేస్తుంటే తాను నీళ్ళు పోస్తానన్నాడు. శ్రీవారికి అతని ఉద్దేశ్యం అర్ధమైంది. అతను మంత్రించి నీరు పోస్తే ఒళ్ళంతా దురదలు వచ్చి, నెత్తురు కారి చనిపోతారట! అతను ఎంతో వేడిగా కాచిన నీరు పోశాడు. కానీ బాబు చలించలేదు. తీరా నీళ్ళు సగం పోసేసరికి, వాడికే ఒళ్ళు జిలవచ్చి, పరిస్థితి అర్ధమై కాళ్ళమీద పడ్డాడు. క్షమించానంటేగాని శ్రీవారిని అతడు వదలలేదు. దానితో ఆ ప్రాంతం జాతుల వారికి గురి కుదిరి బాబుగారి దర్శనానికి వచ్చేవారు.

ఈ మంత్ర తంత్రాలలో 'మర్లపులి' అని ఒకటుంటుంది. పగలు మనిషిగా తిరుగుతూ, రాత్రిళ్ళు పులిగా మారి మనుషులను చంపుతుంది. బాబుగారు అడవుల్లో కాలి నడకన తిరుగుతూ ఎక్కడైనా సాగుబడికి అనువుగా భూమి కనబడితే వారికి చూపించి ఆ సమీపంలో ఊరును నిర్మాణం చేయించి వారిని అక్కడ స్థిరపడమనేవారు. అలా బాబుగారు దగ్గరుండి శంఖుస్థాపన చేసి నిర్మింపచేసిన గ్రామాలు సుమారు 300 వరకు వున్నాయి. ప్రతి గ్రామంలోనూ రామకోవెల ఉండవలసిందే. ఒకచోట ఒక మేకు పాతి అక్కడ దీపం వెలిగించుకొని రోజూ రామ భజన చేసుకోవాలని, కష్టాలు వచ్చినప్పుడు ఆ దీపంతో చెప్పుకోమని బాబుగారు చెప్పేవారు. గిరిజనుల హృదయాలు అంతటి పవిత్రమైనవి కాబోలు-వారికి అలానే కష్టాలు తీరేవి. లేకుంటే బాబుగారి వద్దకు వచ్చి చెప్పుకునేవారు. విభూది పెడితే ఆరోగ్యం చేకూరేది. క్రమేపి వాళ్ళలో మంత్రాలు తెలిసినవాళ్ళు తరగిపోయారు. ఇప్పుడు ఎక్కడోగాని కనిపించరు.

శ్రీ బాబుగారికి ఉచ్ఛ్వాస నిశ్వాసలతో ముడి పడి నిరంతరము రామ నామము (తారక మంత్రం) జపించబడుతూండేది. ఆయన ఏ పని చేపట్టినా శ్రీరామ నామముతోనే శ్రీకారం చుట్టేవారు. వారు నెలకొల్పిన అనేక వందల గిరిజన గ్రామాలలో రామనామ సంకీర్తనలు ప్రధాన కార్యక్రమముగా నిర్వర్తింపబడేవి. బాబుగారు తొలుత గిరిజనులకు పరిచయమయ్యే నాటికి వారిలో చాలామంది వేట, మద్యం ఇత్యాది వ్యసనాలతో పశుప్రాయంగా జీవించేవారు. బాబు గారి యెడల గురి ఏర్పడిన తరువాత బాబుగారే వారికి సర్వస్వమైనారు. బాబుగారు దగ్గరుండి వారికి పంటలు పండించుకోవడము నుండి జీవితాన్ని పండించుకోవడం వరకు

ప్రతి విషయాన్ని ఆచరించి చూపారు. గిరిజనులు అమాయకులు, వారు ఋషి సంతానమని బాబుగారు అభివర్ణించేవారు. మనకున్నన్ని కోరికలు గాని, అవసరాలు గాని, కృత్రిమత్వంగాని, కపట బుద్ధిగాని వారికి లేదు. సగటు మానవుడు గురువునో, దైవాన్నో అనుసరించాడంటే దాని వెనుక ఏదో వాంఛ ఉండి తీరుతుంది. గిరిజనులు నిర్మలమైన భక్తికి, విశ్వాసానికి ప్రతీకలు. వారిలోనున్న ఈ సహజమైనటువంటి పవిత్రతకు పరిపోషణగా ప్రతి గ్రామములోను శ్రీవారు రామాలయాలను ఏర్పాటు చేశారు. యావత్ మానవజాతికి రామాయణము శిరోధార్య మనదగిన ధర్మశాస్త్రము. సమతుల్యమైన మానవ వ్యవస్థ, మానవ సౌభాగ్యము కావలెననుకొన్న వారందరూ రామయణాన్ని చదివి తీరవలసిందే. ఒక వ్యక్తిగా, కుటుంబ సభ్యునిగా, సోదరునిగా, బిడ్డగా, మిత్రునిగా, యజమానిగా, భర్తగా, పౌరునిగా, శిష్యునిగా సకల ధర్మాలను సమర్ధవంతంగా నిర్వర్తించిన శ్రీరామచంద్రుని ఆరాధించినప్పుడే జాతి పరిపుష్టి కాగలదు. గిరిజనులకు రామాయణ గాథనంతా గేయ రూపంలో బాబుగారు వారికి నేర్పి అనుదినము శ్రీరాముని కళ్యాణ గుణములను స్మరించుకొనేట్లు చేశారు. వారంతా భక్తితో కుటుంబాల సమేతంగా శ్రీవారి ఎదుట భక్తి తన్మయత్వంతో లయాత్మకంగా అడుగులు వేసుకుంటూ గంటల తరబడి రామ గాథను గానం చేసేవారు. నాటి నుండి వారి కుటుంబ పరిస్థితులు చక్కదిద్దబడేవి. వారి మధ్య సామరస్యము పెల్లుబికేది. వారి పవిత్ర హృదయాలు శాశ్వత విలువలకు ఆటపట్టయ్యేవి. వ్యభిచారము, మద్యము, జూదము వంటి వ్యసనములకు క్రమముగా వారంతా దూరమయ్యారు. ఈవిధంగా గురువుగారు సుమారు 700 గ్రామములలో నిర్విఘ్నంగా తమ దివ్య ప్రణాళికను నిర్వహించారు.

ఋష్య శృంగునివలె శ్రీవారున్న చోటల్లా సకాలంలో వర్షాలు పడి, పాడి పంటలతో ఆ ప్రాంతమంతా కళకళలాడేది. వారున్నచోట అకాల మరణములు గాని, భూత, ప్రేత, పిశాచ పీడలు గాని, ఆకలితో అలమటించడం వంటివి ఉండేవి కాదు. మహాత్ముల అనుగ్రహముంటే ఏ గ్రహము ఆగ్రహించేది లేదు. గిరిజనులపాలిట దైవమై, వారి హృదయాలలో రాముడిలా కొలువైనారు శ్రీబాబుగారు.


*(జూన్ 9వ తేది శుక్రవారం జ్యేష్ఠ పౌర్ణమి శ్రీ పాకలపాటి గురువుగారి జన్మదిన సందర్భంగా ప్రత్యేక వ్యాసం)*

రచన : **శ్రీ యు.వి.ఏ.ఎన్. రాజు,** విజయనగరం

# శ్రీ షిర్డిబాబా దండకం

శ్రీ మన్మహాపురుషుండవై, సాక్షాత్తు శ్రీ విష్ణుస్వరూపుండవై, సర్వప్రాణికోటికి ఆధారభూతుడవై, జగత్పరిపాలనా దక్షకుండవై, భక్తులపాలిటి భగవంతుండవై, పిలిచిన వెంటనే ఓ యని పలికే ఓంకారరూపుండవై, పదునాలుగు లోకములు ఏలెడి ప్రభుండవై, సత్పురుషుండవై, సజ్జనుల పాలిటి దైవంబు నీవయ్, షిర్డినాధుండవై, షిర్డి వాసుండవై, భక్తుల మనంబున నివసించిన భక్త హృదయ నివాసుండవై, సర్వాంతర్యామివై, అనాధనాధ దీన బంధుండవై, యోగీశ్వరుండవై, యోగ దాయకుండవై, భానుకోటి ప్రభాతస్వన్మణికుండలమహా తేజుండవై, నిరామయుండవై, నిర్వికల్పకుండవై, సర్వాంతరాత్మవై, సర్వసాక్షివై, క్రీడాకందుకితాజాండభాండకోటి విరాజమానుండవై, శరణాగతవత్సలుండవై, వైకుంఠ వాసుండవై, సాక్షాన్మంగళ స్వరూపుండవై, భక్తయికరక్షణామూర్తివై, సోమ సూర్యాగ్నిలోచనుండవై, సర్వాలంకార ప్రియుండవై, సాక్షాన్మంగళాకారుండవై, ఆశ్రితవత్సలుండవై, సాయినాధుండవై, సాయిరాముండవై, సాయికృష్ణుండవై, సాయిగోవిందుండవై, సర్వకాల సర్వాస్థలలోనూ భక్తుల వెనువెంట నిత్యమున్వుండు మహాభగవంతుడవై, ఆర్తలోకాభయప్రదాతవై, దామోధరుండవై, దయోపేతుండవై, శంఖచక్రగదాశారంగపాణివై, సురపతివై, నిర్మలమనస్కుండవై, చతుర్భుజుండవై, నిర్వికల్ప నిష్కళంక నిరాతంక నిరంజన నిరాభాస నిత్యతృప్త నిర్గుణధాముండవై, దేవాసురనమస్కృతప్రజారూపుండవై, ఋగ్యజుస్సామాధర్వణ వేదవేదాంగ పారంగతుండవైన కలియుగదైవమా! ఓ సాయినాధా! ఓ షిర్డినాధా సాక్షాన్మంగళాకారరూపుండా మాకందరికిన్ ఇలవేల్పు దైవానివై భక్తుల మదిలోన నిలిచి నీ మహిమాన్వితముల్ తెలియజేయునట్టి గురువాసరంబు నీదై వేలాది భక్తులున్ నినుగొనియాడి నిత్యమున్, ఉదయంబునన్, సాయంసమయంబునన్ నీదుసేవలన్ చేసికొనెడి భాగ్యముల్ మాకందరికిన్ కల్పింపగా నీదునామంబు జపియించుచున్ కూరిమిమీరగా ఓరిమితోన్ నారికేళ, కదళీఫలతులసీదళ పున్నాగుజాజి చంపక కరవీరమల్లిక పారిజాతాది పుష్పంబులన్ పట్టుకొని బారులుతీరి పాలాభిషేకంబుతోన్ నీదు పూజలున్జేయ వేచియుండగాన్ వేదమంత్రోక్తంబుగా నీ నామజపంబులున్ జేయు మహాపండితులన్ నీవుగాంచగా సంతసంబైన నీమోమును మహాభక్తులున్ గాంచగా చిద్విలాసము కురిపించగా నీదురూపము బహుశాంతమై కదురమ్యమై భక్తులందరికిన్ గన్పట్టుగాన్ నీ చిరుదరహాసముతో పిల్లపాపలకున్ వేలాది భక్త జనావళికిన్ వున్నాను వున్నాను నేను మీకు అండదండలుగా వున్నాను అంచున్ ధైర్యసాహసంబులు భక్తజనావళికి జేకూర్చి అభయంబునొసగిన మా పాలిటి దైవమా మా కన్నతండ్రి కారుణ్యమూర్తి నీకివే మా హృదయపూర్వక నమస్కృతుల్ అనుచున్ కరములు జోడించి ముకుళితహస్తములతో మందస్మిత వదనారవిందములతో నిను మనసారాగొనియాడగా భక్తుల మనసులో నిలిచి సంతసించి భక్తులున్గావగా ఈ భువిపైన వెలసిన కారుణ్యమూర్తివి నీవని కొనియాడగా నారదతుంబరాది మహాపురుషులు వేదపండితులై నీదుసేవలుసేయ అష్టదిక్పాలురే నీ మహిమాన్వితము ఉపన్యాసములుగాజెప్ప సూర్యచంద్రాదులు నీకనుల్అవ్వగా నీ చల్లనిచూపులు మాపైప్రసరింపగా భక్తులందరి భక్తిన్ పెంపొందింపజేయునట్టియున్ నీదు మహిమాన్వితముల్ జెప్ప ఎవరితరంబని భక్తులందరున్ పలుమార్లు నీరూపంబుగాంచి సదా నీ ప్రేమపాత్రులై పరిపరివిధముల నిను సేవించుచూ నిత్యమున్ నీ దివ్యమంగళస్వరూంబుగాంచగా వచ్చెదమని నీ దర్శనభాగ్యము ఎల్లవేళలా మాకున్ కలుగజేయుమని మనసారా నిను ప్రార్థించి సాగిపోదలచినన్ మనసుననీవైనిలిచి భక్తులందరి హృదయాలను ఆకట్టుకొన్నట్టి మాకన్నతండ్రి, కారుణ్యమూర్తి కలియుగ దైవంబయిన ఓ షిర్డినాధా నీకున్ దండంబుదండంబంచు పండితుల్ పామరుల్ జ్ఞానాజ్ఞానులున్ నినుకొల్వగా వచ్చియున్నారు. నీమహిమల్ తెలుసుకొని మూర్ఖులున్ మూఢులున్ భక్తిపారవశ్యమున రంజింపజేయగా ఈ భువిలో వెలసినట్టి శ్రీ షిర్డినాధా నీకున్ నీవే సాటి అని నిరూపించుకొన్న మంగళాకారస్వరూపా భక్తులందరి మనంబున నిలచిన నిన్ మనసార ఎల్లవేళలన్ పూజించెదం నీకివే మా భక్తుందరి సాష్టాంగదండప్రణామముల్.

రచయిత : **ఆరవిల్లి అరవింద శ్రీ వెంకటేశ్వర్లు,**
స్టీలుప్లాంటు పోస్ట్‌మెన్ ఆచార్యులు గారు,
కణితి గ్రామం. విశాఖపట్నం.




మే 10వ తేదీ వైశాఖ పూర్ణిమ బుద్ధ జయంతి సందర్భముగా బుద్ధభగవానుడి జ్ఞాన బోధలలో కొన్నింటిని ఏరిన ముత్యములుగా మీకందిస్తున్నాము.

**ధ్యానం**

ధ్యానాన్ని ఒక పనిగా చేయకు
ప్రతి పనిని ఒక ధ్యానంగా చేయి

**సంస్కరణ**

ముందు నిన్ను సంస్కరించుకో
తరువాత సమాజాన్ని సంస్కరించు

**దోపిడి**

కాలాన్ని వృథా చేయటమంటే
నిన్ను నీవు దోపిడి చేసుకోవటమే

**మరణం**

శరీరానికి మరణం ఒక్కసారి మాత్రమే
కానీ మనస్సుకు తప్పు చేసిన ప్రతిసారి మరణమే

**ఆనందం**

మంచి పనులు చేసేవారి వెంటే ఆనందం ఉంటుంది

**ముప్పు**

ఎవరూ చూడలేదని తప్పు చేయకు
అందరూ చూస్తారని అప్పు చేయకు
జీవితంలో రెండూ పెద్ద ముప్పు నీకు

**చిరునవ్వు**

ప్రపంచములో అణ్వస్త్రాలని మించిన ఆయుధం
మనకున్న సహనం. రక్తపాతంతో గెలవలేనిది
ఒక చిన్న చిరునవ్వుతో గెలవగలం

**ఉత్తములు**

ఉత్తములు ఎదుటివారిలో
మంచితనాన్ని మాత్రమే చూస్తారు

**అభయం**

మనలోపల శత్రువు లేనంతవరకు
బయటి శత్రువు మనను భయపెట్టలేడు

**కారణం**

ఆశ దుఃఖానికి మూలకారణం
ఆశ లేకపోవటమే సుఖానికి మూలకారణం

**దీపం**

ఒక దీపం వేయి దీపాలను వెలిగించినట్లే
మన సంతోషం ఇతరుల సంతోషానికి కారణం కావాలి

**కొలత**

జీవితానికి కాలమానం డబ్బు కాదు. సంతృప్తి, సంతోషం

**మార్గం**

గమ్యం చేరుకోవటానికి కావలసింది
మార్గం కాదు మనసు ఉండాలి

**ఇష్టం**

తనకు ఇష్టమైన పనిని మూర్ఖుడు కూడ చేయగలడు
కాని తాను చేస్తున్న ప్రతి పనిని తన ఇష్టమైన దానిగా
మార్చుకుంటాడు బుద్ధిమంతుడు

**సహాయం**

మీ సంపాదనలో కొంత భాగం పేదవాళ్ళకు పంచండి
వాళ్ళు ఆనందం మీకు పంచుతారు

**మనిషి**

సాయం చేసేవాడు ధీరుడు
మంచి మాటలు చెప్పేవాడు గురువు
నీతిగా బ్రతికేవాడు మనిషి

**ఆనందం**

ఒక వ్యక్తి పవిత్రమైన ఆలోచనలతో మాట్లాడినా లేక
పని చేసినా ఎప్పటికీ అతనిని విడవని నీడలాగా
ఆనందం అతని వెన్నంటే ఉంటుంది

**ఫలితం**

పెద్దల యెడల గౌరవం, హృదయ పవిత్రత,
కర్తవ్య పాలన లేని పనులు మంచి ఫలితాన్ని ఇవ్వజాలవు

**కారణం**

నీ బాధకు కారణం ఏదైనా కావచ్చు
కానీ, ఆ కారణంతో ఇతరులకు మాత్రం హాని చేయకు


**ప్రదర్శన**

లేని గొప్పతనాన్ని ప్రదర్శిస్తే
నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడుతుంది



# ఆహ్వానము

తరలి రండి! కలిసి సాగుదాము!



శ్రీ శిరిడీసాయి సేవాట్రస్టు (ఉక్కునగరం) వారి ఆధ్వర్యములో కొండకోనల్లో పచ్చటి ప్రకృతి నడుమ

# దశమ (10 వ) అఖిలాంధ్ర సాయి భక్త సమ్మేళనము

## మరియు 23 వ సద్గురువుల పాదుకా మహోత్సవము

**తేదీలు :**
**2017 ఏప్రిల్ 28, 29 మరియు 30**
**(శుక్ర, శని, ఆదివారములు)**

**వేదిక : శ్రీ శిరిడీసాయిబాబా మందిర ప్రాంగణము**
**'గేదెలబంద' గ్రామము, దుంబ్రిగుడ మండలము**
**అరకు ఆర్.యస్. విశాఖపట్నం జిల్లా**

గత 12 సంవత్సరాలుగా ఆధ్యాత్మిక గాలికూడ సోకని అనేక మారుమూల గ్రామాలలో పర్యటించి, సామాజిక సేవలతోపాటు, ఆధ్యాత్మిక సేవలో భాగముగా, ప్రపంచమంతా వసుధైక కుటుంబముగా కలసి మెలసి జీవించమని, తన ఆచరణ ద్వారా తెలియజేసి, మనిషిలో నిబిడీకృతమైన మానవత్వాన్ని వెలికి తీసి, మహనీయుడిగా తీర్చిదిద్దుతున్న జగద్గురువు శ్రీ శిరిడీసాయిబాబా బోధనలను, సంప్రదాయాన్ని అందరితో కలసి పంచుకోవాలనే భావనతో అనేక గిరిజన గ్రామాలలో శ్రీ శిరిడీసాయి సత్సంగాలు ఏర్పరచి, శ్రీసాయి మందిర నిర్మాణములలో సహకరించి, ఎన్నో గ్రామాలలో శ్రీ శిరిడీసాయి పాలరాతి విగ్రహ ప్రతిష్ఠలు ఒనర్చి ఒక ఉన్నతమైన సంప్రదాయానికి తనవంతు కర్తవ్యముగా కార్యక్రమాలు నిర్వహించటమే కాకుండా, శ్రీసాయి భక్తులందరిని ఏకం చేసే ఉద్దేశ్యముతో గత 9 సంవత్సరాలుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో "శ్రీసాయిభక్త సమ్మేళనాలు" నిర్వహిస్తున్న శ్రీ శిరిడీసాయి సేవాట్రస్టు ఉక్కునగరం, మరొక్క అడుగు ముందుకు వేసి, గిరిపుత్రుల కోరికతో, వారి సహకారముతో దశమ (10)వ అఖిలాంధ్ర సాయిభక్త సమ్మేళనము, రవాణా మరియు దూరవాణి సౌకర్యం కూడ లేని మారుమూల గిరిజన గ్రామమైన గేదెలబందలోని 'సద్గురు శ్రీ శిరిడీసాయిబాబా మందిర ప్రాంగణములో, బాహ్యాన్ని మరచి, సెల్‌ఫోన్ల ధ్వని కాలుష్యపు పలవరింతలు లేని, పక్షుల కిలకిల రావాల పలకరింపుల మధ్య, పచ్చటి ప్రకృతి నడుమ జగద్గురు శ్రీ శిరిడీసాయి బోధలను ఆలకించి, ఆకళింపు చేసుకొని మరింత స్ఫూర్తితో ఆచరణకు ఉపక్రమిస్తూ, సాయి అందించిన మధురానుభూతి ఫలాలను ఒకరికొకరము పంచుకుంటూ, పెంచుకుంటూ మన హృదయ లోతులలోని సాయి ప్రేమను ఆస్వాదిస్తూ, ఆధ్యాత్మిక ప్రపంచములో ఓలలాడటానికి శ్రీ శిరిడీసాయి సేవాట్రస్టు-మరియు శ్రీ భరద్వాజ పబ్లికేషన్స్ సంయుక్తముగా, సద్గురు శ్రీ శిరిడీసాయిబాబా మందిర (గేదెలబంద) నిర్వాహకుల సహకారముతో 2017 ఏప్రిల్ 28, 29 మరియు 30 (శుక్ర, శని ఆదివారములు) నిర్వహించే అద్భుతము, అనిర్వచనీయము, పరమానందదాయకమైన ఆధ్యాత్మిక పండుగలో పాల్గొనటానికి **అందరికీ ఇదే పేరు పేరునా మా హృదయ పూర్వక ఆహ్వానము.**

### -: సంక్షిప్త కార్యక్రమ వివరములు :-

**తేదీ 28-4-2017 (శుక్రవారం) : "సాయి చరణ దర్శనం" : అరకు మరియు కొండకోనలలోని అనేక గిరిజన గ్రామాలలో శ్రీ దత్తావతార, అవధూత మహాత్ముల పాదుకలను అత్యంత వైభవోపేతముగా, గిరిజన సంప్రదాయ నృత్య, గీతాది వాయిద్యాలతో ఊరేగింపు జరుపబడును.**

**తేదీ 29-4-2017 (శనివారం) : "సాయిసన్నిధి" : శ్రీ శిరిడీసాయిబాబా అవతార విశిష్టత, శ్రీ సాయిబాబానే ఎందుకు పూజించాలి అనే అంశముతో పాటు, శ్రీ శిరిడీసాయిని ఆరాధించటము ద్వారా తమ కోరికలు, కష్టాలు తీర్చుకొని తమ జీవితాలు సార్ధకం చేసుకుంటూ, ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్న సాయి భక్తుల అనుభవాలు, సందేశాలు**

**తేదీ 30-4-2017 (ఆదివారం) : "సాయి సాంగత్యం" : సాయి మార్గంలో తాము పయనించడమే కాక, లక్షలాదిమందికి మార్గదర్శకులుగా నిలచిన మహాత్ముల దివ్య సాంగత్యము, సాయి ఆరాధన మొదలైన విశేష కార్యక్రమాలు కలవు. అంతేకాక ప్రతిరోజూ అనుక్షణం శ్రీ శిరిడీసాయిబాబాను మదిలో నిలుపుకుంటూ సాయి కృపను పొందేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, దృశ్య శ్రవణ ప్రదర్శనము మొదలైనవి సమయానుకూలముగా నిర్వహించబడును.**

బృహత్తరమైన ఈ కార్యక్రమానికి మీ సలహా, సూచనలతోపాటు, సహాయ సహకారములకు మరియు వివరములకు :

**దూర ప్రాంతముల నుండి విచ్చేసే భక్తులకు, అరకు నుండి సమ్మేళనము ప్రాంగణము వరకు ఉచిత రవాణా సౌకర్యముతోపాటు-మూడు రోజులు, సామాన్య ఉచిత భోజన, వసతి ఏర్పాట్లు చేయడమైనది. ముందుగా తెలియజేయటము ద్వారా మాతో సహకరించగలరు.**

**వి.వి. పూర్ణచంద్రరావు**, చైర్మన్ మరియు వ్యవస్థాపకులు
**శ్రీ శిరిడీ సాయి సేవా ట్రస్టు**
సెక్టర్-8, క్వార్టర్ నెం. 206/ఎ, ఉక్కునగరం, విశాఖపట్నం - 530 032.
ఫోన్ : 0891-2510817, సెల్ : 9849645224, 9441467648
Website : www.saisadguruvani.org
Face Book : Sri Shiridi Sai Seva Trust

## 18వ అఖిలాంధ్ర సాయిమాస్టర్ భక్త సమ్మేళనము - కడప



శ్రీరామనవమి మరియు దశమ (10వ) అఖిలాంధ్ర సాయిభక్త సమ్మేళనము శుభ సందర్భంగా శుభాకాంక్షలతో...

ఈ పేజి సమర్పించిన వారు **శ్రీ సాయి మాస్టర్ సేవా సంఘం**, డోర్ నెం. 6-9-20, కెల్లవీధి, శ్రీకాకుళం.

## పెళ్ళిరోజు శుభాకాంక్షలు

ఏప్రిల్ 28వ తేదీన శ్రీకాకుళంలో

పెళ్ళిరోజు జరుపుకుంటున్న



**శ్రీ కె. వెంకటరమణ, శ్రీమతి జయలక్ష్మి**

దంపతుల వైవాహిక జీవితం సుఖమయ ఆనందాలతో గడవాలని అందుకు శ్రీ దత్తసాయి మాస్టర్ తమ కృపానుగ్రహము అందించాలని కోరుతూ **సద్గురువాణి** తన శుభాకాంక్షలందజేస్తున్నది.

## శ్రీరామనవమి శుభాకాంక్షలతో...



**శ్రీ వి. వెంకటరమణ**

**శ్రీమతి వి. నాగమణి**

**చి॥ వి. జతిన్**

ఎస్.ఎమ్. పురం గ్రామం, శ్రీకాకుళం జిల్లా.



ఈ 2017 శ్రీరామనవమికి శ్రీ సాయినాధుని ప్రతిష్ఠించి
17 వసంతాలు పూర్తి చేసుకొని 18వ వసంతంలోకి అడుగిడిన
సందర్భముగా భక్తులకు, శ్రేయోభిలాషులకు
బాబావారి శుభాశీస్సులు కలగాలని సాయినాధుని ప్రార్థిస్తూ...

**శ్రీ శిరిడి సాయిబాబా ధ్యాన మందిరం**

రామాలయం కాంప్లెక్స్, కాశీబుగ్గ-532222.
సెల్ : 9440838741, 9885594987

జై సిద్ధ భైరవి

TAGORE PUBLIC SCHOOL
KNOWLEDGE IS POWER



*Salihundam Ravi Kumar*
Director

గుణ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి

**టాగూర్ స్కూల్**

( ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల )
పి.ఎల్.ఎన్. రాజు కంటి ఆసుపత్రి దరి, గొంటి వీధి, శ్రీకాకుళం.

నర్సరీ నుండి X వరకు ENGLISH MEDIUMలో
Next Education ద్వారా
ఆడియో విజువల్ (AV) విద్యాబోధన

మా ప్రత్యేకతలు :

1. 1వ తరగతి నుండి English Grammar మరియు కంప్యూటర్ విద్య అందించుట.
2. 5వ తరగతి నుండి Study Hours పై ప్రత్యేక శ్రద్ధ.
3. సంస్కృత భాషపై పత్యేక శిక్షణ.
4. డాన్స్ మరియు తైక్వాండోలలో ప్రత్యేక శిక్షణ.
5. తరగతిలో వెనుకబడిన విద్యార్ధులపై ప్రత్యేక శ్రద్ధ.

అడ్మిషన్లు జరుగుచున్నవి

సెల్ : 9848115122, 9441285714




**పెళ్ళిరోజు శుభాకాంక్షలు**



మే 5వ తేదీన విజయనగరంలో పెళ్ళిరోజు జరుపుకుంటున్న

**శ్రీ నరసింహ పట్నాయక్, శ్రీమతి స్వర్ణలత ల**

వైవాహిక జీవితం సుఖమయ ఆనందాలతో గడవాలని అందుకు శ్రీ దత్తసాయి మాస్టర్ తమ కృపానుగ్రహము అందించాలని కోరుతూ **సద్గురువాణి** తన శుభాకాంక్షలందజేస్తున్నది.



జన్మదిన మరియు పెళ్ళిరోజు శుభాకాంక్షలు



మే 1వ తేదీన **జన్మదినము** జరుపుకుంటున్న
**శ్రీమతి కె. మాలతి** కు మరియు
మే 10 వ తేదీన **పెళ్ళిరోజు** జరుపుకుంటున్న

**శ్రీ కె. కిషోర్ కుమార్, శ్రీమతి కె. మాలతి**

దంపతులకు శ్రీ దత్త సాయి భరద్వాజులు తమ కృపానుగ్రహములు అందించాలని కోరుతూ సద్గురువాణి తన శుభాకాంక్షలు అందజేస్తున్నది

Printed, Published & Owned by Smt. V.S. LAKSHMI BRAMARAMBA, Address : M/s. Sri BHARADWAJA PUBLICATIONS, Qr.No. 206/A, Sector-8, Ukkunagaram, Visakhapatnam-32 and Printed at **M/s. UNITED POWER ENTERPRISES,** D.No. 8-8-33(9), Opp. Hotel Sudha, Gajuwaka (P.O.), Visakhapatnam-26 and Published at Ukkunagaram, Visakhapatnam-32, Editor : **V.V. POORNA CHANDRA RAO.**